# వెలమ వైజయంతి

సంపుటి - 29 | సంచిక-3 | మే, జూన్ - 2019 | వెల రూ.5/-



నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మెన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన ...

**శ్రీ దాదన్నగారి విఠల్ రావు**



సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌గా ఎన్నికైన ...

**శ్రీమతి గుజ్జ దీపిక**



తెలంగాణ శాసన మండలి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ...

**శ్రీ కూర్మయ్యగారి నవీన్ కుమార్**

# SRADHANJALI



## JALAGAM SIRISHA

(W/o: Capt. J. Rama Rao)

Born: 02-06-1930

Expired: 21-06-1994

*"Twenty Five (25) Years passed,*
*but Treasured Memories Linger On -*
*We miss You with each Passing Day"*

***Near & Dear***

సంపుటి : 29 సంచిక : 3 మే - జూన్ 2019

Email: allindiavelamaassociation@yahoo.in / allindiavelamaassociation@gmail.com
Website : www.aiva.org.in

## సంపాదక మండలి

| | | |
|---|---|---|
| శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు: ప్రధాన కార్యదర్శి | ✆ | 9581781234 |
| శ్రీ బల్మూరి జగన్మోహన్ రావు : కన్వీనర్ | ✆ | 9989556804 |
| శ్రీ అర్రాడి దివాకర్ రావు : సభ్యులు | ✆ | 9391372407 |
| శ్రీ చెన్నమనేని కళ్యాణ్ : సభ్యులు | ✆ | 9290077444 |
| శ్రీ బోయినిపల్లి ఆనంద్ రావు : సభ్యులు | ✆ | 9440927917 |

## కార్యాచరణ కమిటీ

| | |
|---|---|
| శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, MLC | : అధ్యక్షులు |
| శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు | : ఉపాధ్యక్షులు |
| శ్రీ రంగినేని శ్రీనివాస్ రావు | : ఉపాధ్యక్షులు |
| శ్రీ గోన రవీందర్ రావు | : ఉపాధ్యక్షులు |
| శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు | : ప్రధాన కార్యదర్శి |
| శ్రీ తన్నీరు బాపు రావు | : కోశాధికారి |
| శ్రీ మెట్‌పల్లి కిరణ్ కుమార్ | : కార్యనిర్వాహక కార్యదర్శి |
| శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు | : కార్యనిర్వాహక కార్యదర్శి |
| శ్రీమతి పుల్లూరు పద్మ | : కార్యనిర్వాహక కార్యదర్శి |
| శ్రీ చల్మెడ లక్ష్మినర్సింహా రావు | : మాజీ అధ్యక్షులు |

## కార్యవర్గ సభ్యులు

| | |
|---|---|
| 1.శ్రీ రామడుగు సీతారామా రావు | 10.శ్రీ పీచర రామ్మోహన్ రావు |
| 2.శ్రీ వద్దేపల్లి కొండల్ రావు | 11.శ్రీ గన్నమనేని క్రిష్ణప్రవీణ్ రావు |
| 3.శ్రీ సురభి రవీందర్ రావు | 12.శ్రీ బల్మూరి ఆనంద్ రావు |
| 4.శ్రీ మణికొండ కేశవ రావు | 13.శ్రీ బల్మూరి జగన్‌మోహన్ రావు |
| 5.శ్రీ జువ్వాడి అశోక్ కుమార్ | 14.శ్రీ చీటి అశోక్ రావు |
| 6.శ్రీ చెన్నమనేని రామ్మోహన్ రావు | 15.శ్రీ కొత్త భూపతి రావు |
| 7.శ్రీ సురభి చలపతి రావు | 16.శ్రీ అయిలేని నర్సింహా రావు |
| 8.శ్రీమతి పానుగోటి జ్యోతి | 17.శ్రీమతి గోన శ్రీలత |
| 9.శ్రీమతి కోట్ల వీణ | 18.శ్రీ పుల్లయ్యగారి జలపతి రావు |

### ఈ పత్రికలో వ్యాపార ప్రకటనల రేట్లు :

వెనుక కవర్ : రూ. 9,450/-; 2,3 లోపలి కవర్లు : రూ. 7,350/-; లోపలి పేజి సాదా : రూ. 2,100/-; అరపేజి : రూ. 1,050/-; పావు పేజి : రూ. 525/-; కలర్‌లో పెళ్ళి ఫోటోలు: పేజికి రూ. 4,200/- జిఎస్‌టి 5%తో కలుపుకొని.. (కనీసం నాలుగు కలర్ పేజీలకు ప్రకటనలు లభిస్తే తప్ప కలర్ ప్రింటింగ్ సాధ్యం కాదు)

*D.T.P & Designing:- Upakar 8106130524*

## ముఖచిత్రం : మన విజేతలు

సంచిక - 3 / మే - జూన్ 2019


| | |
|---|---|
| అధ్యక్షులవారి అభిలాష | 4 |
| కార్యదర్శిగారి ఆకాంక్ష | 5 |
| వైజయంతీయం | 6 |
| ఎమ్మెల్సీగా కూర్మయ్యగారి నవీన్‌కుమార్ ఎన్నిక | 7 |
| వద్దేపల్లి నర్సింగ రావు స్మృతిపథంలో | 9 |
| ప్రాజక్ట్ హ్యాపీ లైఫ్ | 11 |
| ఐవా ఉపకార వేతనాల పంపిణీ | 13 |
| జీవన గమనంలో | 15 |
| అడాప్ట్ ది స్టూడెంట్ | 16 |
| మన జెడ్పిటిసి, ఎంపిపిలు | 17 |
| వార్షిక సర్వసభ్య సమావేశ నోటీసు | 22 |
| జిల్లా పరిషత్‌లో మనవారు | 23 |
| పుస్తక సమీక్ష | 28 |
| జోగినిపల్లి భాస్కర్ రావు స్మృతిలో | 29 |
| గాయత్రి గోకులం | 31 |
| సాగుబడిలో నూతన ఒరవడి | 37 |
| సాఫ్ట్‌వేర్ దిగ్గజం చెన్నమనేని రోహిత్ | 40 |
| డైనోవరల్డ్ | 42 |
| వార్తలు - విశేషాలు | 44 |
| వెలమతేజం డా॥ జగదీశ్వర్ రావు | 55 |
| ఆరోగ్యమే మహాభాగ్యం | 61 |
| వివాహ వేదిక | 66 |


### ముద్రణ మరియు ప్రచురణ కర్త

అఖిల భారత వెలమ సంఘం, రిజిస్టర్డ్ నెం. 367/74, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500 029 వారి కొరకు మరియు వారి తరపున ప్రధాన కార్యదర్శి ఈ 'వెలమ వైజయంతి' సంచికను ముద్రించారు మరియు ప్రచురించారు.

ముద్రించిన వారు : శ్రీ రమ్య గ్రాఫిక్స్, హైదరాబాద్.
ఫోన్ : 9959416440, 9059772061
e-mail : sriramyaprinters@gmail.com

### చిరునామా:

'వెలమ వైజయంతి'
అఖిల భారత వెలమ సంఘం,
3-6-432, హిమాయత్‌నగర్,
హైదరాబాద్-500 029. ఫోన్: 2763 7694.



## అధ్యక్షులవారి అభిలాష

**వెలమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులందరికీ
వినమ్రపూర్వక నమస్సుమాంజలులు...**

గత రెండు మాసాలలో సంఘపరంగా చేపట్టిన ప్రధాన కార్యక్రమాలలో అర్హులైన పేద విద్యార్థులకు ఉపకార వేతనాలను మే 25న పంపిణీ చేయడం జరిగింది. ఈ ప్రక్రియలో భాగంగా దరఖాస్తుల పరిశీలన, ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేసిన విద్యాదాన నిధి సబ్ కమిటి, ఐవా కార్యవర్గాన్ని అభినందిస్తున్నాను. వెలమ సామాజిక వర్గం అన్ని రంగాలలో రాణించాలన్నది నా ఆకాంక్ష. పేద వెలమలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అందించాలన్నది మా తపన.

వెలమ సామాజిక వర్గం అంటేనే ధనికులనే భావన ఉంది. కాని మన సామాజిక వర్గంలోను దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న వారెంతో మంది ఉన్నారన్నది యదార్థం. వీరందరికి చేయూతనందించాల్సిన గురుతర బాధ్యత మనందరిపైనా ఉంది. చిరు వ్యాపారం చేసుకొనే 5గురు మహిళలకు ప్రతి ఏటా 2 లక్షల రూపాయల ఋణ సౌకర్యం కల్పించాలని ఐవా కార్యవర్గం తీసుకొన్న నిర్ణయం మీకు తెలియంది కాదు.

ప్రతిభ కల్గిన విద్యార్థులకు 5గురికి సివిల్స్‌లో అత్యుత్తమ ఉచిత శిక్షణ ఇప్పించాలని కూడా నిర్ణయించాము. అడాప్ట్ ది స్టూడెంట్ పథకాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్ళడానికి ఔధార్యం కల్గిన దాతల సహకారం ఎంతైనా అవసరం. మనవతా దృక్పథంతో దాతలు ఈ కార్యక్రమానికి స్పందిస్తారని ఆశిస్తున్నాను. ఒక ప్రక్క సంఘ పురోభివృద్ధిని సమీక్షిస్తు, పెండింగ్ పనుల సత్వర పూర్తికి మా కార్యవర్గం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని సవినయంగా మనవి చేస్తున్నాను.

స్థానిక సంస్థల ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అఖండ విజయానికి ప్రత్యక్షంగా కారకులైన గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారిని, టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గారిని ఐవా కార్యవర్గం ప్రత్యేకంగా అభినందిస్తుంది.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రతిష్టను అమెరికాలోని ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయం హార్వర్డ్‌లో ఇనుమడింపజేసిన ప్రొఫెసర్ డా॥ వీరనేని జగదీశ్వర్ రావును అభినందిస్తున్నాను. స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ రావు, స్వర్గీయ జోగినిపల్లి భాస్కర్ రావు గార్ల 5వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్నాను.

నిజామాబాద్, సూర్యాపేట జిల్లాల జెడ్పి ఛైర్మెన్‌లుగా ఎన్నికైన శ్రీ దాదన్నగారి విఠల్ రావు, శ్రీమతి గుజ్జా దీపిక గార్లకు, జిల్లా ప్రదేశిక మరియు మండల ప్రాదేశిక ఎన్నికలలో విజయం సాధించిన వెలమ సామాజిక వర్గానికి చెందిన వారికి మా హార్థిక శుభాభినందనలు. శాసన మండలికి ఎన్నికైన శ్రీ కూర్మయ్యగారి నవీన్ కుమార్‌కు నా హార్థిక శుభాభినందనలు

మీ తానిపర్తి భానుప్రసాద్ రావు
అధ్యక్షులు, అఖిల భారత వెలమ సంఘం



**ప్రియమైన వెలమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులందరికీ**
**వినమ్రపూర్వక నమస్కారములతో ...**

'ఐవా' ఆధ్వర్యంలో ప్రతి ఏటా పేద విద్యార్థులకు ఇచ్చే ఉపకార వేతనాలను మే 25న పంపిణీ చేయడం జరిగింది. దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, మంజూరు విషయంలో విద్యాదాన నిధి సబ్ కమిటి పనితీరు ప్రశంసనీయం. ఈ ఉపకార వేతనాలను వెలమ సామాజిక వర్గ విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ప్రయోజకులైన తర్వాత మీరు కొందరు విద్యార్థులకు ఆర్థిక చేయూతనందించాలని సవినయంగా మనవి చేస్తున్నాను.

సంఘపరంగా పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నాము. భవిష్యత్ కార్యాచరణ కోసం దాతల దాతృత్వాన్ని సాదరంగా స్వాగతిస్తున్నాము. 'ఐవా' ప్రగతి పథకాలన్నింటిలోను దాతల పాత్రే కీలకం అన్నది సుస్పష్టం. విద్యాదాన నిధిలోను నిధుల కొరత వల్లే ఎక్కువ మందికి ప్రయోజనం చేకూర్చలేక పోతున్నాము. ఔధార్యం కలిగిన దాతలు విద్యాదాన నిధికి ఉదారంగా విరాళాలు ఇచ్చి మన సామాజిక వర్గానికి చెందిన పేద విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపాలని ఆశిస్తున్నాను.

మన వెలమ బంధువులు, సంఘ బాధ్యులు కొన్ని కొన్ని ప్రాంతాలలో సభ్యత్వ రుసుం వసూలు చేసి స్వంతానికి వాడుకొన్నట్లుగా 'ఐవా' కార్యాలయానికి సమాచారముంది. సభ్యత్వం పొందగోరేవారు సభ్యత్వ రుసుమును నగదుగా చెల్లించాలనుకొంటే హిమాయాత్‌నగర్‌లోని 'ఐవా' కార్యాలయంలో చెల్లించి రశీదు పొందాలి. లేదా చెక్కులు, డిడిలు ఇవ్వాలనుకొనేవారు 'All India Velama Association' పేరిట ఇవ్వాలని వినమ్రపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. శ్రీశైలం వెలమ చౌల్ట్రీకి ఎంతో ఔదార్యంతో స్వర్గీయ మాధవరం చంద్రమ్మ, నర్సింహారావుల స్మారకార్థం 5 లక్షల రూపాయలను విరాళంగా అందించిన శ్రీమాధవరం ప్రసాదరావు, శ్రీ మాధవరం సుధాకర్‌రావు సోదరులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేసుకొంటున్నాను. ఇటీవలే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో జెడ్పిటీసి సభ్యులుగా, మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులుగా వెలమ సామాజిక వర్గం నుండి విజయం సాధించి ఎంపిపిలుగా, జెడ్పి ఛైర్మెన్లుగా ఎన్నికైన వారందరికీ 'ఐవా' కార్యవర్గం పక్షాన శుభాభినందనలు తెలియజేస్తున్నాను.

శాసన మండలికి ఎన్నికైన శ్రీ కూర్మయ్యగారి కొండల్ రావు కుమారుడు శ్రీ నవీన్‌కుమార్‌ను అభినందిస్తున్నాను. పారదర్శక పాలన కోసం సిబ్బంది నియామకాలను చేపట్టడం జరిగింది. మరో మూడు నెలలు గడిస్తే ప్రస్తుత కార్యవర్గ పదవీకాలం ఏడాది గడుస్తుంది. అయితే గతాన్ని మరిచి, వర్తమానాన్ని సమీక్షించుకొని, భవిష్యత్‌కు బంగారు బాటలు వేసే దిశగా మా కార్యవర్గం వడివడిగా అడుగులు వేస్తుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రతిష్టను అమెరికాలోని ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయం హార్వర్డ్‌లో ఇనుమడింపచేసిన ప్రొ. డా॥ వీరనేని జగదీశ్వర్ రావును అభినందిస్తున్నాను.

అడాప్ట్ ది స్టూడెంట్ కార్యక్రమానికి దాతల సహకారం అవసరమున్నందున మనసున్న దాతలు ముందుకు రావాలని కోరుతున్నాను. ప్రవాస భారతీయులు మన సామాజిక వర్గానికి చెందిన వారు కూడా సహృదయంతో స్పందించటం హర్షించతగింది. అను బంధ సంఘాలను పటిష్టం చేయడంతో పాటు కొత్త ప్రాజెక్టులు తీసుకువచ్చే దిశగా ఐవా కృషి చేస్తుందని తెలియజేస్తున్నాను.

సదా సంఘసేవలో... మీ
శ్రీకాంత్ రావు పూస్కూరు
**పూస్కూరు శ్రీకాంత్ రావు**
ప్రధాన కార్యదర్శి

# వెలమలంటే ఎవరు?



13వ శతాబ్దం నుండి శ్రీ వైష్ణవ సంప్రదాయాన్ని పాటిస్తున్నది పద్మనాయక వెలమలే. పరాక్రమానికి, సంప్రదాయానికి కట్టుబడ్డ జాతి వెలమ జాతియేనన్నది నిర్వివాదాంశం. పల్నాటి బ్రహ్మనాయుడు చాపకూడు సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టి అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఎంతో శ్రమించారు. భగవత్ రామానుజాచార్యుల అభ్యున్నతికి ఎంతో శ్రమించారు. భగవత్ రామానుజాచార్యులు ఇచ్చిన స్ఫూర్తితో పల్నాటి బ్రహ్మనాయుడు చెన్నకేశవస్వామి ఆలయాలనెన్నింటినో నిర్మించారు. శ్రీ వైష్ణవ సంప్రదాయానికి ప్రాణమిచ్చిన వ్యక్తిగా బ్రహ్మనాయుడు చరిత్రలో నిలిచిపోతారు. వెలమ జాతి విశిష్టతను వారే తెలియజెప్పడం విశేషం. 13వ శతాబ్దంలో మాలకన్న మాందాసును దత్తతగా తీసుకొని శ్రీ వైష్ణవ ప్రాముఖ్యాన్ని ఉత్తర, దక్షిణ, పశ్చిమ దిశలలో విస్తరింపజేశారు. పద్మనాయక వెలమలలో దాదాపు 90 శాతం మంది శ్రీ వైష్ణవ సంప్రదాయాన్ని నిష్టగా త్రికరణ శుద్ధితో పాటించేవారున్నారు. ముఖ్యంగా తక్కువ సంఖ్యలో వెలమ సామాజిక వర్గం ఉన్నప్పటికీ కరీంనగర్ జిల్లాలో వెలమలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నది సుస్పష్టం. పద్మనాయక వెలమలు ఆహార వ్యవహారాలలో మార్పులు తెచ్చుకొని చాలా మంది సాత్విక ఆహారాన్ని తీసుకోవడం శుభపరిణామం. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతు, పరోపకారం, దయా, దానగుణం కలిగి పదిమంది కోసం జీవించాలని తపనపడే జాతి వెలమ జాతి అని చెప్పకతప్పదు. గత వెలమ వైజయంతి సంచిక అనివార్య కారణాల వల్ల కొంత ఆలస్యమైనందులకు చింతిస్తున్నాము. ప్రతి రెండు మాసాలకొకమారు వెలువడే వెలమ వైజయంతికి వ్యాపార, వాణిజ్య పారిశ్రామిక వేత్తలు తమ తమ వ్యాపార ప్రకటనలు ఇచ్చి పత్రిక పురోభివృద్ధికి సహకరించాలని ఆశిస్తున్నాను. సంఘంపై ఆర్థిక భారం పడకుండా ప్రకటనలు ఇచ్చి వెలమ బంధువులు సహకరించాలని సవినయంగా కోరుకుంటున్నాను.

పత్రికాభివందనాలతో...
మీ
శ్రీకాంత్ రావు పూస్కూరు

**మీ చిరునామా మారితే ఈ క్రింది విధంగా కార్యాలయానికి మీ మారిన చిరునామా తెలుపగలరు.**

| | |
|---|---|
| ఎల్.ఎమ్. నెంబర్ : | **చిరునామా:** |
| 1) పేరు : | **'వెలమ వైజయంతి'** |
| 2) తండ్రి పేరు : | అఖిల భారత వెలమ సంఘం, |
| 3) ఇంటి. నెంబరు : | 3-6-432, హిమాయత్‌నగర్, |
| 4) వీధి : | హైదరాబాద్-500 029. ఫోన్: 2763 7694. |
| 5) పట్టణము/గ్రామం : | |
| 6) మండలం : | పూస్కూరు శ్రీకాంత్ రావు |
| 7) జిల్లా / పిన్ కోడ్ : | ప్రధాన కార్యదర్శి |
| 8) ఫోన్ నెంబరు : | ఫోన్: 9581781234 |



## నవతరం నేత - యువతకు స్ఫూర్తి ప్రదాత ...

# ఎమ్మెల్సీ శ్రీ కుర్మయ్యగారి నవీన్ కుమార్

**అరమరికలు లేని ఆప్యాయత, కరకుదనంలేని చురుకుదనం, రాజకీయ నిబద్ధత, చతురత, మట్టిలో పుట్టిన మాణిక్యం రాజకీయ చైతన్యాన్ని నింపుకొని ఆత్మవిశ్వాసమే ఆలంబనగా, నైతిక విలువలే పునాదిగా ఎదిగిన నవతరం నేత, యువతకు స్ఫూర్తిప్రదాత శ్రీ కూర్మయ్యగారి నవీన్ కుమార్. పెదాలపై చెరగని చిరునవ్వుతో రాగద్వేషాలకు, ఇష్టాయిష్టాలకు, కోపతాపాలకు అతీతుడై, ఆధ్యాత్మిక చింతనాలోలుడై అన్ని వర్గాల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. అంకితభావం, అచంచల విశ్వాసం వీరిని అటు రియల్ ఎస్టేట్ రంగంలోను, ఇటు రాజకీయ రంగంలోను అగ్రగామిగా నిలిపింది. జూన్ 19న శాసన మండలి సభ్యునిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ నవీన్ కుమార్ జీవన ప్రస్థానం మీకోసం...**

కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన ఔదార్యం కలిగిన దాత శ్రీ కూర్మయ్యగారి కొండల్ రావు శ్రీమతి తిలోత్తమ పుణ్య దంపతులకు 1978 మే 15న శ్రీ కూర్మయ్యగారి నవీన్‌కుమార్ జన్మించారు. వీరి విద్యాభ్యాసం పదవ తరగతి వరకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో, ఇంటర్మీడియెట్ లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాలలో, డిగ్రీ కాచిగూడలోని





భద్రుకా కళాశాలలో కొనసాగింది. ఇవన్నీ కూడా ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎంబిఏ పట్టానందుకొన్నారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన శ్రీ కూర్మయ్యగారి నవీన్ కుమార్ రియల్‌ఎస్టేట్ రంగంలో అంచెలంచెలుగా ఎదిగారు. సౌమ్యుడు, మృధు స్వభావి అయిన శ్రీ నవీన్ స్వల్పకాలం లోనే మంచి వ్యాపారవేత్తగా ఎదిగారు. శ్రీ కూర్మయ్యగారి కొండల్ రావు కుటుంబానికి రాజకీయ నేపథ్యం కూడా ఉంది. వీరి తండ్రి శ్రీ రాంచంద్ర రావు గతంలో మంత్రిగా పనిచేశారు. శ్రీ నవీన్ కుమార్ మేనమామ శ్రీ సుదర్శన్ రావు టిఆర్ఎస్ నగర అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా పదేళ్ళు సేవలందించారు.

శ్రీ నవీన్ కుమార్‌కు విద్యార్థి దశ నుండే రాజకీయాలంటే ఆసక్తి ఉండేది. 1996లో టిడిపి మహానాడు ఏర్పాట్లలో శ్రీ కెసిఆర్ నేతృత్వంలో శ్రీ నవీన్ పని చేశారు. 2001లో 610జీవోపై శ్రీ కెసిఆర్ జరిపిన చర్చల్లో వీరు పాల్గొన్నారు. 2001లో జలదృశ్యంలో టిఆర్ఎస్ ఆవిర్భావం నుండి నేటి వరకు టిఆర్ఎస్ పార్టీకి విధేయునిగా, క్రమశిక్షణ కల్గిన కార్యకర్తగా, నేతగా సేవలందించాడు. 2009 అసెంబ్లీ ఎన్నికలలో శ్రీ నవీన్ కుమార్ మేనమామ శ్రీ సుదర్శన్ రావు పోటీచేసిన సందర్భంలో శ్రీ నవీన్ నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటించి టిఆర్ఎస్ పక్షాన ప్రచారం చేశారు.

2014 అసెంబ్లీ ఎన్నికలలో శ్రీ కల్వకుంట్ల తారక రామారావుతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. 2016లో జిహెచ్ఎంసి ఎన్నికలలో కోర్ కో ఆర్డినేషన్ టీం మెంబర్‌గా పనిచేసిన శ్రీ నవీన్ కుమార్ 14 డివిజన్లలో ప్రచారాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. బల్దియాపై టిఆర్ఎస్ జెండా ఎగరటానికి శ్రీ నవీన్ కుమార్ చేసిన కృషి అనిర్వచనీయం. 2018 అసెంబ్లీకి జరిగిన ముందస్తు ఎన్నికలలో నగరంలోని 22 అసెంబ్లీ స్థానాలలో శ్రీ కెటిఆర్ కోర్ కమిటిలో శ్రీ నవీన్ కుమార్ కీలకపాత్ర పోషించారు. 18 అసెంబ్లీ నియోజక వర్గాలలో టిఆర్ఎస్ విజయానికి వీరు శక్తివంచన లేని కృషి చేశారు. ముఖ్యంగా కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో శ్రీ మాధవరం కృష్ణారావు విజయంలో వీరి పాత్ర కీలకమైనది.

ఒక వైపు వ్యాపార పనుల్లో ఎంతగానో బిజిగా ఉన్నప్పటికి మరో పక్క టిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తగా సేవలందిస్తున్నారు. వ్యాపారం, రాజకీయం, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో కూడా శ్రీ నవీన్ కుమార్ చురుగ్గా పాల్గొనడం విశేషం. కూకట్‌పల్లి హైదర్‌నగర్‌లో శ్రీ వెంకటేశ్వర ఆలయాన్ని శ్రీ నవీన్ స్వంత డబ్బులతో నిర్మించారు. 2019లో మల్కాజిగిరి పార్లమెంటు స్థానం నుండి టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసే అవకాశం కల్పించాలని పార్టీ అధినేత శ్రీ కెసిఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కెటిఆర్‌లకు తన మనసులోని మాట చెప్పారు. వివిధ రాజకీయ సమీకరణాల నేపథ్యంలో ఎంపి సీటు కెటాయించలేకపోతున్నామని ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తామని పార్టీఅధినేత శ్రీ కెసిఆర్ భరోసా నిచ్చారు. ఈ నేపథ్యంలోనే వీరికి ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానం నుండి ఇచ్చిన మాట ప్రకారం పార్టీ అధినేత శ్రీ కెసిఆర్ శ్రీ కె.నవీన్‌కుమార్‌ను శాసన మండలికి ఎంపిక చేశారు. మే 28న ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన శ్రీ నవీన్ రావు మే 31న ఏకగ్రీవంగా ఎన్నికై జూన్ 19న శాసన మండలి సభ్యునిగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.

**శ్రీ కూర్మయ్యగారి కొండల్ రావు దాతృత్వం:** శ్రీశైలం తాండ్ర పాపారాయ వెలమ చౌల్ట్రీకి ప్రతి ఏడాదికి భక్తులందరికి సరిపడా అన్నప్రసాద వితరణ కోసం బియ్యం యిస్తుంటారు. వీరు పేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేయడమే కాకుండా సామాజిక సేవా దృక్పథంతో అడిగినవారికి లేదనకుండా తోచిన విధంగా సహాయమందించే గొప్ప మనవతావాది శ్రీ కూర్మయ్యగారి కొండల్ రావు.

శాసన మండలి సభ్యునిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ కూర్మయ్యగారి నవీన్‌కుమార్‌ను ఐవా కార్యవర్గం, వెలమ వైజయంతి అభినందించింది. ●



వితరణశీలి, సామాజిక సేవా తత్పరులు, దాణగుణం, దయాగుణం మూర్తీభవించిన వ్యక్తిగా, ఐవా అనుబంధ సంఘాల ఆప్తబంధువుగా, వెలమ బంధువుల హృదయాలలో చెరగని ముద్ర వేసిన స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ రావు 5వ వర్ధంతిని గండి మైసమ్మ దుండిగల్ మండలం బౌరంపేట గ్రామంలోని విఎన్ఆర్ సీనియర్ సిటీజెన్స్ హోంలో ఘనంగా నిర్వహించారు. విఎన్ఆర్ ప్రాంగణంలోని ఆయన గంభీరవదనంతో కూడిన విగ్రహానికి 'ఐవా' నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ రావు ఒక వ్యక్తి కాదని, వారొక బలీయమైన శక్తి అని, వారి ఆధ్వర్యంలోని పాలన కాలం వెలమ సంఘా నికి ఒక స్వర్ణ యుగమని, వెలమలను ఒక్క తాటిపైకి తేవడానికి సంఘం ద్వారా వారు ఎనలేని కృషి చేశారని 'ఐవా' ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు వ్యాఖ్యానించారు. విఎన్ఆర్ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు స్వర్గీయ విఎన్ఆర్‌కు ఘన నివాళులర్పించారు.

### విఎన్ఆర్ సీనియర్ సిటీజెన్స్ హోం, బౌరంపేటలో ...

# వడ్డేపల్లి నర్సింగ రావు 5వ వర్ధంతి

గండి మైసమ్మ దుండిగల్ మండల పరిధిలోని బౌరంపేటగ్రామంలో ఉన్న విఎన్ఆర్ వృద్ధాశ్రమంలో జూన్ 14న సర్వీయ వడ్డేపల్లి నర్సింగ రావు వర్ధంతిని 'ఐవా' ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఐవా ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు ముఖ్య అతిథిగా హాజరు కాగా, విఎన్ఆర్ సీనియర్ సిటీజెన్స్ హోం సబ్ కమిటి కన్వీనర్, ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి కొండల్ రావు, సబ్ కమిటీ ఛైర్మెన్ శ్రీ నందెల్లి రాంచెందర్ రావు, ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీ రామడుగు సీతారామా రావు, శ్రీ చెన్నమనేని రామ్మోహన్ రావులతో పాటు శ్రీ వడ్డెపల్లి వెంకటేశ్వర్ రావు, శ్రీ వడ్డెపల్లి రాజేశ్వర్ రావు (రాజు), శ్రీ బొంగు సంజీవ రావు, శ్రీ ములుగు శ్రీనివాస రావు, సీనియర్ సిటీజెన్స్ హోం బోర్డర్లు, వెలమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ రావు 5వ వర్ధంతిని పురస్కరించుకొని ఐవా ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ వృద్ధాప్యంలో జీవితం శాపంగా మారకూడదని వృద్ధుల కోసం ఆహ్లాదకర వాతావరణంలో అన్ని హంగులు కల్గిన వృద్ధాశ్రమాన్ని నిర్మించిన విఎన్ఆర్ త్యాగశీలత మరువలేనదని, మరువురానిదన్నారు. కూకట్‌పల్లి





ప్రాంతవాసులైన వెలమ బంధువులంద రికీ చిరపరిచితులైన స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ రావు నాటి ఏపి వెలమ అసోసియే షన్‌కు మూడుమార్లు అధ్యక్షునిగా విశిష్ట సేవలందించారని తెలిపారు. పేద విద్యా ర్థులకు బాసటగా నిలిచి వారి విద్యా భ్యాసం కోసం, ఉన్నతికోసం ఉదారంగా ఆర్థిక సహాయమందించారన్నారు. నాటి ఏపి వెలమ అసోసియేషన్ అనుబంధ సంఘాలకు ఆర్థిక పరిపుష్టి కల్గించే దిశలో తన స్వంత నగదును విరాళంగా అందించిన సంఘ సేవాతత్పరుడని శ్రీ శ్రీకాంత్ రావు కొనియాడారు.

పేదసాదలు, బీదాబిక్కి జనాలకు కులంతో సంబంధం లేకుండా ఉదా రంగా విరాళాలిచ్చిన గొప్ప మానవతా వాది శ్రీ విఎన్ఆర్ అని చెప్పారు. కూక ట్‌పల్లి ప్రాంతంలో ఎన్నో దేవాలయాల నిర్మాణానికి తన వంతు ఆర్థిక చేయూత నందించి తన ఆధ్యాత్మికతను చాటుకొ న్నారన్నారు. రాజకీయంగా, సామాజి కంగా కూకట్‌పల్లివాసులకు సేవలందించిన స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ రావు వెలమ బంధువులందరికీ ఆప్తబంధువన్నారు. వీరి మరణం 'ఐవా'కు తీరని లోటని, వారు లేని లోటును ఎవరూ భర్తీ చేయలేరని శ్రీ శ్రీకాంత్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.

చిన్నా పెద్ద తేడా చూడకుండా అందరినీ కలుపుకొనిపోయే స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగరావుతో స్నేహం ఒక స్వప్నంగా శ్రీ శ్రీకాంత్ రావు అభివర్ణించారు.

అన్ని వర్గాలకు ఆప్తునిగా, సంఘ సేవలో తరించిన స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ రావు గొప్ప మనవతావాదిగా విఎన్ఆర్ సబ్ కమిటి కన్వీనర్ శ్రీ వడ్డే పల్లి కొండల్ రావు అభివర్ణించారు. శ్రీ విఎన్ఆర్ మరణించి 5 ఏళ్ళు అవు తున్నా వారింకా మా గుండెల్లో నిలిచి ఉన్నారన్నారు. రాజకీయాలలో నైతిక విలువల పునాదిపై ఎదిగిన స్వర్గీయ నర్సింగ రావు సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుండి పోటీచేసే అవకాశం వచ్చినా సున్నితంగా తిరస్కరించారన్నారు. వారి మరణం వెలమ సమాజానికి తీరని లోటన్నారు. జంటనగరాల్లో ఏ సాంస్కృ తిక, సామాజిక కార్యక్రమం జరిగిన ఉదారంగా విరాళాలిచ్చిన గొప్ప ఔదార్యం కల్గిన దాత అని శ్రీ కొండల్ రావు గుర్తు చేశారు.

అందరితో ఆప్యాయంగా 'నర్సన్నా..!' అని పిలిపించుకున్నారన్నారు. 2005లో నాటి ఏపి ఖనిజాభివృద్ధి సంస్థ ఛైర్మెన్‌గా సమర్ధవంతమైన బాధ్యతలను నిర్వర్తిం చారని తెలిపారు.

స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ రావు సేవానిరతిని, దాన, దయాగుణాన్ని 'ఐవా' నేతలు, వక్తలందరూ ప్రశంసించారు. విఎన్ఆర్ కాంస్య విగ్రహానికి ఐవా నేతలతో పాటు సబ్ కమిటీ, విఎన్ఆర్ హోం వృద్ధులు పూల మాలలతో ఘన నివాళులర్పించారు. ●





# Project Happy Life...
# హాస్టల్ విద్యార్థులకు స్ఫూర్తినిస్తున్న ప్రేరణ తరగతులు

పర్సనాలిటీకి సంబంధించిన పలు విషయాల్లో విద్యార్థులకు మార్గదర్శకత్వం ఇచ్చి గ్రూప్స్, సివిల్స్ వంటి పోటీ పరీక్షలతో పాటు జీవితంలో మంచి విజయాలు సాధించేలా చేయూత నివ్వాలనే లక్ష్యంతో ప్రాజెక్ట్ హ్యాపీ లైఫ్ పేరుతో ఏప్రిల్ 21న జలగం వెంగళరావు బాలుర వసతి గృహ సబ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రేరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జెవిఆర్ బాలుర వసతి గృహ సబ్ కమిటీ ఛైర్మెన్ డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు, కోఆర్డినేటర్ శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు, కన్వీనర్ శ్రీ సురభి చలపతి రావు, ప్రముఖ వ్యక్తిత్వ శిక్షణా నిపుణులు రామకృష్ణమఠం గెస్ట్ ఫాకల్టీ ప్రొఫెసర్ విశ్వనాథం పాల్గొన్నారు.

విద్యార్థులు జీవితంలో మంచి విజయాలు సాధించాలంటే అందుకు తగిన లక్షణాలను చిన్నప్పటి నుంచే పెంపొందించుకోవాలని అందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని, ప్రముఖులతో మాట్లాడం, చర్చించటం వలన మంచి జ్ఞానాన్ని పొందవచ్చని బాయ్స్ హాస్టల్ సబ్ కమిటీ ఛైర్మెన్ డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు అన్నారు.

ప్రొఫెసర్ విశ్వనాథం విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమను తాము అనునిత్యం మెరుగుపరచుకోవాలని, స్వామి వివేకానంద, అబ్దుల్ కలాం వంటి మహనీయులు చెప్పిన విషయాలను నిరంతరం మననం చేసుకోవాలని, ప్రతి రోజు స్ఫూర్తిని ఇచ్చే సాహిత్యాన్ని చదవటం అలవాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థి జీవితంలో ఓ 5 ఏళ్ళు క్రమశిక్షణతో కష్టపడి చదువుకుంటే జీవితంలో 50 ఏళ్ళు సంతోషంగా ఉండవచ్చని అన్నారు. సెల్ ఫోన్స్‌ను విపరీతంగా వాడి విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని, గడిచిన సమయం తిరిగి రాదని, విద్యార్థి జీవితంలో సమయం ఎంతో విలువైనదని దాన్ని సద్వి





నియోగం చేసుకోవాలని సూచించారు. ఎదగటానికి సమాజం తోడ్పాటు అవసరమని, ఎదిగిన తర్వాత సమాజానికి తిరిగి సేవ చేయాలనీ అన్నారు. దేశ భవిష్యత్తు నేటి యువకుల చేతులలో ఉన్నదని, ప్రపంచ దేశాల ముందు భారత దేశ ప్రతిష్టను ఇనుమడింపజేయాలని వారు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా జెవిఆర్ బాలుర వసతి గృహ పూర్వ విద్యార్థి శ్రీ రవి ప్రసాద్ పాడి పోటీ పరీక్షల విద్యార్థుల కోసం డొనేట్ చేసిన మాగజైన్స్‌ను జెవిఆర్ బాలుర వసతి గృహ సబ్ కమిటీ కన్వీనర్ శ్రీ సురభి చలపతి రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము విద్యార్థులుగా ఉన్నప్పుడు ఇలాంటి అవకాశాలు అంతగా లేవని ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని హాస్టల్‌లో క్రమశిక్షణతో మెలగాలని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవి జీవితంలో మంచి విజయాలు సాధించాలని కోరారు. అందుకు అఖిల భారత వెలమ సంఘం తరపున సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెవిఆర్ బాలుర వసతి గృహ విద్యార్థులతోపాటు జూపల్లి బాలమ్మ బాలికల వసతి గృహ విద్యార్థులు కూడా పెద్దఎత్తున పాల్గొన్నారు.

చివరగా ప్రొఫెసర్ విశ్వనాథంను జెవిఆర్ బాలుర వసతి గృహ ఛైర్మెన్ డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు, కన్వీనర్ శ్రీ సురభి చలపతి రావు, వార్డెన్ శ్రీ పొన్నమనేని జగన్మోహన్ రావు మరియు విద్యార్థులు శాలువా, జ్ఞాపికతో సత్కరించారు.

### అల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో...

## సీటు సాధించిన వెలమ తేజం చిట్నేని వైభవ్



2019 ఏయిమ్స్ అఖిల భారతీయ ప్రవేశ పరీక్షలో హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ చిట్నేని శ్రీనివాస్ రావు, శ్రీమతి ప్రశాంతిల పెద్ద కుమారుడు చిరంజీవి వైభవ్ 961 ర్యాంక్‌తో సెలెక్ట్ అయ్యాడు. ఇంటర్మీడియెట్‌లో 97% మార్కులతో ఉత్తీర్ణుడైన వైభవ్ మొదటి ప్రయత్నంలోనే ఏయిమ్స్‌లో ర్యాంకు సాధించి సెలక్టయ్యాడు.

వైభవ్ తండ్రి శ్రీ చిట్నేని శ్రీనివాస్ రావు 1985-86లో నాటి ఏపి వెలమ సంఘం ఆధ్వర్యంలోని జలగం వెంగళ రావు బాలుర వసతి గృహంలో ఉండి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఏ, ఎల్ఎల్‌బి పూర్తి చేసి 1989లో పోలీస్ ఆఫీసర్‌గా ఉద్యోగంలో చేరి తర్వాత 1993లో ఐఏఎస్ మరియు గ్రూప్ 1 పరీక్షల్లో ఇంటర్వ్యూ వరకు వెళ్ళి వివిధ కారణాలతో జాయిన్ కాలేకపోయారు.

చిన్నప్పటి నుండి చదువుల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచే చి. వైభవ్ ఏయిమ్స్‌తోపాటు నీట్-2019లో కూడా ఉత్తమ ర్యాంక్ సాధించాడు. చి. వైభవ్‌లాగే అతని తమ్ముడు చి. వర్షిత్ కూడా మంచి మార్కులతో తన ప్రతిభను చాటుకుంటున్నాడు. వర్షిత్ ప్రస్తుతం గీతాంజలి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. వీరి తల్లి శ్రీమతి ప్రశాంతి ఎం.కామ్ చేసి ఇద్దరు పిల్లల చదువులను పర్యవేక్షిస్తూ సహకరిస్తున్నారు. మెడికల్ రంగంలో చి. వైభవ్ ఎన్నో విజయాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఉత్తమ డాక్టర్‌గా గుర్తింపు తెచ్చుకోవాలని వారి కుటుంబ సభ్యులు, బంధువులతో పాటు అఖిల భారత వెలమ సంఘ కార్యవర్గం, వెలమ వైజయంతి అభిలషిస్తుంది.




## అఖిల భారత వెలమ సంఘం ఆధ్వర్యంలో...

# పేద విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ

**చదువాలనే కోరిక అందరికీ ఉంటుంది. చదివించే స్థోమత కొందరికే ఉంటుంది. ఆర్థికపరమైన ఇబ్బందుల్లో ఉన్నవారు తమ పిల్లలు ఎంత ప్రతిభావంతులైనప్పటికి వారిని చదివించలేకపోవటం దురదృష్టకరం. ప్రతిభకు పట్టం కట్టాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది. పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపడానికి విద్యాదాన నిధి నుండి ప్రతి ఏటా దాతల దాతృత్వంతో అర్హులైన పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇస్తున్నాము. అయితే విద్యాదాన నిధిలో నిధుల కొరత వల్ల చాలా మందికి న్యాయం చేయలేకపోతున్నామన్న ఆవేదన ఉంది. ఔదార్యం, మనవతా దృక్పథం కలిగిన దాతలు విద్యాదాన నిధికి ఉదారంగా తమ విరాళాలను అందించి పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపుతారని సవినయంగా కోరుకుంటున్నాను.**

**– శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు,** ప్రధాన కార్యదర్శి–ఐవా

ప్రతి ఏటా ఐవా ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఇచ్చే ఉపకార వేతనాలను చెలికాని అచ్యుతరావు హాలులో మే 25న ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమం లో పంపిణీ చేశారు. విద్యాదాన నిధి సబ్ కమిటి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఐవా ఉపాధ్యక్షులు, విద్యాదాన నిధి కో–ఆర్డినేటర్ శ్రీ గోన రవీందర్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, కోశాధికారి శ్రీ తన్నీరు బాపు రావు, విద్యాదాననిధి సబ్ కమిటి ఛైర్మెన్ శ్రీ తాండ్ర శ్రీనివాస్ రావు, కన్వీనర్ శ్రీ సురభి రవీందర్ రావు, కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు, కార్యవర్గ సభ్యులు శ్రీ రామడుగు సీతా రామారావు, శ్రీ గన్నమనేని క్రిష్ణప్రవీణ్ రావు, శ్రీ సురభి చలపతి రావు, శ్రీమతి కోట్ల వీణ, సబ్ కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాల కోసం ఇంజనీరింగ్ చదువుతున్న 426 మంది విద్యార్థులు దరఖస్తు చేసుకోగా విద్యాదాన నిధి సబ్ కమిటీ దరఖాస్తుల పరిశీలనా నంతరం 368 విద్యార్థులను అర్హులుగా ఎంపిక చేసింది. 58 దరఖస్తులను తిర

**విద్యాదానం – మహాదానం**





స్కరించింది. వీరికి 29 లక్షల 44 వేల రూపాయలను ఉపకార వేతనాల క్రింద చెక్కులరూపంలో పంపిణీ చేశారు. వైద్య విద్యార్థులు 23 మంది దరఖాస్తు చేసు కోగా సబ్ కమిటి 23 మంది విద్యార్థు లను అర్హులుగా నిర్ణయించి 3 లక్షల 45 వేల రూపాయలను పంపిణీ చేశారు. ఇతర కోర్సులకు సంబంధించి 53 దర ఖాస్తులు రాగా 48 దరఖాస్తులను విద్యా దాన నిధి సబ్ కమిటి తిరస్కరించింది. కేవలం 5గురు విద్యార్థులకు మాత్రమే 40 వేల రూపాయలను పంపిణీ చేశారు.


ఈ సందర్భంగా ఐవా ప్రధాన కార్య దర్శి శ్రీ పూసర్కూరు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి పైసాను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నేడు ఉపకార వేత నాలు పొందిన వారంతా ప్రయోజకులై భవిష్యత్‌లో పేద విద్యార్థులకు బాసట గా నిలువాలన్నారు. విద్యాదాన నిధికి దాతలు తమ ఔదార్యంతో విరాళాలు ఇస్తే మరింత ఎక్కువ మంది విద్యార్థు లకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.

ఐవా కోశాధికారి శ్రీ తన్నీరు బాపు రావు మాట్లాడుతూ 'ఐవా' ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఇస్తున్న ఉపకార వేతనాలు పేద విద్యార్థులకు ఎంతో ఆసరా అవు తున్నాయన్నారు. విద్యాదాన నిధిలో నిధుల కొరత వల్లే ఎక్కువ మందికి ఇవ్వలేక పోతున్నామన్నారు. దాతలు తమ దాతృ త్వాన్ని ప్రకటించి విద్యాదాన నిధికి విరా ళాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

విద్యాదాన నిధి సబ్ కమిటీ ఛైర్మెన్ శ్రీ తాండ్ర శ్రీనివాస్ రావు, కన్వీనర్ శ్రీ సురభి రవీందర్ రావులు మాట్లాడుతూ 'ఐవా' ఆధ్వర్యంలో విద్యాదాన నిధి నుండి ఇచ్చిన ఉపకార వేతనాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవా లన్నారు. •





# నిన్ను నీవు గెలిచిన తర్వాతే...



రేమద్దుల దివాకర్‌రావు
ఫోన్: 9391372407

"మిమ్మల్ని మీరు ఏవిధంగా తీర్చిదిద్దుకుంటారో ఆ విధంగానే ఎదుగుతారు. బలహీనులుగా భావిస్తే బలహీనులుగానే మిగిలిపోతారు. బలవంతులని భావిస్తే బలవంతులే అవుతారు. నేను అశక్తుడను అని అనుకోవద్దు. అపారమైన శక్తిమంతున్ని అనుకోవాలి. ఇతరులపై ఆధారపడకూడదు. స్వశక్తిపై నిలబడాలి. నేను సాధించగలను అనుకున్నప్పుడే సాధించగలవు."

వివేకానందులవారు చెప్పినట్టు యువతలో ధీరులున్నారు. శూరులున్నారు. అన్నిట్లో విజేతలనిపించుకునేవారూ ఉన్నారు. అయితే వారికో లక్ష్యం ఉండాలి. దాని గురించిన సాధన ఉండాలి. అప్పుడు మాత్రమే వారిలోని నైపుణ్యత వెలుగులోకి వస్తుంది. అజేయులుగా నిలుస్తారు.

చదువుకునే విద్యార్థి చదివింది జ్ఞాపకముండడం లేదని, పట్టుబట్టి చదివినా, అదే ప్రశ్న పరీక్షలో వస్తుందో లేదోనన్న అనుమానంతో చదువలేకపోవడం, పని నేర్చుకునే యువకుడు వెంటనే అది రాలేదని, నేర్పేవాడు పనిచేయించుకుంటున్నాడు కానీ తగిన పారితోషికం ఇవ్వడం లేదని, ఆ శిక్షణ నుంచి తప్పుకోవడం జరుగుతుంటాయి. మొదటివాడిది రాదు, కాదు అన్న బలహీనత. రెండవవాడిది నిరుత్సాహం, ఓపిక నశించడం. ఇటువంటివారు వారిని వారు అర్థం చేసుకోలేక అడుగేసి ఆగిపోయినవారు. స్వతహాగా దేన్నీ సాధించలేరు.

యువతీ యువకులు దేన్ని సాధించాలన్నా మొట్టమొదట కావాల్సింది బలమైన విజయ కాంక్ష. ఆ కోరిక ఫలవంతం కావడానికి తగిన ప్రయత్నం. ఆ ప్రయత్నంలో ఉత్సాహం, సాహసం తోడై అది శక్తిగా మారి చైతన్యవంతున్ని చేస్తుంది. లక్ష్యసాధన అన్న యాత్రలో ఎన్నో దారులు. అందులో ఒక్కోసారి మంచి దారి కనిపించవచ్చు. ఒక్కోసారి ముళ్ళ బాటలా అనిపించవచ్చు. అయినా ఎన్ని అవాంతరాలు వచ్చినా, ఆటంకాలు ఎదురైనా నిరాశ, నిస్పృహలు ఆవరించినా శక్తియుక్తులు పెంపొందించుకోవాలి.

అందులో ఓటమి ఎదురైనా తాత్కాలికమనుకొని ప్రయత్నాన్ని కొనసాగించాలి. అప్పుడప్పుడు వివిధ రకాల ఆలోచనలు, ఒత్తిళ్లు, ఆందోళనలు అధికమవుతాయి. వాటిని తట్టుకొని అహర్నిశలు కష్టపడాల్సి ఉంటుంది. నిర్దేశించుకున్న లక్ష్యం కోసం నిరంతర తపన అవసరం. లక్ష్యం ఉన్నంత మాత్రాన సరిపోదు. ఆ లక్ష్యాన్ని సాధించాలనే కోరికతో సతమతమయ్యే కంటే ముందు నిన్ను నీవు జయించాలి. నీపై నీకు పూర్తి నమ్మకాన్ని పొందాలి. అందుకొరకు కొన్ని ప్రశ్నలు వేసుకోవాలి. నీవెవరు? నీ బాధ్యత ఏంటి? భవిష్యత్తు ఏంటి? నీ పరిధి, పరిమితులు ఏంటి? అన్న వాటికి సమాధానాలు లభించిన తర్వాతే లక్ష్యాన్ని ఏర్పర్చుకోవాలి. పై ప్రశ్నలకు సరైన సమాధానాలు వెతికి పట్టినప్పుడే అంతర్గతంగా గెలిచినట్టు. ఎవరిని వారు వాస్తవదృక్పథంతో గమనించాలి. అప్పుడే విజయ యాత్రకు దారి దొరుకుతుంది.

ఎవరిపైన వారు విజయం సాధించకుండానే ఇతరులను గాని ఇతర కోరికలపై గాని సులభంగా గెలవగలం అనుకోవడం అవివేకం. ప్రతి మనిషిలో ఏదో రకమైన ప్రతిభతో కూడిన జ్ఞాన సంపద ఉంటుంది. దాన్ని అపహరించడానికి కొన్ని దుష్టశక్తులు కాచుకొని ఉంటాయి. అవి సోమరితనం, దురలవాట్లు, కోపం, అసూయ, అహంకారం. ముందు వాటిని జయించాలి.

ఎటువంటి కార్యాన్ని జయించాలన్నా ఎవరి సామర్థ్యం పై వారికి సరైన అంచనా అవసరం. అర్హతలేని స్థానం కోసం ఆర్భాటపడటం మంచిది కాదు. ఆలోచనలేని భావావేశంతో తొందరపడి ఏ పని చేపట్టినా అర్థాంతరంగా ఆపే పరిస్థితి రావచ్చు.

"సహనం కోల్పోయిన వ్యక్తికి సమాజంలో గౌరవం దక్కదు" అన్నారు పరమహంస. అంటే మనిషి ఓపిక నశిస్తే ఏ పని చేయలేడు. ఏమి చేయలేనివారిని ఎవరు గౌరవిస్తారు? తలపెట్టిన పని వెంటనే జరగాలని లేదు. ఒక్కోచోటికి ఒక్కోసారి వెళితే కాకపోవచ్చు. రెండుసార్లు, మూడుసార్లు తిరిగినా కాకపోగా తిరస్కరింపబడవచ్చు. అంత మాత్రాన కాదూ పోదు అనుకొని ఆపేస్తే నీపై నీకు నమ్మకం పోయినట్టే. నీకు నీవే ఓటమిని అంగీకరించినట్టు భావించవచ్చు. అలాకాకుండా ఓపిక తెచ్చుకొని నిన్ను నీవు నమ్మి అదే పనిని తిరిగి ప్రయత్నిస్తే నిన్ను నీవు గెలిచినట్టవుతుంది. కాబట్టి ఆత్మ విశ్వాసంతో కృషి చేస్తేనే విజయాలు స్వంతమవుతాయి.

కాబట్టి ఆత్మవిశ్వాసంతో సదాశయం ఏర్పర్చుకొని వినయం, వివేకం, వివేచనలతో కృషి చేస్తేనే విజయాలు వరిస్తాయి.

"సర్వే జనాః సుఖినోః భవంతు"

### ఐవా ప్రతిష్టాత్మక కార్యక్రమం అడాప్ట్ ది స్టూడెంట్‌కి ...

# వెలమ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా స్పందన




ఐవా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అడాప్ట్ ది స్టూడెంట్ కార్యక్రమానికి వెలమ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా తన వంతు ప్రోత్సాహాన్ని అందిస్తుందని 'వానా' కో ఆర్డినేషన్‌కమిటి పక్షాన శ్రీ రాజా సి రంగినేని తెలిపారు.

నార్త్ కరోలినాలోని వానా శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా స్వర్గీయ చలపతి రావు కుమారుడు చి. ఐలినేని కార్తీక్ 7వ తరగతి వరకు చదువుకునేందుకు తనవంతు ఆర్థిక సహాయంగా 2 వేల డాలర్లను ఇస్తున్నట్లు చింతకుట్ల శ్రావ్య ప్రకటించారు. వీరు నార్త్ కరోలినాలోని చార్లొటె ప్రాంతంలో ఉంటున్నారు. వీరికి తోడు హైదరాబాదులోని జీడిమెట్ల ప్రాంతానికి చెందిన శ్రీ చిట్నేని శ్రీనివాస రావు కార్తీక్‌ను 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదించడానికి ముందుకు వచ్చారు.

శ్రావ్య కుటుంబ సభ్యులు, శ్రీ చిట్నేని శ్రీనివాసరావుల ఔధార్యాన్ని, మానవతా దృక్పదాన్ని 'వానా' స్కాలర్‌షిప్ టీం అభినందించింది. ఇది భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొంది. వీరు ఇద్దరు కార్తీక్ విద్యాభ్యాసానికి ఇచ్చే నిధులను ఐవా కార్యవర్గానికి అందిస్తామని శ్రీ రాజా సి రంగినేని తెలిపారు. ఐవా అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు ఐవా కార్యవర్గం తరపున శ్రీ రాజా సి రంగినేనికి కృతజ్ఞతలు తెలిపారు. 2019 వానా స్కాలర్‌షిప్, అడాప్ట్ ది స్టూడెంట్ కార్యక్రమానికి సంబంధించిన మరిన్ని వివరాలకు వానా స్కాలర్‌షిప్ టీంను సంప్రదించాలని కోరారు.


శ్రావ్య కుటుంబ సభ్యులు, శ్రీ చిట్నేని శ్రీనివాసరావుల త్యాగనిరతిని ఐవా కార్యవర్గం ప్రశంసించింది. వానా 2019 స్కాలర్‌షిప్ కమిటిసభ్యులు అందిస్తున్న ప్రోత్సాహానికి ఐవా కార్యవర్గం ధన్యవాదాలు తెలిపింది.











# విజయబావుటా ఎగురవేసిన వెలమ నాయక రత్నాలు ...

తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాల పరిధిలో జరిగిన ప్రతిష్టాత్మక జిల్లా ప్రాదేశిక, మండల ప్రాదేశిక పోరులో విజేతలైన వెలమ సామాజిక వర్గానికి చెందిన వారు జెడ్‌పి ఛైర్మెన్లు, జెడ్‌పిటిసి సభ్యులు, ఎంపిపిలుగా ఎన్నికైన నేపథ్యంలో వారి వివరాలను ప్రచురించాలని నిర్ణయించాము. మాకు అందిన సమాచారం మేరకు వారి వివరాలను దిగువన పొందుపరచటం జరిగింది. మిగతా విజేతలకు సంబంధించిన వివరాలు అందిన విధంగా తరువాతి సంచికలలో ప్రచురించబడును. మీ దగ్గర వెలమ సామాజిక వర్గానికి చెందిన జెడ్‌పిటిసిలుగా, ఎంపిపిలుగా ఎన్నికైనట్లయితే వారి వివరాలను ఐవా కార్యాలయానికి ఉత్తరం ద్వారా వ్రాసి పంపించగలరు.

| | పేరు | హోదా | మండలం | జిల్లా |
|---|---|---|---|---|
| 1. | శ్రీమతి గుజ్జ దీపిక యుగంధర్ రావు | జెడ్‌పి ఛైర్‌పర్సన్ | తుంగతుర్తి | సూర్యాపేట |
| 2. | శ్రీ దాదన్నగారి విఠల్ రావు | జెడ్‌పి ఛైర్మెన్ | మాక్లూరు | నిజామాబాద్ |
| 3. | శ్రీ పూస్కూరి శ్రీనివాస్ రావు | జెడ్‌పిటిసి | పాలకుర్తి | జనగాం |
| 4. | శ్రీమతి పూస్కూరు పద్మజ జితేందర్ రావు | జెడ్‌పిటిసి | ధర్మారం | పెద్దపల్లి |
| 5. | శ్రీ కాసుగంటి రాజేందర్ రావు | జెడ్‌పిటిసి | పెగడపల్లి | జగిత్యాల |
| 6. | శ్రీ కొండపల్కల రామ్మోహన్ రావు | జెడ్‌పిటిసి | మాల్యాల | జగిత్యాల |
| 7. | శ్రీ వొద్ది హరిచరణ్ రావు | జెడ్‌పిటిసి | మేడిపల్లి | జగిత్యాల |
| 8. | శ్రీ పొనుగోటి ప్రశాంత్ క్రిష్ణారావు | జెడ్‌పిటిసి | కొడిమ్యాల | జగిత్యాల |
| 9. | శ్రీ పేరాల గోపాల్ రావు | జెడ్‌పిటిసి | సైదాపూర్ | కరీంనగర్ |
| 10. | శ్రీమతి కె. రమాదేవి | జెడ్‌పిటిసి | కొడైర్ | నాగర్ కర్నూల్ |
| 11. | శ్రీమతి జె. సౌభాగ్యమ్మ | జెడ్‌పిటిసి | కొల్లాపూర్ | నాగర్ కర్నూల్ |
| 12. | శ్రీమతి మెన్నేని స్వర్ణలత రాజనర్సింగ రావు | ఎంపిపి | కొడిమ్యాల | జగిత్యాల |
| 13. | శ్రీమతి దోసకంటి ఉమాదేవి | ఎంపిపి | మేడిపల్లి | జగిత్యాల |
| 14. | శ్రీమతి పూస్కూరు శిల్ప శ్రీనివాస్ రావు | ఎంపిపి | హాజీపూర్ | మంచిర్యాల |
| 15. | శ్రీమతి సునిత జనార్ధన్ రావు | ఎంపిపి | డిండి | నల్గొండ |
| 16. | శ్రీమతి బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు | ఎంపిపి | నకిరేకల్ | నల్గొండ |
| 17. | శ్రీమతి నెమరుగొమ్ముల స్నేహలత | ఎంపిపి | తిరుమలగిరి | సూర్యాపేట |
| 18. | శ్రీమతి నాగులవంచ విజయలక్ష్మి లింగారావు | ఎంపిపి | తిప్పర్తి | నల్గొండ |
| 19. | శ్రీమతి గన్నమనేని శ్రీదేవి చందర్ రావు | ఎంపిపి | సిద్దిపేట రూరల్ | సిద్ధిపేట |
| 20. | శ్రీమతి మాదాడి సరోజన రవీందర్ రావు | ఎంపిపి | జన్నారం | మంచిర్యాల |
| 21. | శ్రీ జనగామ శరత్ రావు | ఎంపిపి | ముస్తాబాద్ | రాజన్న సిరిసిల |
| 22. | శ్రీమతి మాధవరం సృజన నర్సింగ రావు | ఎంపిపి | కన్నెపల్లి | మంచిర్యాల |

| | | | | |
|---|---|---|---|---|
| 23. | శ్రీమతి దోనకంటి ఉమాదేవి రాజ రత్నాకర్ రావు | ఎంపిపి | మేడిపల్లి | కరీంనగర్ |
| 24. | శ్రీమతి తానపర్తి స్రవంతి మోహన్ రావు | ఎంపిపి | ఎలిగేడు | పెద్దపల్లి |
| 25. | శ్రీ పొన్నమనేని బాలాజీ రావు | ఎంపిపి | సుల్తానాబాద్ | పెద్దపల్లి |
| 26. | శ్రీ పి. కమలేశ్వర్ రావు | ఎంపిపి | వీపనగండ్ల | నాగర్ కర్నూల్ |
| 27. | శ్రీమతి వి. అరుణ | ఎంపిపి | బల్మూరు | నాగర్ కర్నూల్ |
| 28. | శ్రీ పూస్కూరి విక్రమ్ రావు | వైస్ ఎంపిపి | కాసిపేట | మంచిర్యాల |
| 29. | శ్రీ యాచమనేని మహేశ్వర్ రావు | వైస్ ఎంపిపి | రాయికల్ | జగిత్యాల |
| 30. | శ్రీ గండ్ర కిరణ్ రావు | వైస్ ఎంపిపి | కథ్లాపూర్ | జగిత్యాల |
| 31. | శ్రీమతి చీటి స్వరూప వెంకట్ రావు | వైస్ ఎంపిపి | కోరుట్ల | జగిత్యాల |
| 32. | శ్రీ బల్మూరి లక్ష్మణ్ రావు | వైస్ ఎంపిపి | బీర్‌పూర్ | జగిత్యాల |
| 33. | శ్రీ కె. శ్రీనివాస రావు | వైస్ ఎంపిపి | కొడైరు | నాగర్ కర్నూల్ |
| 34. | శ్రీమతి ఎల్. దీపిక | వైస్ ఎంపిపి | పెద్ద కొత్తపల్లి | నాగర్ కర్నూల్ |
| 35. | శ్రీమతి చెన్నమనేని రమ్య అంజల్ రావు | ఎంపిటిసి-రాగోజిపేట | మేడిపల్లి | జగిత్యాల |
| 36. | శ్రీ చెన్నమనేని రవీందర్ రావు | ఎంపిటిసి-మన్నేగూడెం | మేడిపల్లి | జగిత్యాల |
| 37. | శ్రీమతి కూచాడి మంజుల రవీందర్ రావు | ఎంపిటిసి-రాపల్లి | గొల్లపెల్లి | జగిత్యాల |
| 38. | శ్రీ జోగినిపల్లి సుధాకర్ రావు | ఎంపిటిసి-బిట్టపెల్లి పోతారం | సారంగపూర్ | జగిత్యాల |
| 39. | శ్రీ కె. సురేందర్ రావు | ఎంపిటిసి | తుమ్మంపేట | నాగర్ కర్నూల్ |
| 40. | శ్రీ ఎస్. శ్రీనివాస రావు | ఎంపిటిసి-యెత్తం | కొడైర్ | నాగర్ కర్నూల్ |

## గ్రామ పంచాయితీ ఎన్నికలలో విజేతలైన మన సర్పంచ్‌లు గత సంచిక తరువాయి...

| | పేరు | గ్రామం | మండలం | జిల్లా |
|---|---|---|---|---|
| 1. | శ్రీమతి వి. శిరీష వెంకటేశ్వర్ రావు | తిప్పారెడ్డిపల్లి | వంగూరు | నాగర్ కర్నూలు |
| 2. | శ్రీమతి పి. పల్లవి సాయిప్రసాద్ రావు | లక్నారం | తెల్కపల్లి | నాగర్ కర్నూలు |
| 3. | శ్రీ ఆర్. రమేష్ రావు | యాపట్ల | పెద్ద కొత్తపల్లి | నాగర్ కర్నూలు |
| 4. | శ్రీ పి. వెంకటేశ్వర్ రావు | కొత్రా | వెల్దండ | నాగర్ కర్నూలు |
| 5. | శ్రీమతి సాయిని లక్ష్మి శ్రీనివాస్ రావు | ఎత్తం | కొడైరు | నాగర్ కర్నూలు |
| 6. | శ్రీమతి సువర్ణ అశోక్ రావు | పాలెపల్లి | బల్మూరు | నాగర్ కర్నూలు |
| 7. | శ్రీమతి అపర్ణ నాగేశ్వర్ రావు | జినుగపల్లి | లింగాల్ | నాగర్ కర్నూలు |
| 8. | శ్రీ పి. గోపాల్ రావు | కేశంపేట | గోపాల్‌పేట | నాగర్ కర్నూలు |
| 9. | శ్రీ ఏ. తిరుపతి రావు | తుమ్మంపేట | బల్మూరు | నాగర్ కర్నూలు |

# GRUHALAXMI CONSTRUCTIONS

**MULUGU | DURSHED**

**PH: 9490222266, 9490322266**

అధునాతన పరికరాలు, సుధీర్ఘ అనుభవం, అత్యుత్తమ నాణ్యత,
సమగ్ర గృహ నిర్మాణ సామాగ్రి వగైరా, సమున్నత
నిర్మాణ కార్యక్రమం, నిర్దేశిత సమయ పాలన మా ప్రత్యేకత.



**ప్రహరి గోడ నిర్మాణాలకు కాని, ఫాంహౌజ్ నిర్మాణాలకు,**
**మీ అన్నిరకాల స్వంత నిర్మాణాలకై సంప్రదించండి.**








# GANDHI

## HANDMADE PAPER UNIT

GHPU

**గాంధీ చేతి కాగిత పరిశ్రమ**

**Plant: Durshed, Karimnagar (Dist.) - 505 001**

:96526 42775 e-mail: gandhipapers@yahoo.com



**GIFT CARRY BAGS**


శుభాభినందనలు
దుబాయిలో సివిల్ ఇంజనీరింగ్‌లో స్థిరపడి
ప్రజాసేవ చేయాలనే సదుద్దేశంతో స్వదేశానికి వచ్చి
మాల్యాల మండల టిఆర్ఎస్ అభ్యర్థిగా ఎన్నికలలో
నిలిచి జిల్లా పరిషత్ నియోజకవర్గ సభ్యులుగా
ఎన్నికైన నేత, నిరంతరం ప్రజాసంక్షేమాన్ని
కాంక్షించే సహృదయులు...
శ్రీ కొండపల్కల రామ్మోహన్ రావు గారికి
మా హార్థిక శుభాభినందనలు.
శ్రీ కొండపల్కల రామ్మోహన్ రావు గారు
జిల్లా పరిషత్ నియోజకవర్గ సభ్యులు, మం॥ మాల్యాల, జగిత్యాల జిల్లా
కొండపల్కల సుమన్ కుమార్
గ్రామం: పోతారం, మం. మల్యాల, జగిత్యాల జిల్లా
గండ్ర వెంకట గోపాల్ రావు
గ్రామం: వల్లంపెల్లి, మం. మేడిపెల్లి, జగిత్యాల జిల్లా

# కృతజ్ఞతాభివందనాలతో...







నిజామాబాద్ జిల్లాలోని మాక్లూర్ మండలం టిఆర్ఎస్ జెడ్‌పిటిసి
అభ్యర్థిగా & జెడ్‌పి ఛైర్మెన్‌గా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు
ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నా ఈ ఏకగ్రీవ ఎన్నికకు
సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు...
జెడ్‌పి ఛైర్మెన్‌గా నిజామాబాద్ జిల్లా ప్రజలకు సేవ చేసే అదృష్టం
నాకు లభించడం మహాధ్భాగ్యంగా భావిస్తున్నాను.
ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి జిల్లా అభివృద్ధి,
ప్రజల సంక్షేమానికై నేను ఎల్లప్పుడు కృషిచేస్తానని తెలియజేస్తూ...
కృతజ్ఞతాభివందనాలతో... మీ

**- దాదన్నగారి విఠల్ రావు**



# All India Velama Association

(Regd No: 367/74)

3-6-432, Himayathnagar, Hyderabad - 500 029, T.S., INDIA

Phones: Off. 27637694, J.V.R. Boys Hostel. 2766 7494, J.B. Girls Hostel. 2762 0563.
V.N.R. Senior Citizen Home 08418-242384, Srisailam Choultry 08524-288333, J.B. Kalyana Mandapam:

PRESIDENT T. Bhanu Prasad Rao, MLC | GENERAL SECRETARY P. Srikanth Rao | TREASURER T. Bapu Rao

**Vice-Presidents :** R. Srinivas Rao, G. Ravinder Rao, J. Indira Rao

**Organising Secretaries :** M. Kiran Kumar, N. Venkateshwar Rao, P. Padma.


**NOTICE**

The Annual General Body Meeting of the All India Velama Association for the year 2018-2019 will be held on **27th July 2019 Saturday at 11.00 A.M** at All India Velama Association, premises, Himayathnagar, Hyderabad.

The General Body will transact the business as per the following Agenda.

**AGENDA**

1. Welcome remarks and reading of the Meeting Notice by President.
2. Confirmation of the minutes of previous Annual General Body Meeting (AGM) held on 1st August 2018.
3. To receive and adopt the Annual Administrative Report by General Secretary of the Executive Committee for the year 2018-2019.
4. To receive and adopt the audited accounts of the Association for the year ending 31st March 2019.
5. To consider and approve the Annual Budgets for 2019-2020 of All India Velama Association and in its wings.
6. To appoint Auditors (Internal, Revenue and Statutory) for the year 2019-2020 and fixing their remuneration.
7. Any other matter with the permission of the Chair.
8. Vote of thanks.

Hyderabad
3rd July 2019

Puskuru Srikanth Rao
General Secretary

## పరిషత్ ఎన్నికల్లో విజయ బావుటా ఎగురవేసిన ...

# వెలమ ఆణిముత్యాలు సంక్షిప్త పరిచయం

### జెడ్‌పి ఛైర్మెన్‌గా శ్రీ దాదన్నగారి విఠల్ రావు



నిజామాబాద్ జిల్లా మక్లూర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో 1951 అక్టోబర్ 2న శ్రీ దాదన్నగారి విఠల్ రావు శ్రీ దాదన్నగారి వెంకటరావు, శ్రీమతి కాంతమ్మ దంపతులకు జన్మించారు. సెకండరీ విద్యాభ్యాసం గొట్టిముక్కల హైస్కూల్‌లో పూర్తి చేసి మక్లూర్‌లో ఇంటర్మీడియెట్, బిఏ గిరిరాజ్ కళాశాలలో పూర్తి చేశారు. వీరికి సహధర్మచారిణి శ్రీమతి అనసూయతో పాటు ఇద్దరు కూతుళ్ళు శ్రీమతి అనిత, శ్రీమతి సునిత, కుమారుడు శ్రీ సందీప్ కుమార్‌లున్నారు. సౌమ్యుడు,మృధుభాషిగా పేరున్న విఠల్ రావు సేవాభావంతో నిజామాబాద్ వెలమ సంఘ అధ్యక్షులుగా 2016 సేవలందించి సంఘ పురోభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. ప్రతి ఏడాది వేసవిలో నిజామాబాద్ జిల్లా కోర్టు ఆవరణలో దాహార్తులైన వారికోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అలాగే నిజామాబాద్ వెలమ సంఘ అధ్యక్షులుగా అక్కడి వెలమ సామాజిక వర్గానికి చెందిన పేద విద్యార్థులకు 'ఐవా', జిల్లా సంఘం కలిసి ఉపకార వేతనాలు ఇప్పించడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారు.

*రాజకీయ నేపథ్యం:* 1983లో స్వర్గీయ నందమూరి తారక రామారావు పిలుపునందుకొని టిడిపిలో చేరారు. నిజామాబాద్ జిల్లా కమిటీలో వివిధ పదవులు నిర్వహించారు. 1987లో మాక్లూరు సింగిల్ విండో అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 2001లో టిఆర్ఎస్‌లో చేరారు. 2003లో మెదక్ జిల్లా ఎన్నికల ఇంఛార్జీగా బాధ్యతలు నిర్వర్తించారు. 2005 నుండి 2009 వరకు టిఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షునిగా పని చేశారు. 2009 నుండి 2013 వరకు టిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధిగా సేవలందించారు. 2013లో జెఏసి కో ఆర్డినేటర్‌గాను, 2014లో టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శిగా సమర్థవంతమైన బాధ్యతలు నిర్వర్తించారు. 2017లో నిర్మల్, ముథోల్ నియోజక వర్గాల ఇంఛార్జీగా ఉన్నారు. 2019 జూన్ 8న నిజామాబాద్ జిల్లా పరిషత్ ఛైర్మెన్‌గా ఎన్నికయ్యారు. ఎన్నికైన అనంతరం శ్రీ దాదన్నగారి విఠల్ రావు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రివర్యులు సిరిసిల్ల శాసన సభ్యులు, టిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు, నిజామాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితలను మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులందుకొన్నారు.

నిజామాబాద్ జెడ్పి ఛైర్మెన్‌గా ఎన్నికైన శ్రీ దాదన్నగారి విఠల్ రావును ఐవా కార్యవర్గం, వెలమ వైజయంతి అభినందించింది.

### జెడ్‌పి చైర్‌పర్సన్‌గా శ్రీమతి గుజ్జ దీపిక యుగంధర్ రావు



శ్రీమతి గుజ్జ దీపిక యుగంధర్ రావు మధ్య తరగతి కుటుంబంలో శ్రీ కోట

గిరి వరప్రసాద్ రావు, శ్రీమతి ప్రమీల దంపతులకు జూన్ 4, 1980లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎర్రగుంట గ్రామంలో జన్మించారు. స్థానికంగా ప్రాథమిక, ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేసి, పేద ప్రజల జీవితాల్లో మార్పు కొరకు ఎంఏ సమాజశాస్త్రం చదువుకున్నారు. తండ్రి చిన్ననాటి నుండి రాజకీయాల్లో చురుకుగా పాల్గొనడం శ్రీమతి గుజ్జ దీపికకు స్ఫూర్తి. పలు ఉన్నత స్థాయి సంస్థల్లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా, మానవ వనరులను సమర్ధవంతంగా నిర్వహించారు.

సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి మండలకేంద్రానికి సమీపంలోని తూర్పు గూడెం గ్రామానికి చెందిన స్వర్గీయ గుజ్జ రాజేశ్వర్ రావు, పూలమ్మ దంపతుల సంతానమైన శ్రీ గుజ్జ యుగంధర్ రావుని శ్రీమతి దీపిక వివాహమాడారు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు తనిష్క, జోషికల ఆలనా, పాలనతోపాటు, ఇటు కుటుంబ బాధ్యతల్ని, అటు భర్త వ్యాపార వ్యవహారాలను ఏకకాలంలో సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు.

శ్రీమతి గుజ్జ దీపిక యుగంధర్ రావు మామ ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా, తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడిగా, రైతుబాంధవుడిగా, సామాజికవేత్తగా స్వర్గీయ గుజ్జ రాజేశ్వర్ రావు తుంగతుర్తి పరిసర ప్రాంత ప్రజల అభివృద్ధికి విశేష కృషిచేశారు. ఆ వారసత్వానికి కొనసాగింపుగా శ్రీ గుజ్జ యుగంధర్‌రావు బి., ఎం.ఎస్సి అగ్రికల్చర్‌లో ఉన్నతవిద్య పూర్తి చేసి అనేక మల్టీ నేషనల్ కంపెనీల్లో వివిధ హోదాలలో పనిచేసి రైతులకు విశిష్ట సేవలందించారు. వీరు తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు.

అనంతరం ఉద్యమంలో కొనసాగుతూనే తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న వ్యవసాయ సంక్షోభానికి తనదైన శైలిలో పరిష్కార మార్గాలను చూపుతూ ఫెస్టిసైడ్ పరిశ్రమ స్థాపించి అతి తక్కువ ధరకే నాణ్యమైన ఫెస్టిసైడ్స్‌ను రైతాంగానికి అందిస్తూ ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులను అందుకొన్నారు.

అనేక రూపాల్లో ఉద్యమ ప్రతిఘటనలు కొనసాగిస్తూనే శ్రీమతి గుజ్జ దీపిక నాటి సినిమా పరిశ్రమలో తెలంగాణ పట్ల కొనసాగుతున్న వివక్షని నిరసిస్తూ స్వంతంగా 'బందూక్' అనే సినిమాను నిర్మించారు. తెలంగాణ కళాకారులనే తీసుకొని నిర్మించిన ఈ సినిమా ప్రేక్షకాధరణను ఎంతగానో చూరగొన్నది. తెలంగాణ సాధన అనంతరం ప్రభుత్వ సారథి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్, యువ నాయకుడు శ్రీ కెటిఆర్‌లకు అండగా నిలబడి సోషల్ మీడియాలో టి.కనెక్ట్, కాకతీయ ఇన్నోవేషన్ అనే సంస్థల ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు.

శ్రీమతి గుజ్జ దీపిక యుగంధర్ రావు 2016 నుండి 2018 వరకు తిరుమలగిరి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్ పర్సన్‌గా సమర్ధవంతంగా సేవలందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజాసమస్యల పరిష్కారంలో అప్రతిహతంగా దూసుకుపోతున్నారు. ఈ కార్యసాధన నచ్చిన గౌరవ మంత్రివర్యులు శ్రీ జగదీష్‌రెడ్డి, శాసన సభ్యులు శ్రీ గాదరి కిషోర్, టిఆర్ఎస్ నాయకత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శ్రీమతి గుజ్జ దీపిక తుంగతుర్తి జెడ్‌పిటిసి మెంబర్‌గా అఖండ విజయం సాధించారు. సూర్యాపేట జిల్లాలో ఉన్న 23 జెడ్‌పిటిసిలకు గాను 20 స్థానాలు టిఆర్ఎస్ పార్టీ గెలిచి ఎన్నికలను ఏకపక్షం చేసింది.

జూన్ 8న జరిగిన జెడ్‌పి ఛైర్మెన్ ఎన్నికలలో గౌరవ కెసిఆర్, శ్రీ కెటిఆర్‌ల ఆశీస్సులతో శ్రీ జగదీశ్ రెడ్డి, శ్రీ కిషోర్ ఇతర ఎమ్మెల్యేలు, ఎంపిల సహకారంతో శ్రీమతి గుజ్జ దీపిక యుగంధర్ రావు సూర్యాపేట జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్‌గా ఎన్నికయ్యారు.

శ్రీమతి గుజ్జ దీపిక యుగంధర్ రావు జెడ్‌పి ఛైర్ పర్సన్‌గా ప్రజా సమస్యలను పరిష్కరించి, రాష్ట్రంలోనే ఉత్తమ ఛైర్ పర్సన్‌గా పేరు తెచ్చుకోవాలని, వెలమల ఔన్నత్యాన్ని నలుదిశలా చాటాలని వారికి ఐవా కార్యవర్గం, వెలమ వైజయంతి శుభాకాంక్షలు తెలియజేస్తోంది.

## జెడ్‌పి వైస్ ఛైర్మెన్‌గా శ్రీ వొద్దినేని హరిచరణ్ రావు



జగిత్యాల జిల్లా పరిషత్ వైస్ ఛైర్మెన్‌గా శ్రీ వొద్దినేని హరిచరణ్ రావు ఏకగ్రీ

వంగా ఎన్నికైనారు. మేడిపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన శ్రీ వొద్దినేని హరిచరణ్ రావు మే 24, 1997న శ్రీ వొద్దినేని సురేందర్ రావు-సుజాత దంపతులకు ప్రథమ సంతానంగా జన్మించారు. వీరి తండ్రి శ్రీ సురేందర్‌రావు అటవి శాఖ అధికారిగా పదవివిరమణ చేశారు. 1995 లో శ్రీ వొద్దినేని హరిచరణ్ రావు మల్లంపెల్లి సహకార సంఘ డైరెక్టర్‌గా ఎన్నికై బాధ్యతలు నిర్వర్తించారు. 2000లో జగిత్యాల మున్సిపాలిటిలోని రెండవ వార్డు కౌన్సిలర్‌గా తెలుగుదేశం పార్టీ నుండి గెలుపొందినారు. 2002 నుండి 2005 వరకు జగిత్యాల ఏరియా హాస్పిటల్ కమిటీ ఛైర్మెన్‌గా పనిచేశారు. 2007-2010వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సామిల్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఉన్నారు. 2004లో గౌరవ కేసిఆర్‌గారి అధ్యక్షతలోని తెలంగాణ ఉద్యమానికి ఆకర్శితులై టిఆర్ఎస్‌లో చేరి ఆ పార్టీ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు. 2013లో వల్లంపెల్లి సహకార సంఘం అధ్యక్షునిగా పోటీచేసి గెలుపొందారు. 2019లో మేడిపల్లి జెడ్‌పిటిసిగా పోటీచేసి గెలుపొంది జగిత్యాల్ జిల్లా పరిషత్ వైస్ ఛైర్మెన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## కొడిమ్యాల జెడ్‌పిటిసిగా శ్రీమతి పునుగోటి ప్రశాంతి

కొడిమ్యాల మండల జెడ్‌పిటిసిగా శ్రీమతి పునుగోటి ప్రశాంతి వరుసగా రెండవసారి ఎన్నికైనారు. హిమ్మత్‌రావుపేట గ్రామానికి చెందిన శ్రీమతి ప్రశాంతి జులై 15 1978న శ్రీ సరిదెన ఆనంద్ రావు - శ్రీమతి శారద దంపతులకు జన్మించారు. వీరు పదవ తరగతి వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొడిమ్యాలలో, ఇంటర్, డిగ్రీలను కరీంనగర్‌లోని వాణి నికేతన్‌లో పూర్తిచేశారు. 1996లో వీరు మేనమామ శ్రీ కృష్ణారావును వివాహమాడారు. వీరి తండ్రి శ్రీ ఆనంద్‌రావు కొడిమ్యాల మండల విద్యాధికారిగా పదవి విరమణ చేశారు.వీరి మామ స్వర్గీయ పునుగోటి నారాయణ రావు 22 సంవత్సరాలు రాంసాగర్ గ్రామ సర్పంచ్‌గా పని చేశారు. వారి తర్వాత శ్రీమతి ప్రశాంతి భర్త శ్రీ కృష్ణారావు 1995-2005 వరకు రాంసాగర్ గ్రామ ఉపసర్పంచ్‌గా, 2006 -2019 వరకు సహకార సంఘ అధ్యక్షులుగా రెండు పర్యాయాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీ పునుగోటి కృష్ణారావు హయాంలో 2007 రాంసాగర్ గ్రామానికి నిర్మల్ పురస్కార్ అవార్డు వచ్చింది. గ్రామంలో మొక్కలు నాటి సంరక్షించినందుకు 2018లో గ్రామానికి రాష్ట్ర ప్రభుత్వం 'హరితమిత్ర' అవార్డుకు ఎంపిక చేసింది. శ్రీ కృష్ణా రావు హిమ్మత్ రావుపేట గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైనారు. శ్రీమతి ప్రశాంతి 2014లో కొడిమ్యాల్ జెడ్‌పిటిసిగా మొదటిసారి ఎంపికై 2019లో రెండవసారి తిరిగి కొడిమ్యాల జెడిపిటిసిగా ఎన్నికైనారు. వీరి కుటుంబం గత 50 సంవత్సరాలుగా గ్రామంలో సేవలందిస్తూ ప్రస్తుతం హిమ్మత్‌రావుపేట గ్రామాన్ని పరిశుద్ధ గ్రామంగా, ఎర్రవెల్లి, గంగిదేవిపల్లి గ్రామాలకు ఏమాత్రం తీసిపోకుండా అభివృద్ధి చేయాలని వీరి లక్ష్యము.



## పెగడపెల్లి జెడ్‌పిటిసిగా శ్రీ కాసుగంటి రాజేందర్ రావు



పెగడపెల్లి జెడ్‌పిటిసిగా శ్రీ కాసుగంటి రాజేందర్ రావు ఎన్నికైనారు. పెగడపెల్లి మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన శ్రీ కాసుగంటి రాజేందర్ రావు జనవరి 1, 1965లో శ్రీ కాసుగంటి లక్ష్మినర్సింహా రావు, శ్రీమతి ప్రమీల దంపతులకు జన్మించారు. శ్రీ రాజేందర్ రావు 1988లో ఎల్లాపూర్ సర్పంచ్‌గా ఎన్నికైనారు. 1995లో నాంచర్ల సహకార సంఘ అధ్యక్షులుగా ఎన్నికైనారు. 2001లో తిరిగి ఎల్లాపూర్ సర్పంచ్‌గా ఎన్నికైనారు. వీరు 2005లో నేషన్ ఇంజనీర్ కోఆర్డినేషన్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులుగా పని చేశారు. వీరు గతంలో

తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ డైరెక్టర్‌గా పని చేశారు. గత మే నెలలో జరిగిన ఎన్నికలలో పెగడపెల్లి జెడ్‌పిటిసిగా ఎన్నికైనారు. శ్రీ రాజేందర్ రావు కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లిలోని అన్విత్ ఫంక్షన్ హాల్ యజమాని. వీరి కుమారుడు శ్రీ రోహిత్ బి.టెక్, ఎంబిఏ పూర్తి చేసి హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో తెలంగాణ స్పైస్ కిచెన్‌ను నడిపిస్తున్నారు. కుమార్తె అన్విత బి.టెక్ పూర్తి చేశారు.

## మాల్యాల జెడ్‌పిటిసిగా శ్రీ కొండపల్కల రామ్మోహన్ రావు



మాల్యాల జెడ్‌పిటిసిగా శ్రీ కొండపల్కల రామ్మోహన్ రావు ఎన్నికయ్యారు. మాల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన శ్రీ రామ్మోహన్ రావు నవంబర్ 7, 1964లో స్వర్గీయ కొండపల్కల రంగారావు–ప్రమీల దంపతులకు ద్వితీయ సంతానంగా జన్మించారు. వీరు పదవ తరగతి వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొడిమ్యాలలో పూర్తి చేశారు. ఇంటర్ హైదరాబాద్‌లోని కోఠి చైతన్య జూనియర్ కళాశాలలో పూర్తి చేశారు. 1986లో గండిపేట్‌లోని చైతన్య భారతి ఇనిస్టిట్యూట్‌లో సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. తదనంతరం దుబాయి వెళ్ళి సివిల్ ఇంజనీర్‌గా స్థిరపడ్డారు. దుబాయ్‌లో పనిచేస్తున్న జగిత్యాల ప్రాంత కార్మికుల సంక్షేమం కొరకు అనేక రకాలుగా సహకారాలందించేవారు. అక్కడ మరణించిన కార్మికుల మృతదేహాల ప్రక్రియ పూర్తి చేసి ఇండియాకు పంపించేవారు. వీరు దుబాయిలో పని చేస్తు పోతారం గ్రామంలో వారి తండ్రి స్వర్గీయ రంగారావు పేరుమీద బస్‌స్టాండ్, వాటర్ ప్లాంట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొరకు 13 గుంటల ఆటస్థలం, అదనపు తరగతి గదులు, పాఠశాలకు ఫర్నిచర్, పోతారం గ్రామంలోని వివిధ కుల సంఘాల కొరకు స్థలం తమ స్వంత ఖర్చులతో సమకూర్చారు. శ్రీ రామ్మోహన్ రావు తండ్రి స్వర్గీయ రంగారావు 35 ఏళ్ళు పోతారం గ్రామ సర్పంచ్‌గా పని చేశారు. పోతారం సహకార సంఘ అధ్యక్షులుగా పని చేశారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు దేవస్థానం చైర్మెన్‌గా కూడా పనిచేశారు. శ్రీ రామ్మోహన్‌రావు మామ స్వర్గీయ దోనకంటి రాజగోపాల్ రావు గతంలో మేడిపల్లి జెడ్‌పిటిసిగా పని చేశారు. శ్రీ రామ్మోహన్ రావు సతీమణి శ్రీమతి గోదాదేవి.

ఈ దంపతుల ఇద్దరు సంతానంలో శ్రీ వినయ్ బి.టెక్ పూర్తి చేసి కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నారు. అమ్మాయి ఆముక్త మాల్యద ఎంబిబిఎస్ చేశారు. అల్లుడు డా॥ దీరజ్ ఫల్మనాలజిస్ట్‌గా జగిత్యాలలో జానకీ చెస్ట్ హాస్పిటల్ నడిపిస్తున్నారు. ●

**గమనిక:** మాకు అందిన జెడ్పిటిసి సభ్యుల వివరాలను ఈ సంచికలో ప్రచురించడం జరిగింది. ఈ సంచికలో ప్రచురింపబడని వెలమ సామాజిక వర్గానికి చెందిన జెడ్పిటిసి సభ్యుల, మండల పరిషత్ అధ్యక్షుల బయోడెటా వివరాలను 'ఐవా' ఈ–మెయిల్‌కు గాని, ఉత్తరం ద్వారాగాని పంపించగలరని కోరుతున్నాము. అట్టి బయోడెటా వివరాలను తరువాతి సంచికలో ప్రచురించడానికి గౌరవ సభ్యులు సహకరించగలరని మనవి.



**కాస్త పీచు తినండి...** మధుమేహులకు ఏది తినాలన్నా భయమే. ఎందుకంటే ఆయా పదార్థాల కారణంగా రక్తంలో గ్లూకోజ్ శాతం పెరగడంతో పాటు బరువూ పెరిగిపోతుంటారు. చివరకు కాస్త తియ్యగాఉండే పైనాపిల్... తినడానికి కూడా ఆలోచిస్తుంటారు. అందుకే రిట్జెర్స్ విశ్వవిద్యాలయానికి చెందిన నిపుణులు మధుమేహుల ఆహారం గురించి ఆరేళ్ళపాటు నిరంతర పరిశోధన చేసి అన్నింటికన్నా పీచు ఎక్కువగా ఉండే పదార్థాలు ఎంత తింటే అంత మంచిదని తేల్చారు. అంటే ముడి గోధుమలు, ఓట్స్, కొర్రలు, అరికెలు, సజ్జలు, ఆకుకూరలూ, అవకాడో, స్ట్రాబెర్రీ, పైనాపిల్ వంటి పండ్లూ ఎక్కువగా తినాలని చెబుతున్నారు. వీటి కారణంగా పొట్టలో బ్యాక్టీరియా శాతం పెరిగి, రక్తంలో చక్కెర శాతం పెరగకుండా చేస్తుందని చెబుతున్నారు. – అంతర్జాలం నుండి...

# పేరాల గోపాల్‌రావు ఆత్మీయ సత్కారం



కరీంనగర్ జిల్లా పరిషత్ వైస్ ఛైర్మెన్‌గా ఎన్నుకోబడిన శ్రీ పేరాల గోపాల్ రావును అభిమాన బంధువులు ఇటీవల ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం, ఎన్నంపల్లి గ్రామానికి చెందిన శ్రీ పేరాల గోపాల్‌రావు ఒక పార్టీ కార్యకర్తగా రాజకీయంలో అడుగిడి నిబద్ధతతో పనిచేస్తూ తన స్వగ్రామంలోనే కాకుండా మండలంలో కూడా ప్రజాభిమానాన్ని చూరగొన్నారు. ఇటీవల జరిగిన పరిషత్ ఎన్నికలలో సైదాపూర్ నుండి జెడ్పిటిసిగా ఎన్నుకోబడి ఇతర సామాజికవర్గం వారినుండి ఎంతో పోటీ, ఒత్తిడి ఉన్నా వాటికి తట్టుకొని తనకున్న మంచితనంతో జిల్లా పరిషత్ వైస్ ఛైర్మెన్‌గా ఎన్నుకోబడినారు.

కరీంనగర్ ప్రగతినగర్‌లోని వారి నివాసంలో కరీంనగర్ జిల్లా పద్మనాయక వెలమ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ బోయినిపల్లి ప్రవీణ్ రావు, సంఘ మాజీ కార్యవర్గసభ్యులు, బెజ్జంకి మండలం తోటపెల్లి సర్పంచ్ శ్రీ బోయినిపల్లి నర్సింగా రావు, శ్రీ జువ్వాడి అమరేందర్ రావు, శ్రీ నిమ్మనేని భీంరావు, శ్రీ బోయినిపల్లి యాదగిరి రావు తదితరులు పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. వారు ముందుముందు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని అభిలాషించారు. •

# జగిత్యాల వెలమ సంఘ ఆధ్వర్యంలో ఉపకార వేతనాల పంపిణీ




స్థానిక వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో పద్మనాయక కళ్యాణ మండపంలో పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే శ్రీ మకునూరు సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నిరుపేద విద్యార్థులతోపాటు ఇతర కులాలకు స్కాలర్‌షిప్ ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. ఈ విద్యార్థులు ఎలాంటి రిజర్వేషన్స్ లేకున్నా ఎంబిబిఎస్, బి.టెక్‌లాంటి సీట్లు సాధించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఐవా ద్వారా 18 మందికి 1 లక్షా 58 వేలు, వెలమ సంక్షేమ మండలి ద్వారా 101 మందికిగాను 3లక్షల 53 వేల రూపాయలు దాతల ద్వారా ఐదుగురికి 30 వేల రూపాయలు, ఇతర కులాలకు ఐదుగురికి 15 వేలు మొత్తం 129 మందికి 5 లక్షల 56 వేల ఉపకార వేతనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతనంగాఎన్నికైన సర్పంచ్‌లకు సన్మానం చేశారు.

ఇందులో శ్రీమతి దామెర మాలతి, శ్రీ కొండపల్కల వెంకటేశ్వర్ రావు, శ్రీ మెన్నేని చంద్రప్రకాశ్ రావు, శ్రీ చిట్నేని రవికుమార్ రావు, శ్రీ వంగపల్లి వేణుమాధవ రావులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథితోపాటు అధ్యక్షులు శ్రీ వోద్దినేని పురుషోత్తం రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బోయినిపల్లి ఆనంద్ రావు, ఐవా కార్యనిర్వాహ కార్యదర్శి శ్రీ ఎన్. వెంకటేశ్వర్ రావు, స్థానిక సంఘ కార్యవర్గం పాల్గొన్నది. •

# స్టడీ స్కిల్స్ అండ్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్ పై ప్రత్యేక పుస్తకం

– డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు




**స్టడీ స్కిల్స్ & పర్సనాలిటీ డెవలప్‌మెంట్**

ప్రాజెక్ట్ హ్యాపీ లెర్నింగ్ సిరీస్

**రచయిత:**
డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు

**వెల :** 250/-

అటు చదువులో, ఇటు జీవితంలో విజయం సాధించాలని ప్రతీ విద్యార్థి తాపత్రాయ పడతాడు. అందుకోసం విద్యార్థులు నిరంతరం శ్రమిస్తుంటారు. అయితే కొందరు మాత్రమే ఆశించిన స్థాయిలో చదువులో రాణించి, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతుంటారు. అయితే చాలా మంది విద్యార్థులు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పరమైన సమస్యలతో సతమత మవుతుంటారు. ఎంతో కష్టపడి చదివినప్పటికీ వారి వారి శక్తి సామర్థ్యాలకు తగ్గట్లుగా విజయాలను అందుకోలేక పోతుంటారు. స్టడీ స్కిల్స్ మొదలు పర్సనాలిటీ డెవలప్‌మెంట్ వరకు అనేక అంశాలు చదువులో ఫలితాలను ప్రభావితం చేస్తాయి.

ఈ అంశాన్ని గుర్తించిన డాక్టర్ రావూస్ ఫౌండేషన్ విద్యార్థులకు వాటన్నింటిపై సరైన అవగాహన కల్పించడం కోసం “స్టడీ స్కిల్స్ అండ్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్” అనే పుస్తకాన్ని రూపొందించింది. ఈ పుస్తకాన్ని డాక్టర్ రావూస్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ దేశినేని వెంకటేశ్వర్ రావు రచించారు.

విద్యార్థులు చదువులో మంచి విజయాలు సాధించాలంటే స్టడీ స్కిల్స్ పై మంచి పట్టు సాధించాలి. సైకాలజిస్టులు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత ఎలా పెంచుకోవాలనే అంశంపై అనేక విషయాలు కనిపెట్టారు. అటువంటి అనేక విషయాలను ఈ పుస్తకంలో చర్చించటం జరిగింది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెంచుకునే వివిధ పద్ధతుల గురించి తెలుసుకొని వాటిని ఆయా సబ్జెక్టులు చదివేటప్పుడు ఆచరణలో పెట్టటం వల్ల విద్యార్థులు చదువులో మంచి విజయాలు సాధించగలరు. వాయిదా మనస్తత్వాన్ని వదిలించుకోవటం, సమయాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవటం కోసం శాస్త్రీయమైన పద్ధతులు సూచించారు. ఏ రకంగా చదివితే అవగాహనా, ఆలోచన సామర్థ్యాలు పెంచుకోవచ్చునేది తెలియజేశారు. అదే విధంగా నోట్స్ తయారు చేసేటప్పుడు ఎలాంటి పద్ధతి అనుసరిస్తే మెదడు బాగా ఆక్టివ్‌గా పనిచేస్తుందనేది సూచించారు.

విద్యార్థి జీవితంలో సరైన మోటివేషన్ మరియు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ డెవలప్ చేసుకోవడం కూడా చాలా అవసరం. ఇందుకోసం ప్రతి రోజు అనుసరించాల్సిన వ్యూహాల గురించి సైకాలజిస్టులు సూచించిన అంశాలను వివరంగా చర్చించారు. ఈ విషయాలకు తోడుగా వివిధ భావోద్వేగాలు ఎలా నియంత్రించుకోవాలనేది చర్చించారు. ప్రత్యేకించి కోపం, ఆందోళన, బాధ వంటి ప్రతికూల భావోద్వేగాలు శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. అందుకే వీటిని ఎలా నియంత్రించుకోవాలనేది చాలా ముఖ్యమైనది. సైకాలజిస్టులు ఇందుకోసం పలు టెక్నిక్స్ కనిపెట్టారు. వాటిని చాలా సులువైన పద్ధతిలో ఈ పుస్తకంలో చర్చించారు.


డాక్టర్ రావూస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి ఈ అంశాలపై శిక్షణ కూడా ఇస్తామని డాక్టర్ రావూస్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ దేశినేని వెంకటేశ్వర్ రావు తెలిపారు.

డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు ‘స్మార్ట్ మైండ్స్’ పేరుతో హైదరాబాద్‌లో కౌన్సిలింగ్ మరియు ట్రైనింగ్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. పర్సనాలిటీ డెవలప్‌మెంట్, స్టడీ స్కిల్స్, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మ విశ్వాసం పెంచుకోవటం, టైం మేనేజ్‌మెంట్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ ఇంటర్వ్యూ స్కిల్స్‌తోపాటు అన్ని రకాల సైకాలజికల్ సమస్యల పరిష్కారం కోసం 9912380754 ఫోన్‌నెంబర్‌పై సంప్రదించవచ్చు.

ఎంసెట్, ఐఐటి, నీట్, సివిల్స్, గ్రూప్స్, బ్యాంకింగ్, రైల్వే తదితర పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే వెలమకమ్యూనిటీ విద్యార్థులకు ‘ఉచిత కన్సల్టేషన్’ అందిస్తున్నారు.

### జెబి గ్రూపు విద్యాసంస్థల అధినేత ...

# స్వర్గీయ జోగినిపల్లి భాస్కర్ రావు వర్ధంతి



**తనకంటు ఒక ప్రత్యేకత ఉండాలని కోరుకునే వ్యక్తి స్వర్గీయ జోగినిపల్లి భాస్కర్ రావు. ప్రస్తుత రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రుద్రవరం గ్రామంలో 1940 జూన్ 12న జన్మించిన వీరు నాటి ఏపి రేస్ హార్సెస్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేశారు. ప్రతిష్టాత్మక వైద్య, ఇంజనీరింగ్ కళాశాలలను స్థాపించి జెబి గ్రూపు విద్యాసంస్థల అధినేతగా జంట నగరానికి సుపరిచితులు. సాదాసీదా న్యాయవాదిగా కెరీర్‌ను ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగారు. ఆన్‌కమ్ టాక్స్ కన్సల్టెంట్‌గా పనిచేశారు. రియల్ ఎస్టేట్ రంగంలోను రియల్‌హీరో అనిపించుకొన్నారు. వీరు నిర్మించిన భాస్కర ప్యాలెస్ ఒక అద్భుత నిర్మాణం. ఏ రంగంలో కాలిడినా వెనక్కి చూడలేదు. విజేతగా నిలిచారు. విలక్షణ వ్యక్తిత్వం, పట్టుదల, ముందుచూపు భాస్కరుని ప్రత్యేకతలు. వీరి 5వ వర్ధంతి సందర్భంగా వీరి జీవన ప్రస్థానంపై సంక్షిప్త పరిచయం మీ కోసం...**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రవరం గ్రామంలో 1940 జూన్ 12 స్వర్గీయ జోగినపల్లి నర్సింగ రావు, మంగమ్మ దంపతులకు జన్మించారు. స్వర్గీయ జోగినిపల్లి భాస్కర్ రావు సిరిసిల్లలో చదువయ్యాక పియూసి కోసం 1957లో హైదరాబాద్‌కు మకాం మార్చారు. చాదర్ ఘాట్ హైస్కూల్‌లో చేరారు. ఆ తర్వాత నిజాం కళాశాలలో తిక్కవరపు సుబ్బిరామిరెడ్డితో కలిసి చదువుకున్నారు. వీరిద్దరి మధ్య 5 దశాబ్దాల స్నేహబంధం ఉంది. డా॥ సి. నారాయణ రెడ్డి స్వర్గీయ భాస్కర్ రావుకు గురువు. సినారె ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక ఆంధ్ర అభ్యుదయ వేడుకలు జరిగేవి. ఈ వేడుకలలో నాటి ముఖ్యమంత్రి స్వర్గీయ నీలం సంజీవ రెడ్డి, ఉపముఖ్యమంత్రి స్వర్గీయ జోగిని పల్లి వెంకట నర్సింగ రావు లాంటి పెద్దలు పాల్గొనేవారు. ఆ రోజుల్లోనే సాయం కళాశాలలో స్వర్గీయ భాస్కర్ రావు లా పూర్తి చేశారు. న్యాయవాద వృత్తిని ప్రారంభించి నప్పటికి ఇన్‌కమ్ టాక్స్ కన్సల్టెంట్‌గా ఉన్నత శిఖరాలకు చేరారు. దాదాపు రెండున్న దశాబ్దాల పాటు ఆ రంగంలోనే ఉన్నారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ ప్రాంతీయ సలహాదారుగా, ఏపి ఇన్‌కమ్ టాక్స్ బార్ అసోసియేషన్ కార్యదర్శిగా స్వర్గీయ భాస్కర్ రావు సేవలందించారు.

**రియల్ ఎస్టేట్ రంగంలోకి..** 1973 నాటికే స్వర్గీయ భాస్కర్ రావు రియల్ ఎస్టేట్ రంగంలోకి ప్రవేశించారు. మాతృశ్రీ, మహతి, వెంకటరమణ అపార్ట్‌మెంట్లను నిర్మించారు. జె.బి. అపార్ట్‌మెంట్స్ పేరుతో హైదరాబాద్‌లో మొట్టమొదటిసారి పూర్తిస్థాయి ఏ.సి. అపార్ట్‌మెంట్ నిర్మించారు. నాటి రోజుల్లో హైదరాబాద్‌లో ఫైవ్‌స్టార్ హోటళ్ళు లేవని గుర్తించిన స్వర్గీయ భాస్కర్ రావు ఆసియాలోనే అతి పెద్ద రివాల్వింగ్ రెస్టారెంట్ భాస్కర ప్యాలెస్‌ను నిర్మించడం విశేషం. దేశ విదేశాల సందర్శకులను ఈ ప్యాలెస్ ఎంతగానో ఆకర్షించిందన్నది నిర్వివాదాంశం. ఈ ప్యాలెస్‌ను కొన్ని కారణాల వల్ల కేర్ ఆసుపత్రికి ఇచ్చారు. తిరిగి ప్రజలకు ఈ ప్యాలెస్‌ను అందుబాటులోకి తేగలమన్న ధీమాను ఒకానొక





సందర్భంలో స్వర్గీయ భాస్కర్ రావు వ్యక్తం చేశారు కూడా.

**విద్యాసంస్థల వైపు అడుగు..** ఏ రంగంలో ప్రవేశించినా లక్ష్యాన్ని చేరుకోవాలనే తపన కల్గిన వ్యక్తి స్వర్గీయ భాస్కర్ రావు కెజి నుండి పిజి వరకు పిల్లలకు తమకు ఇష్టమైన కోర్సులను చదువుకోవడానికి వీలుగా రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో 106 ఎకరాల విస్తీర్ణంలో జెబి విద్యా సంస్థలను ప్రారంభించారు. 1998లో ఈ క్యాంపస్ ప్రారంభమైనది. ఇంజనీరింగ్, ఫార్మసీ, లా, నర్సింగ్, ఆర్కిటెక్చర్, హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలలు, ఒక జూనియర్ కళాశాల కట్టించారు. క్యాంపస్‌లో హైస్కూలు కూడా ఉండేది. స్థలాభావం వల్ల దీన్ని వేరొక చోటికి తరలించారు.

మొయినాబాద్‌లోనే భాస్కర జనరల్ ఆసుపత్రిని నిర్మించి ప్రజలకు ఉచిత వైద్య సేవలందించారు. ఈ ఆసుపత్రి నిర్మాణం వల్ల 3 లక్షల మంది ప్రజలకు వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ ఆసుపత్రికి అనుబంధంగా భాస్కర మెడికల్ కళాశాలను స్థాపించారు. భాస్కర డెంటల్ కళాశాలను కూడా స్థాపించారు.

తిరుపతి వెంకన్న భక్తునిగా తానెంత పైకెదిగినా అంతా ఏడుకొండల వాడి దయే అని వినమ్రంగా చెప్పేవారు. స్వర్గీయ జోగినిపల్లి భాస్కర్ రావుకు చిన్ననాటి నుండే ఏడుకొండల వెంకన్న అంటే ఎంతో ఇష్టమని వారు తరచు చెబుతుండేవారు. ప్రతి ఏడాది డిసెంబర్ 31 నూతన సంవత్సరారంభం జనవరి 1న తిరుమల వెంకన్న సన్నిధిలోనే గడిపేవారు. తిరుమలలో భక్తుల కోసం భాస్కర గెస్ట్ హౌస్ నిర్మించడంతో పాటు తిరుపతి లోను జెబి విద్యాసంస్థలను స్థాపించారు. యాదాద్రి ఆలయం ప్రాంగణంలో భాస్కర భవన్‌ను నిర్మించారు.

స్వర్గీయ జోగినిపల్లి భాస్కర్ రావు 5వ వర్ధంతి సందర్భంగా వారి మనవలు, మనుమరాళ్ళు జెబి విద్యా సంస్థల సిబ్బంది కూడా ఈ వర్ధంతిలో ఘన నివాళులర్పించారు. స్వర్గీయ జోగినిపల్లి భాస్కర్ రావు సతీమణి శ్రీమతి వసుమతి దేవి శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి భక్తురాలు. ఆధ్యాత్మిక జీవితాన్ని గడుపుతున్న వీరు ఆదర్శప్రాయులు. వీరి ఆధ్వర్యంలో ఈ 5వ వర్ధంతి సమావేశం జరిగింది.

**జెబిఆర్‌తో బంధం:** స్వర్గీయ జోగినిపల్లి భాస్కర్‌రావు తన బావమరిది శ్రీ సిహెచ్ కృష్ణారావుతో తనకు పరిచయం జరిగిందని ఆ పరిచయమే తనకు స్వర్గీయ జోగినిపల్లి భాస్కర్ రావు మధ్య విడదీయరాని అనుబంధంగా మారిందని 'ఐవా' మాజీ ఉపాధ్యక్షులు శ్రీ సంకినేని జగన్ మోహన్ రావు వెలమ వైజయంతికి తెలిపారు. స్వర్గీయ భాస్కర్ రావు మొదట మాతృశ్రీ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ స్థాపించారని, వారికి సినీరంగంపై కూడా ఆసక్తి ఉండేదని శ్రీ జగన్‌మోహన్ రావు తెలిపారు. నగరంలో సినిమా హాళ్ళు అంతంత మాత్రంగా ఉన్న కాలంలో వెంకట రమణ, పద్మావతి థియేటర్లను నిర్మించారన్నారు. వారి ఆత్మకు శాంతి కలుగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉంది. పెద్ద కుమారుడు శ్రీ జోగినిపల్లి కృష్ణారావు జెబి ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీగా ఉన్నారు. చిన్న కుమారుడు శ్రీ జె. వంశీధర్ రావు మెడికల్ కాలేజీ సెక్రటరీగా ఉన్నారు. కూతురు శ్రీమతి బొంగు దీపిక భాస్కర మెడికల్ కళాశాల అడ్వైజర్‌గా ఉన్నారు. స్వర్గీయ భాస్కర్ రావు కోడళ్ళు శ్రీమతి సునిత, శ్రీమతి గాయత్రిలు. అల్లుడు శ్రీ బొంగు రామ్మోహన్ రావు.

ఈ వర్ధంతి కార్యక్రమంలో 'ఐవా' మాజీ అధ్యక్షులు శ్రీ బెల్లంకొండ నర్సింగ రావు, మాజీ ఉపాధ్యక్షులు శ్రీ సంకినేని జగన్‌మోహన్ రావు, శ్రీ వేదకుమార్, నాటి ఏపి వెలమ సంఘ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ బొంగు సంజీవ రావులతో పాటు జెబి విద్యా సంస్థల విద్యార్థులు స్వర్గీయ జోగినిపల్లి భాస్కర్ రావుకు నివాళులర్పించారు.

స్వర్గీయ జోగినిపల్లి భాస్కర్‌రావు వర్ధంతి సందర్భంగా 'ఐవా' వారికి ఘన నివాళులర్పించింది. •




### ఆహ్లాదకర వాతావరణం - ప్రకృతి రమణీయతల మధ్య...

# గాయత్రి గోకులం - సర్వ దేవతల నిలయం

**నగర జీవితానికి అలవాటు పడ్డాక, పచ్చటి పల్లెసీమలు, ప్రకృతి రమణీయత, మన సంస్కృతీ సాంప్రదాయాలకు దూరమవుతున్నాము. భారతీయ మూలాలను ఎప్పటికీ మరువకూడదు. నేటి యాంత్రిక జీవన విధానంలో ఉరుకులు, పరుగులే తప్ప తృప్తి, సంతృప్తి ఎక్కడా కనిపించదు. అయితే ప్రకృతినే గురువుగా ఆరాధించే యువ ఆడియో విజువల్ ఇంజనీర్ శ్రీ కడారి ఉజ్వల్ గోమాతలో సర్వదేవతలని సందర్శించవచ్చని, గో సంరక్షణ దిశగా అడుగులు వేసి జీవితంలో సంతృప్తి చెందుతున్నారు. వృత్తిరీత్యా ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఆడియో విజువల్ ఇంజనీర్‌గా స్థిరపడి లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నా, జీవితంలో ఏదో వెలితిగా ఉందని భావించారు. సంతోషం ఎలా వస్తుందనే దిశగా ఆలోచించారు. భావితరాలకు స్ఫూర్తిగా నిలువాలనుకొన్నారు. ఆలోచన వచ్చిందే తడవుగా మెదక్ జిల్లా తూప్రాన్‌లో గాయత్రి గోకులాన్ని ప్రారంభించారు. ఒకే ఒక్క ఆవుతో ప్రారంభమైన ఈ గోకులంలో నేడు ఏడు దేశవాలి రకాల గోవులు 50కి పైబడే ఉండటం విశేషం. శ్రీ కడారి ఉజ్వల్ జీవన గమనంపై ప్రత్యేక కథనం మీకోసం...**

ప్రస్తుత జగిత్యాల జిల్లా కోరుట్ల మండల పరిధిలోని జోగినిపల్లి గ్రామానికి చెందిన శ్రీ కడారి వెంకటరావు, శ్రీమతి శ్రీవాణి దంపతులకు జన్మించిన శ్రీ కడారి ఉజ్వల్ తన ప్రాథమిక విద్యాభ్యాసాన్ని దోమల్‌గూడలోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్‌లో పూర్తి చేశారు. తర్వాత నిజామాబాద్‌లోని విజయ రూరల్ ఇంజనీరింగ్ కళాశాల నుండి కంప్యూటర్ సైన్స్‌లో పట్టాపుచ్చుకొన్నారు. ఏడాదిన్నరపాటు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసి డి.జె. వృత్తిని స్వీకరించారు.

2009లో ఆస్ట్రేలియా వెళ్ళిన శ్రీ కడారి ఉజ్వల్ సిడ్నీలో ఆడియో విజువల్ ఇంజనీర్‌గా స్థిరపడ్డారు. జీవితంలో ఏదో వెలితి కనపడింది. తృప్తిలేని జీవితం వ్యర్థమనుకున్నారు. పురిటిగడ్డపై మమకారం, జీవిత భాగస్వామి శ్రీమతి మమత సహకారంతో ఏదో చేయాలన్న తపన వారిలో బలంగా నాటుకుంది. ఒక రోజు శ్రీ కడారి వెంకట్ రావు దంపతులు దేవలయానికి వెళితే తల్లి చనిపోయిన లేగదూడ కన్పించింది. దానిపేరు గాయత్రి. అయ్యవారు ఈ లేగదూడను తీసుకెళ్ళి సాకమన్నారట. అంతే ఆ దూడను తమ వెంట తెచ్చుకొన్నారు. ఆ లేగదూడ గాయత్రి పేరిట మెదక్‌జిల్లా తుఫ్రాన్‌లో గాయత్రి గోకులాన్ని ప్రారంభించారు. నగరానికి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న గాయత్రి గోకులాన్ని ఆరు ఎకరాల విస్తీర్ణంలో



ప్రారంభించారు. ఇందులో నాలుగు ఎకరాలను పచ్చగడ్డి పెంచడానికి కేటాయించారు. ఎకరన్నర స్థలంలో ఒకే ఒక్క గోవుతో గోకులాన్ని ప్రారంభించిన శ్రీ కడారి ఉజ్వల్ నేడు 50 ఆవులతో ఈ గోకులాన్ని నడుపుతున్నారు. ఈ గోవుల సంరక్షణ, పోషణ బాధ్యతలు చూసుకునేందుకు ప్రకృతి వ్యవసాయం చేసే 4 రైతు కుటుంబాలను దత్తత తీసుకొన్నారు. గో ఉత్పత్తులను సైతం తయారుచేస్తున్నారు.

ప్రతి ఏడాది ఆస్ట్రేలియా నుండి రెండు మూడు మార్లు గాయత్రి గోకులానికివచ్చే శ్రీ ఉజ్వల్ దంపతులు గోమాత సేవలో తరిస్తున్నారు. ప్రస్తుతం వీరి గోకులంలో రాజస్థాన్, హర్యానా ప్రాంతానికి చెందిన రాతి జాతి ఆవులు, ఒంగోలు జాతి, గిరి జాతి, పుంగనూరు, రాజస్థాన్‌కు చెందిన కాంక్రేజ్ జాతి. షాషివాల్ బ్రీడ్, గుజరాత్, రాజస్థాన్‌లకు చెందిన కాబ్రా జాతికి చెందిన గోవులను పెంచి పోషిస్తూ ఆనందమయ జీవితాన్ని ఆస్వాదిస్తున్నారు.



*ఒక రోజు శ్రీ కడారి వెంకట్ రావు దంపతులు దేవలయానికి వెళితే తల్లి చనిపోయిన లేగదూడ కన్పించింది. దానిపేరు గాయత్రి. అయ్యవారు ఈ లేగదూడను తీసుకెళ్ళిసాకమన్నారట. అంతే ఆ దూడను తమ వెంట తెచ్చుకొన్నారు. ఆ లేగదూడ గాయత్రి పేరిట మెదక్‌జిల్లా తుప్రాన్‌లో గాయత్రి గోకులాన్ని ప్రారంభించారు. ప్రపంచంలో గ్లోబలైజేషన్ దిశగా పరుగులు పెడుతు, ఆధునిక పరిజ్ఞానంతో ముందడుగు వేస్తున్నప్పటికి సాంకేతిక పరిజ్ఞానం ఫేల్ అవ్వచ్చేమో గాని సంస్కృతి, సంప్రదాయాలు ఫేలయ్యే ప్రసక్తి లేదని ఖరాఖండిగా చెప్పారు శ్రీ కడారి ఉజ్వల్.*

ఈ గోకులం నిత్యం సిసి కెమెరాల నిఘాలో ఉండటం విశేషం. 4 ఎకరాల విస్తీర్ణంలో పచ్చి గడ్డి, మొక్కజొన్న, ఆర్గానిక్ కూరగాయలు పండిస్తూ ఆయుర్వేద మొక్కలు పెంచుతున్నారు. గో సంతతిని పెంచేందుకు అవసరమైన వసతులు ఈ గోకులంలో ఉన్నాయి. పశువులు ఎప్పటికి సంచరించడమే శుభప్రదమంటారు శ్రీ కడారి ఉజ్వల్. పరిశుభ్రమైన తాగునీరు, పౌష్టికాహారం గోవులకు అందిస్తున్నారు.

గోవులకు ఎండుగడ్డితో పాటు పచ్చి గడ్డి ఇస్తుంటారు. పశువుల దాణాను కూడా శ్రీ కడారి ఉజ్వల్ పర్యవేక్షణలో గోకులంలోనే తయారు చేస్తున్నారు. ఈ దాణా మిశ్రమంలో మక్కరవ్వ, పల్లిచెక్క, శనిగపొట్టు, తౌడు, సోడా ఉప్పు, సేంద్రియ లవణాలతో కూడిన సమతుల మిశ్రమాన్ని దాణాగా తయారు చేస్తున్నారు. గోమూత్రంతో ధనజీవామృతం, కణజీవామృతాలను తయారు చేయడమే కాకుండా ఆయుర్వేద ఉత్పత్తులను సైతం ఈ గోకులంలో తయారు చేయడం విశేషం. ఈ గోకులంలో గో సంరక్షణ కోసం 8 మంది సిబ్బంది ఉన్నారు.

**మమతానురాగం:** తన సహధర్మచారిణి శ్రీమతి మమత సహకారం జీవితంలో మరువలేనిదని శ్రీ కడారి ఉజ్వల్ తెలిపారు. రైతు కుటుంబం నుండి వచ్చిన మేము ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఉన్న తమ నివాసంలోనే ఆర్గానిక్ కూరగాయలను తమ ఇంటిలోనే పండించుకుంటున్నామన్నారు. ఆస్ట్రేలియాలో సహజంగా బురద నేలలుంటాయన్నారు. అయితే కంపోస్ట్ తెచ్చుకొని ఆర్గానిక్ కూరగాయలను పండిస్తున్నామని తెలిపారు. కూరగాయల సాగు పనులు తన సతీమణి శ్రీమతి మమత చూసుకొంటుందన్నారు. తనకు ఒక కుమార్తె చి. సనాతన ఉందని శ్రీ ఉజ్వల్ తెలిపారు.

ప్రపంచంలో గ్లోబలైజేషన్ దిశగా పరుగులు పెడుతు, ఆధునిక పరిజ్ఞానంతో ముందడుగు వేస్తున్నప్పటికి సాంకేతిక పరిజ్ఞానం ఫేల్ అవ్వచ్చేమో గాని సంస్కృతి,సంప్రదాయాలు ఫేల్ అయ్యే ప్రసక్తి లేదని ఖరాఖండిగా చెప్పారు శ్రీ కడారి ఉజ్వల్.

భవితరాలకు శ్రీ కడారి ఉజ్వల్ నూతన స్ఫూర్తినిస్తున్నారు.

*గోమాతను పూజించు...*

*గోమాతను రక్షించు...* ●




# హార్ధిక శుభాకాంక్షలు





సూర్యాపేట జిల్లా టిఆర్ఎస్ జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్‌గా గెలిచిన
**శ్రీమతి గుజ్జ దీపిక యుగంధర్ రావు గారికి** హార్ధిక శుభాకాంక్షలు.
సూర్యాపేట జిల్లా మొట్టమొదటి జెడ్‌పి ఛైర్ పర్సన్‌గా
బాధ్యతలు స్వీకరించిన మీరు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్ గారి
ఆశయసాధనతో పాటు, జిల్లా ప్రజలకు నిరంతరం
అందుబాటులో ఉండి జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమానికై
ఎల్లప్పుడు తోడ్పాటునందిస్తారని ఆశిస్తూ...
కృతజ్ఞతాభివందనాలతో...
మీ -



**- గోన శ్రీలత**
కార్యవర్గ సభ్యులు, ఐవా


శుభాభినందనలు
టిఆర్ఎస్ అభ్యర్థిగా
జగిత్యాల జిల్లా పరిషత్ వైస్ ఛైర్మెన్‌గా ఎన్నికైన
శ్రీ వొద్దినేని హరిచరణ్ రావు గారికి
మా హార్ధిక శుభాభినందనలు. మున్ముందు
మరిన్ని పదవులను అలంకరించి సమాజ సేవలో
తరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...
మీ శ్రేయోభిలాషులు...
శ్రీ వొద్దినేని హరిచరణ్ రావు గారు
జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ - జగిత్యాల జిల్లా
మెన్నేని రవీందర్ రావు కొండాపూర్
మెన్నేని చంద్రప్రకాశ్ రావు కొండాపూర్
మెన్నేని కిరణ్ రావు కొండాపూర్
మెన్నేని శ్రీధర్ రావు కొండాపూర్
మం॥ మేడిపెల్లి, జిల్లా జగిత్యాల్



స్వర్గీయ పూస్కూరు బుచ్చయ్యగారి ఆశీస్సులతో...



**శ్రీమతి పూస్కూరు పద్మజ జితేందర్ రావు**
జెడ్‌పిటిసి - ధర్మారం మండలం
పెద్దపెల్లి జిల్లా



**శ్రీమతి పూస్కూరు శిల్ప శ్రీనివాస్ రావు**
జెడ్‌పిటిసి - హాజీపూర్ మండలం
మంచిర్యాల జిల్లా




**శ్రీ కొసుగంటి రాజేందర్ రావు**
జెడ్‌పిటిసి - పెగడపల్లి మండలం
జగిత్యాల జిల్లా

## ఇటీవల జరిగిన మండల ప్రాదేశిక ఎన్నికలలో విజయకేతనాన్ని ఎగురవేసిన మా కుటుంబ సభ్యులకు మా హృదయ పూర్వక హార్ధిక శుభాభినందనలు...

**పూస్కూరు కుటుంబ సభ్యులు...**
ధర్మారం, బొమ్మరెడ్డిపల్లి, హాజీపూర్



**పూస్కూరు శ్రీకాంత్ రావు**
ప్రధాన కార్యదర్శి, ఐవా


హార్ధిక శుభాకాంక్షలు
టిఆర్ఎస్ పార్టీ కోసం అహర్నిషలు శ్రమించే శ్రామికుడు
సౌమ్యుడు, సహనశీలి... నిరాడంబరుడు, అలుపెరుగని ఉద్యమకారుడు...
పార్టీ ఆవిర్భావం నుంచి అధినేత కేసీఆర్ వెన్నంటి ఉన్న యువనాయకులు...
ఎటువంటి సమస్యనైనా తన చిరునవ్వుతో పరిష్కరించగల సమర్ధుడు...
గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆశీస్సులతో
శాసన మండలి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికై... ప్రమాణ స్వీకారం చేసిన
శ్రీ కూర్మయ్యగారి నవీన్ కుమార్ అన్నగారికి
మా హార్ధిక శుభాకాంక్షలు. మున్ముందు మరిన్ని పదవులను
అలంకరించి సమాజ సేవలో తరించాలని
మనస్పూర్తిగా కోరుకుంటూ...
జై తెలంగాణ
మీ శ్రేయోభిలాషి...
రావు కార్తీక్ రావు
వార్డు మెంబర్, వివేకానందనగర్ డివిజన్, గ్రేటర్ హైదరాబాద్



## డ్రాగన్ ఫ్రూట్ సాగుతో వ్యవసాయరంగంలో వినూత్న మార్పు తెచ్చిన ...

# డాక్టర్ మాధవరం శ్రీనివాస్ రావు

చదువుకున్న యువత వ్యవసాయంలో కొత్తపుంతలు తొక్కుతున్నారు. సాంప్రదాయ పాత పద్ధతులతో కాకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని కొత్త పంటల సాగుపై ఆసక్తి చూపుతున్నారు. విదేశీ పండ్ల జాతులను సైతం సాగుచేస్తూ లాభాలు గడిస్తున్నారు. ఇలాంటి కోవకు చెందిన వారే హైదరాబాద్‌లోని కూకట్‌పల్లికి చెందిన జనరల్ ఫిజిషియన్ డా॥ మాధవరం శ్రీనివాసరావు. వైద్యవృత్తిలో కొనసాగుతూనే డ్రాగన్ ఫ్రూట్ సాగుపై ఆసక్తి పెంచుకున్నారు. అందంగా, ఆకర్శణీయంగా కనిపించే ఈ పండును ఓ శుభ కార్యంలో చూసిన వీరు దాని గురించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. మొదట్లో స్థానిక వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు, శాస్త్రవేత్తలను సంప్రదిస్తే ఈ పంట సాగుకు ప్రతికూల సలహాలు, సూచనలే వచ్చాయి. అయినా పట్టువదలని విక్రమార్కుడిలా రెండేళ్ళ పాటు దేశ విదేశాల్లోని డ్రాగన్‌ఫ్రూట్ క్షేత్రాలను సందర్శించి అక్కడి రైతులు, అధికారుల సలహాలు, సూచనలు తీసుకున్నారు. వియత్నాం, కర్ణాటకలోని తుమకూరు ఉద్యాన పరిశోధన కేంద్రాల శాస్త్రవేత్తలతో చర్చించి సాగు వివరాలు, అంటుకట్టే ప్రక్రియలను నేర్చుకున్నారు. ఫిలిఫ్ఫైన్స్, థాయ్‌లాండ్, మలేషియా, వియత్నాం, తైవాన్, ఇజ్రాయిల్ వంటి దేశాల్లో గుజరాత్, మహారాష్ట్ర,





కేరళ, కర్నాటక,పశ్చిమబెంగాల్, ఆంధ్ర ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోని క్షేత్రాలనూ పరిశీలించి వారి అనుభవాలను తెలుసుకుని సాగుకుపకరించారు. వియత్నాం లోని భారత అంబాసిడర్ శ్రీ హరీష్ పర్వతనేని, తుముకూరు కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా॥ కరుణాకరణ్ ఈ పంట సాగులో ఎంతో సహకారం అందించారంటారాయన.

సంగారెడ్డికి దగ్గరలోని కొండపాక మండలం అలియాబాద్ గ్రామంలో 11.5 ఎకరాల్లో వినూత్న పద్ధతుల్లో డ్రాగన్ ఫ్రూట్ పంట సాగుచేస్తూ తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. తోటంతా ఒకేసారి కాకుండా గత రెండేళ్ళ నుంచి దఫదఫాలుగా నాటి విస్తరించాడు. సాగులో ఆయన ఆచరిస్తున్న విధానాలు, అనుభవాలను పంచుకున్నాడు.

వేసవిలో ట్యాంకర్లతో తెచ్చిన, బోర్లలో వచ్చే కొద్ది నీటిని ఒక పెద్దట్యాంకులో చేర్చి నీరందిస్తున్నారు. ఏటా రెండుసార్లు (జూన్, జనవరిలో) పశువుల ఎరువు వేసి, సూక్ష్మపోషకాల మిశ్రమాన్ని పిచికారి చేస్తున్నారు. ప్రతి రెండు మూడు నెలలకోసారి ట్రైకోడెర్మా, సూడోమోనాస్ జీవన ఎరువులు చెట్లపై పిచికారి చేస్తారు. నేలలో సారం పెరిగేందుకు వర్షాకాలంలో చెట్ల మధ్య జనుము, పచ్చిరొట్ట పైరును పెంచి నేలలో కలియదున్నుతారు. వేసవిలో అధిక ఎండ వేడికి ఆకులు పసుపు రంగుకు మారుతుంటాయి. ఈ సమస్యను అధిగమించేందుకు చెట్లపై కాల్షిసాల్ (సున్నం) పిచికారి చేస్తున్నారు. ఎటువంటి రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువులతో సాగు కొనసాగిస్తున్నారు. ఈ పంటలో చీడపీడల సమస్య చాలా తక్కువ. పండు ఈగ, మిడతల సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపడతారు. ఏటా జనవరి – ఫిబ్రవరిలో రోగం సోకి దెబ్బతిన్న, అడ్డదిడ్డంగా పెరిగిన ఆకులను కత్తిరించి వేస్తారు.

**దిగుబడి...** సియాం రెడ్ రకం నాటిన 8 నెలల్లోనే పంట వచ్చింది. పండ్లు 400–600 గ్రాముల బరువు తూగాయి. సాధారణ ఉష్ణోగ్రత వద్ద వారంపాటు పండ్లు నిలువ ఉంటాయి. 15–16 శాతం బ్రిక్స్‌తో పండ్లు తీపిగా ఉన్నాయి. మొదటి ఏడాది పంట తీసుకోకపోవడం మంచిది. ఎకరాకు రెండో ఏడాది 2 టన్నులు, మూడో ఏడాది 4 టన్నులు దిగుబడి వస్తుంది. ఆ తర్వాత నుంచి ఎకరాకు అలీస్‌వైట్ రకం 4–6 టన్నులు, పింక్ పర్పుల్ రకం 6–8 టన్నులు, సియాం రెడ్ రకం 8–10 టన్నుల మేర దిగుబడి రానున్నట్లు చెప్పారు.

**మార్కెటింగ్..** దేశవ్యాప్తంగా మంచి మార్కెట్ గిరాకీ ఉంది. ఇతర నగరాలు, రాష్ట్రాలకు పంపవచ్చు. సూపర్ మార్కెట్లకు, స్థానిక పండ్ల విక్రయదారులకు



**ఉపయోగాలు...**

ఈ పండును పెద్ద హోటళ్లలో, పెళ్లిళ్ల వంటి శుభకార్యాల్లో సలాడ్ రూపంలో వాడతారు. జ్యూస్, జామ్, జెల్లి, ఐస్‌క్రీమ్, క్యాండీ, షర్బత్‌ల తయారీలో పింక్ కండగల పండ్లను రంగుల పరిశ్రమలో వాడతారు. పింక్ కండగల పండ్లలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల క్యాన్సర్, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్, మధుమేహం వంటి సమస్యలు రాకుండా కాపాడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీనిలో అధికంగా ఉండే విట మిన్ సి, కాల్షియం దంతాలు, ఎముకల పటిష్టతకు తోడ్పడుతాయి. తెల్లగుజ్జు రకాల్లో కన్నా, ఎర్రగుజ్జు రకాల్లో అధిక పోషక విలువలుంటాయి. మామిడి పండులో కన్నా డ్రాగన్‌ఫ్రూట్‌లో మెగ్నీషియం, పొటాషియం, ఇనుము, పాస్పరస్ వంటి పోషకాలు అధికంగా, పిండి పదార్థాలు తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. నిఘారింపైన చర్మానికి కేశాల సంవృద్ధికి, మలబద్ధకం నివారణలో, రక్తంలో హిమో గ్లోబిన్ ప్లేట్‌లెట్ల సంఖ్యను పెంపొందించడంలో ఈ పండ్లు తోడ్పడతాయి.



అమ్ముకోవచ్చు. రకం, పండు సైజును బట్టి ఏ,బి,సి గ్రేడులుగా చేసి అమ్మాలి. కిలోకు గ్రేడ్-ఏ రూ 200, గ్రేడ్-బి రూ 150, గ్రేడ్-సి పండ్ల ధర రూ.100-130 దాకా ఉంటుంది. ఎకరాకు 6 టన్నుల దిగుబడి తీయగలిగితే కిలో రూ. 150 పలికినా రూ. 9లక్షల ఆదాయం గడించే వీలున్న పంట డ్రాగన్ ఫ్రూట్.

**ఆఫ్ సీజన్‌లో దిగుబడి...** సాధారణంగా మొక్కలు నాటాక రెండు, మూడు ఏళ్లలో జూన్ నుంచి అక్టోబర్ మధ్య పండ్ల దిగుబడి వస్తుంది. కానీ ఈ యువ వైద్యుడు సాగులో వినూత్న యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల ఈయన తోటలో మొక్కలు నాటిన 8 నెలలకే సియాం రెడ్ రకం పంట చేతికి వచ్చింది. నవంబర్ నుండి జనవరి మధ్య కాలంలో విద్యుత్తు దీపాల ద్వారా కాంతిని అందించి ఆఫ్ సీజన్‌లో కూడా పూత వచ్చేలా ఏర్పాటు చేశాడు. ఇలా చేయడం వల్ల 30 శాతం మేర దిగుబడి పెరగడమే కాకుండా అధిక ధర లభిస్తుంది. కిలోపండ్ల ధర సీజన్‌లో రూ.200 ఉంటే, ఆఫ్ సీజన్‌లో రూ. 300 పైగా లభిస్తుంది. ఏయే రకాలపైన ఎంత తీవ్రతతో ఎంత సమయం విద్యుత్తు వెలుగులు కొనసాగించాలనే అంశాల పైన పరిశోధనలు చేస్తున్నారు.

అద్భుత ఔషధ, పోషక విలువలున్న విదేశీ డ్రాగన్ ఫ్రూట్ సాగుతో మంచి అదాయం పొందే వీలుంది. ప్రజల్లో వీటి వినియోగంపై అవగాహన కల్పించాలి. స్థానికంగా అనుకూలమైన రకాల సాగు పై ఉద్యాన శాస్త్రవేత్తలు పరిశోధనలు చేయాలి. సాగుచేసే రైతులకు ప్రభుత్వం మొక్కలు, డ్రిప్, విద్యుత్ దీపాల ఏర్పాటుకు రాయితీలు అందించి ఈ కొత్త పంట విస్తరణకు తోడ్పాడలని డాక్టర్ శ్రీనివాస్ రావు కోరుతున్నారు. వీరు సాగుచేస్తున్న తోటను గతంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యానశాఖ కమిషనర్ శ్రీ వెంకట్రామిరెడ్డి సందర్శించారు. డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు, సాగు శిక్షణ వివరాలను ఫోన్:9704083000 / 7702220145 ద్వారా పొందవచ్చు. సాగులో ఆధునిక సాంకేతిక అంశాలు కొత్తరకాల అభివృద్ధి వంటివి డాక్టర్ మాధవరం శ్రీనివాస్ రావు చూసుకుంటే, తోటలో మిగతా సాగు పనులను తన తండ్రి శ్రీ మాధవరం ప్రసాద్‌రావు, సోదరుడు శ్రీ మాధవరం చంద్రశేఖర్ రావు మార్కెటింగ్‌ను చూసుకుంటున్నారు.

**- అన్నదాత సౌజన్యంతో...**

# ఐవా ఆధ్వర్యంలో జలగం శిరీష వర్ధంతి



1994 జూన్ 21న పరమపదించిన కెప్టెన్ జలగం రామారావు సహధర్మచారిణి స్వర్గీయ జలగం శిరీష వర్ధంతిని ఐవా ఆధ్వర్యంలో నిర్వహించి వారికి ఘన నివాళులర్పించారు. స్వర్గీయ జలగం శిరీష పేరిట ప్రతి ఏటా ప్రాంగణంలో శిరీష ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. స్వర్గీయ శ్రీమతి జలగం శిరీష వర్ధంతి కార్యక్రమంలో ఐవా ఉపాధ్యక్షులు శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు కార్యవర్గ సభ్యులు శ్రీమతి కోట్ల వీణ, శ్రీమతి పడకంటి శర్మిలలతో పాటు ఐవా కార్యాలయ సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు. •

# సాఫ్ట్‌వేర్ దిగ్గజం చెన్నమనేని రోహిత్



*ఏ కంపెనీలోనైనా హ్యూమన్ రిసోర్స్ (హెచ్ఆర్) నిర్వహణ కీలకమైనది. ఇది ఒక్కొక్క కంపెనీకి ఒక్కొక్క తీరుగా ఉంటుంది. ఇప్పటికీ ఈ విభాగంలో ఒరాకిల్, సాప్ లాంటివి ఉన్నా 'ఎండ్ టు ఎండ్' సర్వీసు ఇస్తున్నది మాత్రం డార్విన్ బాక్స్ అనే సాఫ్ట్‌వేర్ స్టార్టప్ మాత్రమే. మెకంజీ, గూగుల్ లాంటి ప్రతిష్టాత్మక సాఫ్ట్‌వేర్ సంస్థలలో దాదాపు 7 ఏళ్ళపాటు ఉన్నత హోదాలలో పని చేసిన యువ ఔత్సాహిక పారిశ్రామిక వేత్త శ్రీ రోహిత్ చెన్నమనేని స్వతహాగా ఓ సాఫ్ట్‌వేర్ సంస్థను ప్రారంభించాలనే నిర్ణయానికి వచ్చారు. తన సహచర మిత్రులు శ్రీ జయంత్ పాలేటి, శ్రీ చైతన్య పెద్దిల భాగస్వామ్యంలో 2015 ఆగష్టులో డార్విన్ బాక్స్ అనే సంస్థను ప్రారంభించారు. ఈ సంస్థ కార్యకలాపాలపై శ్రీ రోహిత్ చెన్నమనేని మనసులోని మాట మీ కోసం...*

ప్ర: మీ కుటుంబ నేపథ్యం వివరిస్తారా?

జ: మాది వేములవాడకు సమీపంలోని మారుపాక గ్రామం. ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉంది. మా తండ్రి శ్రీ చెన్నమనేని జగ్గారావు, తల్లి శ్రీమతి లక్ష్మి. కెయిమ్స్ ఛైర్మెన్, 'ఐవా' మాజీ అధ్యక్షులు శ్రీ చలిమెడ లక్ష్మీనర్సింహా రావు కుమార్తె డాక్టర్ నివేదితతో వివాహమైంది. మాకు కూతురు రెండేళ్ళపాప నైతి ఉన్నారు.

ప్ర: మీ విద్యాభ్యాసం గురించి చెబుతారా?

జ: నేను 2001లో భారతీయ విద్యాభవన్‌లో సెకండరీ విద్యను పూర్తి చేశాను. ఇంటర్మీడియెట్ తర్వాత 2003 నుండి 2007 వరకు తమిళనాడులోని ప్రతిష్టాత్మక వెల్లూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బి.టెక్ డిగ్రీ చేశాను. 2007 నుండి 2010 వరకు గూగుల్ సంస్థలో సేవలందించాను. 2010-2012వరకు దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లో పిజిడిఎం, ఎంబిఏ పూర్తి చేశాను. తర్వాత మెకంజీ సంస్థలో చేరాను.

ప్ర: మీరు ఉద్యోగరీత్యా ఏయే కంపెనీలలో పని చేశారు?

జ: ప్రతిష్టాత్మకమైన మెకంజీ, గూగుల్ సంస్థలలో సుదీర్ఘ కాలం పని చేశాను. ఈ కాలంలోనే సాఫ్ట్‌వేర్ రంగంలోని మెళకువలను నేర్చుకొన్నాను. ఉద్యోగం చేయడం కన్నా నేనే ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీ ఎందుకు పెట్టకూడదని ఆలోచించాను. నా ఆలోచనను నా సహచర మిత్రులు శ్రీ చైతన్య పెద్ది, శ్రీ జయంత్ పాలేటిలకు తెలిపాను. వారు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. కంపెనీ స్థాపనకు పెట్టుబడిదారులు కూడా ముందుకు వచ్చారు.

ప్ర: డార్విన్ బాక్స్‌ను ఎప్పుడు స్థాపించారు? సంస్థ ముఖ్య కార్యకలాపాలు ఏమిటి?

జ: ముగ్గురి భాగస్వామ్యంతో 2015 ఆగష్టులో డార్విన్ బాక్స్ సాఫ్ట్‌వేర్ సంస్థను ప్రారంభించాము. ఈ సంస్థలో అమెరికాకు చెందిన లైట్‌స్పీడ్ ఇన్వెస్టర్, ఎండియా పార్ట్‌నర్స్, ఇన్ఫోసిస్ చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ శ్రీ మోహన్‌దాస్ పాయ్‌లు మదుపరులుగా (ఇన్వెస్టర్స్)గా ఉన్నారు. ఇక మా సంస్థ కార్యకలాపాలు ఏమిటంటే ఏ కంపెనీ నిర్వహణలోనైనా హ్యూమన్ రిసోర్స్ పాత్ర కీలకం. ఈ దిశగా ప్రతిష్టాత్మక సాఫ్ట్‌వేర్‌లు ఒరాకిల్, సాప్‌లున్నాయి.అయితే ఎండ్ టు ఎండ్ సర్వీసును అందించాలన్న లక్ష్యంతో మేము కృషి చేస్తున్నాము. ఉద్యోగుల జీవన విధానంలో హెచ్ఆర్ పాత్ర కీలకం. డార్విన్ బాక్స్ క్లౌడ్ బేస్‌డ్ హెచ్ఆర్ టెక్నాలజీకి మేము తెరతీసాము. ఈ విధానంలో భాగంగా ఉద్యోగుల నియామకాలు, ఆన్ బోర్డింగ్, కోర్ హెచ్ఆర్, టైమ్ అటెండెన్స్, ఎక్స్‌పెన్స్ మేనేజ్‌మెంట్, పేరోల్, ఎంప్లాయి ఎంగేజ్‌మెంట్, టాలెంట్ మేనేజ్‌మెంట్ లాంటివన్నీ హెచ్ ఆర్ విభాగంలోకే వస్తాయి. ఈ సేవలన్నింటిని మేము అందిస్తున్నాము. మేము రూపొందించిన హెచ్ఆర్ ఆటోమేషన్ సాఫ్ట్‌వేర్‌ను ఆసియాలోని చాలా కంపెనీలు ఉపయోగిస్తున్నాయి.

ప్ర: మీరు రూపొందించిన హెచ్ఆర్ ఆటోమేషన్ సాఫ్ట్‌వేర్



ఏయే కంపెనీలు వినియోగిస్తున్నాయి? మీ కంపెనీ శాఖలు ఎక్కడెక్కడ ఉన్నాయి?

జ: మా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించుకొనే కంపెనీ యాజమాన్యాలు దాదాపు వందపైనే ఉన్నాయి. ముఖ్యంగా కొటక్, బిస్లెరి, డా॥ రెడ్డీస్ ల్యాబ్, అరబిందో, పేటిఎం, జైడస్, స్విగ్గీ, మైంత్ర, అరవింద్ గ్రూపు, విస్తారా, ఎల్అండ్‌టి, జివికె బయోలాంటివి ఉన్నాయి. త్వరితగతిన అభివృద్ధి చెందుతున్న హెచ్ఆర్ కంపెనీగా డార్విన్ బాక్స్‌కు ఆసియాలో గుర్తింపు ఉంది. మా కంపెనీకి హైదరాబాద్, ఢిల్లీ, ముంబాయి, బెంగళూరు, సింగపూర్‌లలో శాఖలున్నాయి. వీటిలో దాదాపు 150 మంది సాఫ్ట్‌వేర్ నిపుణులు పని చేస్తున్నారు.

ప్ర: మీ లక్ష్యం ఏమిటి? యువతరానికి మీరిచ్చే సందేశం ఏమిటి?

జ: ఒక మంచి ప్రాజెక్టును ప్రపంచానికి అందించాలనే లక్ష్యంతో వడివడిగా అడుగులు వేస్తున్నాము. ఉద్యోగంలో కంటే యాజమాన్యానికి ఎక్కువ బాధ్యతలుంటాయండి. మేము ముగ్గురం భాగస్వాములము మంచి ఉద్యోగాలు వదులుకొని ఏదైనా సాధించి, శోధించాలనే తపనతో రోజుకు 18 గంటలు కష్టపడ్డాము. ఇదంతా టీం స్పిరిట్‌తో చేశాము. పరిశోధన చేశాము. క్లైయింట్స్‌తో సంప్రదించాము. భవిష్యత్‌పై ప్రణాళికాబద్ధమైన వ్యూహంతో ముందుకెళ్తున్నాము. ఇక యువతరానికి సందేశం ఇచ్చేంత పెద్దవాడిని కానండి! సంపాదనే జీవితం కాదు. పదిమందిని సంతోషపెట్టడమే జీవితమండి. కష్టించి పనిచేస్తే ఈ సృష్టిలో సాధించలేనిది అంటూ ఏదీ లేదు. యువత ఈ దేశానికి భవిత అని నమ్మే వారిలో నేనొకరిని. ప్రపంచానికి ఏది యివ్వాలన్నా ఇచ్చే సమర్థత, సామర్థ్యం భారతదేశానికి ఉంది.

థ్యాంక్యూ రోహిత్ గారు...

– వెలమ వైజయంతి ప్రతినిధి

# కాస్ హోటల్ ప్రారంభోత్సవం



పేట్ బషీరాబాద్ అంగడిపేట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కాస్ హోటల్‌ను మహిళా శిషు సంక్షేమ మంత్రి శ్రీ చామకూర మల్లారెడ్డి వెలమ బంధువుల కరతాళ ధ్వనుల మధ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు శ్రీ బిబిపాటిల్, శాసన మండలి సభ్యులు శ్రీ శంబీర్‌పూర్ రాజు, శాసన సభ్యులు శ్రీ కె.పి. వివేకానంద, శ్రీ గంప గోవర్ధన్, కార్పోరేటర్ శ్రీ పద్మప్రకాశ్, 'ఐవా' ప్రధానకార్యదర్శి శ్రీ పూస్నూరు శ్రీకాంత్ రావు, శ్రీ వెంకటేశ్వర్ రావు, శ్రీ సునీల్ తదితరులు పాల్గొన్నారు. •



### ముగ్గురు పారిశ్రామిక వేత్తల అద్భుత సృష్టి...

# డైనో వరల్డ్ - డైనోసార్ థీమ్‌పార్క్

**లక్షలాది సంవత్సరాల క్రితం అంతరించిపోయిన డైనోసార్ (రాక్షస బల్లులు)లు జంటనగరాల ప్రజలకే కాకుండా విదేశీ పర్యాటకులను సైతం విశేషంగా ఆకర్శిస్తున్నాయి. ముగ్గురు యువపారిశ్రామికవేత్తలు శ్రీ ప్రశాంత్ మొటాడో, శ్రీ పాములపర్తి అభినవ్, శ్రీ సుశాంత్ రావులు దేశంలో మొదటిసారి హైదరాబాద్ శివారులోని అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని బండరావిరాల గ్రామంలో సుమారు 6 ఎకరాల విస్తీర్ణంలో ఏడాదిపాటు శ్రమించి డైనోసార్ థీమ్ పార్కును యానిమెట్రానిక్స్ విధానంలో తీర్చిదిద్దారు. భువిపై రాక్షస బల్లులు నడయాడిన ఘటనలను, భయభ్రాంతులు కలిగించిన సందర్భాన్ని గుర్తు చేసుకునేలా చేస్తుందనటంలో సందేహం లేదు. పిల్లలు, పెద్దలకు సైతం వింత అనుభూతిని కలిగించే రీతిలో డైనో వరల్డ్‌ను తీర్చిదిద్దిన యువపారిశ్రామిక వేత్తల అద్భుత సృష్టికి హాట్సాఫ్...**

మహానగర ప్రజలకు వింత అనుభూతిని కలిగించే డైనోసర్ థీమ్ పార్కులో పెద్ద పెద్ద భారీ ఆకారంలో గల శాఖాహార, మాంసాహార డైనోసర్లను పరిగెత్తేలా, వాకింగ్ చేసేలా, ఫైటింగ్ చేసేలా తీర్చిదిద్దారు. ఈ పార్కులో డైనోసార్లు వాకింగ్ చేయడంతో పాటు, అరుస్తాయి, పిల్లలను వాటిపై ఎక్కించుకొని తిరుగుతాయి. పరుగెత్తుతాయి. ఈ పార్కులో 30 నుండి 35 డైనోసార్లు ఉన్నాయి. పిల్లలు ఎగిరెలా, గంతులేసేలా, గిలిగింతలు పెట్టేలా చేసే పార్కు ఇది. నగర ప్రజలు, పిల్లలకు ఇదొక హాలిడే స్పాట్ డైనోసార్లంటే చాలా మందిలో క్రేజ్ ఉంది. డైనోసార్ల కథాంశంతో తీసిన జురాసిక్ పార్కు, జురాసిక్ వరల్డ్ లాంటి సైన్స్ ఫిక్షన్ మూవీ సిరీస్‌లకు ఇప్పటికీ ఎంతో మంది ఫ్యాన్స్ ఉండటం విశేషం. సిలికాన్ డైనోసార్ బొమ్మలను చైనా నుండి ప్రత్యేకంగా తెప్పించారు. ఈ పార్కుకి వచ్చేవారికి డైనోసార్ రైడ్స్, మూవర్ స్కూటర్లు, వాటర్ ఈవెంట్స్‌తో ఆనందంగా గడిపే అవకాశముంది. ఆహ్లాదకర వాతావరణంలో నిర్మించిన ఈ పార్కుకు విశేష ఆదరణ లభిస్తుందన్న ఆశాభావాన్ని నిర్వాహకులు వ్యక్తం చేశారు.



ప్రవేశ రుసుం : డైనోసార్ థీమ్‌పార్కు ప్రతి రోజు ఉదయం పదిగంటల నుండి రాత్రి 8 గంటల వరకే కొనసాగుతుంది. ఇందులో ప్రవేశించాలంటే ఒక్కొక్కరు 300 రూపాయల రుసుము చెల్లించాల్సి ఉంటుంది. స్విమ్మింగ్ పూల్‌కి అదనంగా 200 రూపాయలు, డైనోసార్స్ రైడింగ్‌కు మరో వంద అదనంగా చెల్లించాల్సి ఉంటుందని మార్కెటింగ్ హెడ్ ఇన్‌ఛార్జి చైతన్య తెలిపారు. పార్కులోకి బయటి ఆహార పదార్థాలను అనుమతించరు. బర్త్‌డే పార్టీలకు ప్రత్యేక ఛార్జీలను వసూలు చేస్తారని చైతన్య తెలిపారు.

పిల్లలకు వింత అనుభూతిని కలిగించే తరహాలో డైనోవరల్డ్ పార్కు అద్భుతంగా ఉందని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖా మంత్రి శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బండరావిర్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ పార్కును ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. యానిమెట్రానిక్స్ నేపథ్యంలో పార్కును తీర్చిదిద్దిన డైనోసర్స్‌ను వారు తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 35 రకాల రాక్షస బల్లులతో ఏర్పాటు చేసిన ఇలాంటి పార్కు దేశంలో ఎక్కడాలేదన్నారు. అలాంటి పార్కును గ్రేటర్ సిటీకి అతి సమీపంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలు, పిల్లలకు ఎంతో అనుభూతిని కలిగించేందుకు ఈ పార్కు ఉపయోగపడుతుందన్నారు. డైనోసార్ థీమ్ పార్కులో సహజ సిద్ధమైన వాతావరణంలో పలు రకాల ప్రత్యేకతలు కల్పించడం వల్ల సందర్శకులను ఆకర్శిస్తున్నాయన్నారు. డైనోసార్ జంతు సంపదను మన కండ్ల ముందు కదలాడుతున్నట్లుగానే తీర్చిదిద్దారన్నారు. రాష్ట్రంలో పర్యాటకులకు ఆహ్లాదాన్ని కలిగించేందుకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. టూరిజం శాఖకు అనుసంధానం చేసేవిధంగా కృషి చేస్తామన్నారు. ఒక కుటుంబం వస్తే రెండు గంటలు ఉండే విధంగా ఆలోచించి మరిన్ని రకాలను పార్కులో ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో అద్భుతమైన పార్కుగా అభివృద్ధి చెందుతుందన్నారు. నిర్వాహకులు డైనోసార్లని చైనాలో ప్రత్యేకంగా తయారు చేయించి ఏడాదిపాటు కృషి చేసి పార్కును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

స్థానిక ఎమ్మెల్యే శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ డైనోసార్ల చరిత్రను తెలుసుకునేందుకు ఇలాంటి పార్కులు ఉపయోగపడుతాయన్నారు. అలసి సొలసిన నగరవాసికి సేదతీర్చి ప్రకృతితో మమేకమై, ప్రకృతి పట్ల అవగాహన కల్పించేలా దీనిలో ఈకో పార్కును కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. తన నియోజక వర్గం పరిధిలో గొప్ప పార్కును ఏర్పాటు చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

డైనోవరల్డ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో క్రీడల ఛైర్మెన్ శ్రీ వెంకటేశ్వర్‌రెడ్డి, సినీ డైరెక్టర్ శశికిరణ్‌లతో పాటు స్థానిక సర్పంచ్‌లు, నాయకులు మరియు పర్యాటకులు తదితరులు పాల్గొన్నారు.

మంచి తరుణం మించినా దొరకదు. వింత అనుభూతుల కోసం మన పయనం... డైనోవరల్డ్. ●



### ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ...

# వార్షిక సర్వసభ్య సమావేశం




వెలమ జాతి పేదల సంక్షేమానికి కృషి చేసినప్పుడే మన వెలమ సంక్షేమ సంఘ లక్ష్యం నెరవేరుతుందని పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.

జూన్ 9, 2019 ఆదివారం రోజున హన్మకొండ హంటర్ రోడ్డులో గల అభిరాం గార్డెన్‌లో వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ పేరాల మధుసూదన్ రావు అధ్యక్షతన జరిగిన 24వ వార్షిక సర్వసభ్య సమావేశంలో మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సభా కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. వెలమ సామాజిక వర్గ పేదలకు, అనాథలకు సంఘం పక్షాన చేస్తున్న సేవలను మరింత మందికి చేరేలా కృషి చేయాలన్నారు.వెలమ సంక్షేమసంఘం నిర్వహిస్తున్న కార్యక్రమాలలో పేద విద్యార్థినిలకు ఉచిత హాస్టల్, భోజన వసతి, పేద విద్యార్థిని, విద్యార్థులకు ఉపకార వేతనాలు మరియు వృద్ధాశ్రమము ద్వారా అందించే సేవలను వారు కొనియాడారు. 2018-19కి గాను నిర్వహిస్తున్న సర్వసభ్య సమావేశములో వార్షిక నివేదికను సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బొంపెల్లి వెంకట్‌రావు, ఆడిట్ చేయబడిన ఆదాయ, వ్యయ పట్టికలను కోశాధికారి శ్రీ కాకులమర్రి ప్రవీణ్‌కుమార్ సభకు సమర్పించగా అట్టి నివేదికలపై సభ్యులు చర్చించి యధావిదిగా సభ అమోదించడం జరిగింది.సంక్షేమ సంఘ పాలనా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సంఘ నియమావళిలో మార్పులకై కొన్ని ప్రతిపాదిత సవరణలను సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ తక్కళ్ళపల్లి శ్యాంసుందర్ రావు సభలో ప్రవేశపెట్టగా సభ ఆ సవరణలను ఏకగ్రీవంగా ఆమోదించినది.

ఈ సమావేశానికి విశిష్ట అతిథిగా పాల్గొన్న అఖిల భారత వెలమ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ వెలమలు నీతి, నిజాయితీతో, విలువలతో కూడిన జీవనాన్ని కొనసాగిస్తూ సమాజసేవలో చురుకుగా పాల్గొనాలన్నారు. వెలమ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ పేరాల మధుసూదన్ రావు సేవా కార్యక్రమాలకై అఖిల భారత వెలమ సంఘ సహాయ సహకారాలు కోరగా శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు



'ఐవా' ఎల్లప్పుడూ అనుబంధ సంఘాల పురోభివృద్ధికి సహకరిస్తుందని తెలిపారు. వెలమ సామాజిక వర్గాన్ని పరిపుష్టం చేయడంలో ముఖ్య భూమిక పోషిస్తున్న ఐవా కార్యవర్గాన్ని వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం పక్షాన అధ్యక్షులు శ్రీ పేరాల మధుసూదన్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్య అతిథి, విశిష్ట అతిథుల చేతుల మీదుగా ప్రతిభావంతులైన వెలమ పేద విద్యార్థినీ, విద్యార్థులకు వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం పక్షాన 103 మందికి గాను దాదాపుగా 4 లక్షల 65 వేల రూపాయలను మరియు అఖిల భారత వెలమ సంఘం పక్షాన 39 మందికి 3 లక్షల 50 వేల రూపాయలను ఉపకార వేతనాలుగా అందజేశారు.

ఈ సమావేశానికి విచ్చేసిన ముఖ్య అతిథి, మంత్రివర్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు, వారి సతీమణి శ్రీమతి ఉషాదేవీలను వెలమ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ పూస్కూరి మోహన్ రావు దంపతులను, విశిష్ట అతిథి, ఐవా ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావును సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.

సంఘ అధ్యక్షులు శ్రీ పేరాల మధుసూదన్ రావు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ప్రధాన కార్యదర్శి శ్రీ బొంపెల్లి వెంకట్ రావు, ఉపాధ్యక్షులు శ్రీ తక్కళ్ళపల్లి మురళీధర్ రావు, శ్రీ గుజ్జు శ్రీనివాస్ రావు, శ్రీ పల్లెపాటి విద్యాసాగర్ రావు, సంయుక్త కార్యదర్శి శ్రీ తక్కళ్ళపల్లి శ్యాంసుందర్‌రావు, కోశాధికారి శ్రీ కాకులమర్రి ప్రవీణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు శ్రీ పిన్నింటి దశరథ రామారావు, శ్రీ తక్కళ్ళపల్లి వెంకటేశ్వర్ రావు, శ్రీ జువ్వాడి మీనేశ్వర్ రావు, శ్రీ తక్కళ్ళపల్లి రవీందర్ రావు, శ్రీ తాటిపర్తి రాంచందర్ రావు, శ్రీ బల్గూరి వెంకట శ్రీరామారావు, ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ గుజ్జ ప్రభాకర్ రావు, శ్రీ సిద్దూరి స్వామి రావులు పాల్గొన్నారు.

శ్రీ బల్గూరి వెంకట శ్రీరామారావు వందన సమర్పణతో వార్షిక సర్వసభ్య సమావేశం ముగిసింది. •

# 'ఐవా' ఆధ్వర్యంలో జలగం వెంగళ రావు వర్ధంతి



మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ జలగం వెంగళ రావు వర్ధంతిని ఐవా ఆధ్వర్యంలో జూన్ 12న జరుపుకొన్నారు. ఐవా ప్రాంగణంలోని స్వర్గీయ జలగం వెంగళ రావు విగ్రహానికి ఐవా కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీమతి పుల్లూరు పద్మ, ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీమతి కోట్ల వీణ, శ్రీ సురభి చలపతి రావులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీమతి పుల్లూరు పద్మ మాట్లాడుతూ స్వర్గీయ జలగం వెంగళ రావు వెలమ బంధువులకు ఆత్మబంధువన్నారు. నాటి ఏపి వెలమ అసోసియేషన్ అభివృద్ధికి వారెంతో సహకరించారన్నారు.

శ్రీమతి కోట్ల వీణ మాట్లాడుతూ స్వర్గీయ జలగం వెంగళ రావు వెలమ సంఘానికి అందించిన సహకారం చిర స్మరణీయమని గుర్తు చేశారు. ఆంధ్ర రాష్ట్ర పురోభివృద్ధిలో స్వర్గీయ వెంగళ రావు పోషించిన పాత్ర చారిత్రాత్మకమన్నారు.

శ్రీ సురభి చలపతి రావు మాట్లాడుతు తక్కువ సంఖ్యలో ఉన్న వెలమ సామాజిక వర్గానికి సభ్య సమాజంలో మంచి గుర్తింపు, గౌరవాన్ని ఆపాదించి పెట్టిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ వెంగళ రావు అన్నారు. వెలమ సంఘ ఆవిర్భావానికి వారే మూలకారణమన్నారు.

ఈ కార్యక్రమంలో జలగం వెంగళ రావు బాలుర వసతి గృహ విద్యార్థులు, అఖిల భారత వెలమ సంఘం కార్యాలయ సిబ్బంది పాల్గొని స్వర్గీయ జలగం వెంగళ రావు సేవలను స్మరిస్తూ ఘన నివాళులర్పించారు. •

### ట్రిడెంట్‌లో కన్నుల పండుగగా ఈవెంట్ ...

# క్రెడాయ్ యువజన విభాగం-మహిళా విభాగం ఏర్పాటు




1999లో న్యూఢిల్లీలో ఏర్పాటైన కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్‌కు నూతనంగా యువజన విభాగం, మహిళా విభాగాలను ఏర్పాటు చేశారు. భారతదేశంలోని గుర్తింపు పొందిన రియల్ ఎస్టేట్ డెవలపర్లు సభ్యులుగా ఉన్న ఈ సంస్థకు దేశంలోని అన్ని రాష్ట్రాలలోని ప్రధాన నగరాలలో చాప్టర్స్ ఉన్నాయి. దీంట్లో దాదాపు 12 500 మంది పైబడి సభ్యులున్నారు. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఆధునిక సాంకేతికత, మేనేజీరియల్, ఫైనాన్షియల్ ఇన్నోవేషన్స్ పై రెండు రోజుల జాతీయస్థాయి సమావేశం ప్రతి ఏడాది నిర్వహిస్తారు. ఇందులో దాదాపు వెయ్యిమంది పైగా డెవలపర్స్ పాల్గొంటారు. 2012లో కన్స్యూమర్ గ్రీవియన్స్ రీడ్రెస్సల్ ఫోరాన్ని కూడా ఏర్పాటు చేసింది. డెవలపర్స్ పై వినియోగదారుల నుండి వచ్చే ఫిర్యాదులను ఇది పరిష్కరిస్తుంది.

క్రెడాయ్ జాతీయ స్థాయి టీం సభ్యులకు హైదరాబాద్ చాప్టర్ ఇచ్చిన ఆతిథ్యం మేరకు హైటెక్ సిటీలోని ట్రిడెంట్ హోటల్‌లో నిర్వహించిన యూత్‌కాన్, నాట్‌కాన్ ఈవెంట్ కన్నులపండుగగా జరిగింది. ఈ ఈవెంట్‌లో క్రెడాయ్ యువజన విభాగం, మహిళా విభాగాలకు కన్వీనర్లను ఎన్నుకొన్నారు. యువజన విభాగానికి శ్రీ బి.జగన్నాథ రావు జాతీయ కన్వీనర్‌గా దక్షిణ భారతదేశం నుండి ఎంపికయ్యారు. ఢిల్లీకి చెందిన శ్రీమతి బాణి మహిళావిభాగం కన్వీనర్‌గా ఎన్నికయ్యారు.

ముఖ్యంగా క్రెడాయ్ సభ్యుల పిల్లలందరికి స్ఫూర్తిని, ప్రేరణను కల్గించే ప్రధాన ఉద్దేశంతోనే ఈ విభాగాలను ఏర్పాటు చేశారు. జాతీయస్థాయి యువజన విభాగానికి కొంతమంది సభ్యులను కూడా నియమించారు. ఈ కార్యక్రమం ఆద్యంతం కన్నుల పండుగగా జరిగింది. నగరంలోని క్రెడాయ్ సభ్యులందరూ ఈ ఈవెంట్‌లో పాల్గొన్నారు.

యువజన విభాగానికి జాతీయ స్థాయి కన్వీనర్‌గా ఎన్నికైన శ్రీ బి.జగన్నాథ రావు మాజీ శాసన మండలి సభ్యులు శ్రీ బి. కమలాకర్ సోదరుడు. శ్రీ బి. సుధాకర్ రావు తనయుడు. వీరి నియామకానికి 'ఐవా' కార్యవర్గం శుభాభినందనలు తెలియజేస్తుంది.

---

**దరఖాస్తులకు ఆహ్వానం...** గ్రూప్1, గ్రూప్2, సివిల్స్‌కు సిద్ధమయ్యే వారికి 'ఐవా' సాదర స్వాగతం పలుకుతుంది. ప్రతిభ కలిగిన వెలమ సామాజిక వర్గానికి చెందిన ఐదుగురు అభ్యర్థులను ఎంపిక చేసి వారికి అత్యున్నత ప్రమాణాలతో కూడిన శిక్షణ ఇప్పించేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము. అలాగే వెలమ నిరుపేద మహిళలు చిరు వ్యాపారం చేసుకోవడానికి అప్పురూపంగా 2 లక్షలను ఐదుగురు మహిళలకు ఇవ్వడానికి ఐవా కార్యవర్గం నిర్ణయించిన నేపథ్యంలో అర్హులైన వారి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము.

**అఖిల భారత వెలమ సంఘం**

*3-6-432, హిమాయత్‌నగర్, హైదరాబాద్ 500 029, ఫోన్ : 27637694*

**- పూస్కూరు శ్రీకాంత్ రావు**

ప్రధాన కార్యదర్శి, ఐవా

# పదవీ విరమణ శుభాకాంక్షలు



తెలంగాణ ప్రభుత్వం భూగర్భ జల శాఖలో డిప్యూటి డైరెక్టర్‌గా సేవలందించి పదవీ విరమణ చేసిన

**శ్రీ పొట్లపల్లి మోహన్ రావు** గారికివే మా హార్దిక పదవీ విరమణ శుభాకాంక్షలు...

వారి భావిజీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగిపోవాలని

ఆ భగవంతున్ని మనసారా కోరుకుంటూ...

సదా మీ శ్రేయస్సును కాంక్షించే మీ...



**స్వర్గీయ పూస్కూరు దామోదర్ రావు**

**(ధర్మారం, పెద్దపల్లి జిల్లా) గారి**

**కుటుంబ సభ్యులు**



**పూస్కూరు శ్రీకాంత్ రావు**

ప్రధాన కార్యదర్శి, ఐవా



శుభాభినందనలు
శ్రీ వొద్దినేని హరిచరణ్ రావు గారు
జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ - జగిత్యాల జిల్లా
శ్రీమతి పూస్కూరు శిల్పశ్రీనివాసరావు గారు
జెడ్పిటిసి - హాజీపూర్, మంచిర్యాల జిల్లా
ప్రజాహితమే పరమార్థంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, పారదర్శక పాలనతో ప్రజల దీవెనలు
అందుకొని ముందడుగు వేయాలన్న సంకల్ప బలంతో మొట్టమొదటి సారి స్థానిక సంస్థల ఎన్నికలలో టిఆర్ఎస్
జెడ్పిటిసి అభ్యర్థులుగా పోటీ చేసి అఖండ విజయం సాధించిన మా సోదరుడు శ్రీ వొద్దినేని హరిచరణ్ రావ్ుగారు
జగిత్యాల జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన శుభసందర్భంగా వారికి, మొట్టమొదటి సారి క్రియాశీల
రాజకీయాలలోకి వచ్చి జెడ్పిటిసిగా విజయం సాధించిన మా సోదరి శ్రీమతి పూస్కూరు
శిల్ప శ్రీనివాసరావ్ు గారికి మా హృదయ పూర్వక శుభాభినందనలు...
నీలగిరి వెంకటేశ్వర్ రావు
కార్యనిర్వాహక కార్యదర్శి, ఐవా

# శుభాభినందనాలతో...





జనహృదయ నేత, చిన్నా పెద్ద తేడా లేకుండా అందరినీ
ఆప్యాయంగా పలుకరించే సహృదయులు,
ప్రజాసేవకై నిరంతరం పరితపించే ప్రజా సేవకులు...

## శ్రీ దాదన్నగారి విఠల్ రావు గారు

మక్లూర్ మండల జెడిపిటిసి సభ్యునిగా మరియు
నిజామాబాద్ జిల్లా జెడ్‌పి ఛైర్మెన్‌గా ఏకగ్రీవంగా
ఎన్నికైన సందర్భంగా వీరికివే మా హార్ధిక శుభాకాంక్షలు.
గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్ గారి ఆశీస్సులతో...
వారు నిర్మింప తలపెట్టిన బంగారు తెలంగాణ సాధనలో
శ్రీ విఠల్ రావు గారు ముందుండి నిజామాబాద్
సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తూ...





కాసుగంటి అరుణ్ కుమార్

# బోట్స్ క్లబ్ అధ్యక్షునిగా చెన్నాడి సుధాకర్ రావు



హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక బోట్స్ క్లబ్ అధ్యక్షునిగా 7వ సారి శ్రీ చెన్నాడి సుధాకర్ రావు ఎన్నికయ్యారు. గతంలో ఐదుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. వీరితో పాటు కోశాధికారిగా శ్రీ కొత్త ధరణీధర్ రావు, సభ్యులుగా శ్రీ బొంపెల్లి నరేందర్ రావు, శ్రీ ఎం.బి. రామారావు, శ్రీ జి. వేణుగోపాల్ రావులు ఎన్నికయ్యారు. శ్రీ చెన్నాడి సుధాకర్ రావు నాటి ఏపి వెలమ అసోసియేషన్ అధ్యక్షునిగా 2005-2009 వరకు వరుసగా రెండుసార్లు వెలమ బంధువులకు సేవలందించారు. సంఘ పురోభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన వీరు కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి శాసన మండలికి ఎన్నికయ్యారు. కోరెం గ్రామానికి చెందిన స్వర్గీయ చెన్నాడి హన్మంత రావు, శ్రీమతి శాంతమ్మ దంపతులకు 1954 ఆగష్టు 17న శ్రీ సుధాకర్ రావు జన్మించారు. కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాలలో బిఏ డిగ్రీ పూర్తి చేశారు. వీరికి సహధర్మచారిణి శ్రీమతి వీణ ఇద్దరు కుమారులు సుశాంత్, నిశాంత్‌లు న్నారు. వీరికి ముగ్గురు సోదరులు, ఒక సోదరి ఉన్నారు. కోశాధికారిగా ఎన్నికైన శ్రీ కొత్త ధరణీధర్ రావు 1957 జులై 9న హైదరాబాద్‌లో జన్మించారు. వీరు నగరంలో బిల్డర్‌గా స్థిరపడ్డారు. సభ్యులుగా ఎన్నికైన వారిలో శ్రీ ఎంబి రావు రిటైర్డ్ డిఎస్పీ కాగా, శ్రీ జి. వేణుగోపాల్ రావు దేవరకొండ గ్రామానికి చెందిన వారు. శ్రీ బొంపెల్లి నరేందర్ రావు సీనియర్ చార్టెడ్ అకౌంటెంట్‌గా 30 ఏళ్ళ అనుభవముంది. సిద్దిపేట జిల్లా కాసులాబాద్‌కు చెందిన వీరు అఖిల భారత చార్టెడ్ అకౌంటెంట్స్ సంఘం మాజీ సభ్యులు.

బోట్స్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీ చెన్నాడి సుధాకర్ రావు, కోశాధికారిగా ఎన్నికైన శ్రీ కొత్త ధరణీధర్ రావు, సభ్యులుగా ఎన్నికైన శ్రీ బొంపెల్లి నరేందర్ రావు, శ్రీ ఎంబి రామారావు, శ్రీ జి.వేణుగోపాల్ రావులను ఐవా కార్యవర్గం అభినందించింది. •

# డా॥ పొట్లపల్లి మోహన్ రావు పదవీ విరమణ




భూగర్భ జలశాఖలో దాదాపు 28ఏళ్ళ పాటు వివిధ హోదాలలో విశిష్ట సేవలందించి జూన్ 30న పదవీ విరమణ చేసిన శ్రీ పొట్లపల్లి మోహన్ రావు రాజన్న సిరిసిల్లా జిల్లా ధర్మారం గ్రామంలో శ్రీ పొట్లపల్లి బాపూరావు, శ్రీమతి భారతమ్మ దంపతులకు 1961 మే 13న జన్మించారు. వీరు ధర్మారం జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతిని పూర్తి చేశారు. సిరిసిల్ల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియేట్, అనంతరం 1980-86 మధ్య కాలంలో సైఫాబాద్ పిజి కళాశాలలో డిగ్రీ, పిజీ పూర్తి చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి భూగర్భ శాస్త్రంలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. 2000 సంవత్సరంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భూగర్భజలశాఖలో ఉద్యోగం పొందారు. ఈ శాఖలో వివిధ హోదాలలో కరీంనగర్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలో 28 ఏళ్ళపాటు విశిష్ట సేవలందించారు. 2007 నుండి 2012 వరకు ఫ్రాంజ్ ఎన్విరానేమెంటల్ ఐఎన్‌సి కెనడాలో జూనియర్ హైడ్రో జియాలజిస్ట్‌గా సేవలందించారు. శ్రీ పూస్కూరు దామోదర్ రావు శ్రీమతి ఆనందమ్మ దంపతుల కూతురు శ్రీమతి ప్రసూనతో వీరికి వివాహమైనది. నిగర్వి, నిరాడంబరుడు, మృదుభాషి, స్నేహశీలి అయిన శ్రీ పొట్లపల్లి మోహన్‌రావును భూగర్భ జల శాఖ, భూవిజ్ఞాన శాస్త్రవేత్తల సంఘం ఘనంగా సన్మానించింది. వీరి పదవి విరమణ సందర్భంగా ఐవా ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు శుభాభినందనలు తెలిపారు. వీరి పదవీ విరమణ సందర్భంగా ఐవా కార్యవర్గం, వెలమ వైజయంతి శుభాభినందనలు తెలిపింది. •

### నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపురం వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ...

# కళ్యాణ మండప భూమిపూజోత్సవం



నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపురంలో స్థానిక వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మే 31, 2019 శుక్రవారం రోజున ఉదయం 8.30 నిమిషాలకు జూపల్లి బాలమ్మ వెంకట్రావు ప్రాంగణంలో కళ్యాణ మండప భూమిపూజోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.

నాగర్ కర్నూలు నుండి కొల్లాపూర్ వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న ఈ ప్రాంగణంలో ఆ రోజు ఉదయం జరిగిన పూజా కార్యక్రమంలో స్థానిక వెలమ సంఘం అధ్యక్షులు శ్రీ రంగినేని పాపల్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బిల్ల కంటి గోపాల్ రావు, మరియు కన్‌స్ట్రక్షన్ కమిటి ఛైర్మెన్ శ్రీ జూపల్లి భాస్కర్ రావు లు సతీసమేతంగా పూజా కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన అఖిల భారత వెలమ సంఘం అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు అందులో పాలు పంచుకొన్నారు.

ఆ తర్వాత జరిగిన సభా కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన నిర్మాణ కమిటి సమన్వయకర్త శ్రీ రేమద్దుల దివాకర్ రావు వచ్చిన బంధువులకు స్వాగతం పలుకుతూ అతిథులను వేదిక పైకి ఆహ్వానించారు. అతిథులచేత జ్యోతి ప్రజ్వలన, జూపల్లి బాలమ్మ చిత్రపటానికి పూలమాలాలంకరణతో సభా కార్యక్రమాలు ప్రారంభమైనవి. మొదట సభాధ్యక్షులు శ్రీ రంగినేని పాపల్ రావు తన తొలి పలుకుల్లో ఆలస్యమైనా కొల్లాపురం పరిసర ప్రాంత వెలమ బంధువుల వివాహాది శుభకార్యాలకు నిర్మించతలపెట్టిన కళ్యాణ మండపానికి మై హోం గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఛైర్మెన్, కుడికిల్ల గ్రామానికి చెందిన శ్రీ జూపల్లి రామేశ్వర్ రావు స్థల సేకరణకు 50 లక్షల రూపాయల విరాళాన్ని ఇచ్చారని గుర్తు చేస్తూ వారికి సభాముఖంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీ బి. గోపాల్ రావు ప్రధాన కార్యదర్శి సంఘ కార్యకలాపాల గురించిన నివేదికను సభకు సమర్పించారు. తర్వాత మాట్లాడిన శ్రీ చింతలపల్లి జగదీశ్వర్ రావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న వెలమలు చాలా వరకు పట్టణ ప్రాంతాలకు వలసలు వెళ్ళారు. ఇటువంటి వారందరికి అవసరమైన కార్యాలు చేపడితేనైనా తిరిగి రావాలని కోరారు. ఆ విధంగా మన ఉనికిని కాపాడుకోవాలన్నారు. శ్రీ కటికనేని మదన్‌మోహన్ రావు రిటైర్డ్ ఆర్డీఓ మాట్లాడుతూ ఈ ప్రాంతం





చుట్టూ ఉన్న చూడముచ్చటైన ప్రకృతి అందాలతో, దేవాలయాలతో టూరిజం ప్రదేశంగా అభివృద్ధి చెందే అవకాశాలు న్నాయి కాబట్టి ఇందులో కొన్ని రూమ్స్ ఏర్పాటు చేస్తే దూర ప్రాంతాల నుండి వచ్చిన వారికి అనుకూలంగా ఉండగల దని సూచించారు.

విశిష్ట అతిథిగా విచ్చేసిన స్థానికులు మాజీ మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణా రావు ప్రసంగిస్తూ వెనుకబడ్డ ఈ ప్రాంతం గత కొంతకాలంగా ఎంతో అభివృద్ధి చెందిందని ఇంకా అభివృద్ధి చెందాల్సి ఉందని అందులో ఈ కళ్యాణ మండ పం కూడా ఒకటవుతుందని అన్నారు. వెలమల్లో చాలా వరకు పేదరికంలో ఉన్నారంటూ అటువంటి వారిని గుర్తించి చేయూతనియ్యాలని చెప్తూ ఈ మండప నిర్మాణానికి తనవంతు సహాయం చేయ గలనని హామి ఇచ్చారు.

ఈ సందర్భంగా అఖిల భారత వెలమ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ పొట్ల పల్లి రామ్మోహన్ రావు మాట్లాడుతూ అఖిల భారత వెలమ సంఘం ప్రోత్సాహంతో రాష్ట్ర వ్యాప్తంగా వెలమ సంఘాలు ఏర్పా టు చేయబడి అభివృద్ధి పథంలో నడుస్తు న్నాయని గుర్తు చేస్తూ గతంలో ఈ ప్రాంతంలో మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలులో సంఘాలు ఏర్పాటు చేయ బడి ఉన్నా ఇప్పుడు ఈ ప్రాంతంలో కళ్యాణ మండపం అవసరం ఎంతైనా ఉంది కాబట్టి మీ అందరి సహకారం అందిస్తే త్వరితగతిన దీనిని పూర్తి చేసి మళ్ళీ ప్రారంభోత్సవానికి అందరినీ ఆహ్వానించగలమని ఆశాభావాన్ని వ్యక్త పరిచారు. ఇంకా ఇందులో శ్రీ వెనేపల్లి ప్రభాకర్‌రావు, శ్రీ కొత్త చిదంబర్‌రావు లు ప్రసంగించారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన శాపన మండలి సభ్యులు, ఐవా అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కళ్యాణ మండప నిర్మా ణం తనకెంతో ఆనందదాయకమన్నారు. అంతేకాకుండా మన వెలమలంతా సంఘ టితంగా ఉండి కృషిచేస్తే అభివృద్ధి సాధ్య మని చెప్తూ ఈ ప్రాంత పేద వెలమల గురించి తమ దృష్టికి తీసుకువస్తే వారి ఉన్నతికి కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు తగిన సహకారం అందించగలమని హామి ఇచ్చారు.

ఇంకా ఇందులో ఐవా ఉపాధ్యక్షులు శ్రీ రంగినేని శ్రీనివాస రావు, శ్రీ గోనె రవీందర్ రావులతో పాటు శ్రీ వేనేపల్లి ప్రభాకర్ రావు, శ్రీ కొత్తా చిదంబర్ రావు, శ్రీ జూపల్లి రాజేందర్ రావు, శ్రీ వాల రామ్మోహన్ రావు, శ్రీ పానుగంటి కమలేశ్వర్ రావు, శ్రీ ఎస్. నర్సింహా రావు, శ్రీ ధరణీపతి శ్రీనివాస రావు, శ్రీ సురభి చలపతి రావు, శ్రీ కొత్త భూపతి రావు, శ్రీ వేనేపల్లి శ్రీపతి రావు తదిత రులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా దాతలు ఉదారం గా విరాళాలు ప్రకటించగా, వారిని సభా వేదికపై అతిథులు సన్మానించారు. చివరగా శ్రీ బల్మూరి రాంచందర్‌రావు వందన సమ ర్పణతో కార్యక్రమం ముగిసింది. అతిథులం దరూ భోజనాలు చేసి వెళ్ళడంతో సంఘ కార్యనిర్వాహకులు సంతృప్తి చెందారు. •

## పాఠకులకు మనవి...

*అఖిల భారత వెలమ సంఘం ఆధ్వర్యంలో నడుపబడుతున్న వెలమ వైజయంతి ద్వైమాసిక పత్రిక ఐవా తలపెట్టిన సంక్షేమాభివృద్ధి, అనుబంధ సంఘాల వార్తలతో పాటు, వెలమ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖుల వివరాలు, విద్యలో రాణించిన విద్యార్థులను ప్రోత్సహించే కథనాలతో వెలువడుతున్న విషయం మీకు విధితమే. మల్టీ కలర్ ఆఫ్ సెట్ ముద్రణలో ఆకర్షణీయంగా రూపుదిద్దుకొని సకాలంలో క్రమం తప్పకుండా వెలువడుతున్న వెలమ బంధువుల వాణి అయిన వెలమ వైజయంతిలో మీ వ్యాపార, వాణిజ్య, వివాహ తదితర ప్రకటనలు ఇచ్చి పత్రిక పురోభివృద్ధికి సహకరించాలని సవినయంగా కోరుకుంటున్నాము. ప్రతి సభ్యుని ఇంటి గడప తడుతున్న ఈ పత్రిక ద్వారా విస్తృత ప్రచారం పొందండి.*

### నాగర్ కర్నూల్ జిల్లా పద్మనాయక వెలమ సంఘము ఆధ్వర్యంలో ...

# అర్హులైన విద్యార్థినీ విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ




మే 2, 2019న నాగర్ కర్నూల్ నందు శ్రీ రంగినేని కోదండ రామారావు ప్రాంగణములో స్వర్గీయ శ్రీ రంగినేని రఘుపతి రావు గారి 13వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించి వారికి నివాళులర్పించారు.

ప్రతి ఏటా పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు వితరణ చేసినట్లే ఈ సంవత్సరం కూడా పేద వెలమ విద్యార్థినీ విద్యార్థులకు కూడా దరఖాస్తులు సేకరించి అర్హులందరితో సమావేశం ఏర్పాటు గావించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద ముద్దునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి శ్రీ దేశినేని వెంకటేశ్వర్ రావును ఆహ్వానించి సత్కరించారు. వారు అతి పేదరికం నుండి వచ్చిన విద్యార్థి. నేడు మానసిక విజ్ఞాన శాస్త్రములో పోస్టు డాక్టరేట్‌గా ఓయూలో 100 సంవత్సరాల చరిత్రలో మొదటి వాడుగా హర్షించదగ్గ స్థాయికి చేరుకొని అఖిల భారత వెలమ సంఘం జెవిఆర్ బాలుర వసతి గృహ సబ్ కమిటీ ఛైర్మెన్‌గా కూడా తన సేవలందిస్తున్నారు. వారు తమ జీవనక్రమాన్ని వివరించి అడుగడుగునా పేదరికాన్ని నిర్జించుతూ అభివృద్ధినెలా సాధించవచ్చో తెలిపి ఆనాటి ఉపకార వేతన లబ్ధిదారులను ఉత్తేజపరిచి స్ఫూర్తి కలిగించారు.

శ్రీ రంగారావు మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు శ్రీ సురభి జగపతి రావు మాట్లాడుతూ కసి, పటుదల, కృషి ఉంటే శ్రీ వెంకటేశ్వర్ రావు వలె ఏదైనా సాధించవచ్చునని ఉద్బోధించారు. శ్రీ వెంకటేశ్వర్‌రావు పేదరికాన్ని జయించిన విజయవంతమైన వ్యక్తిగా అందరూ ఆదర్శంగా తీసుకొని ఎదగాలని సభాధ్యక్షులు డా॥ లక్ష్మణ రావు అన్నారు. లబ్ధిదారులైన విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ దాతలు అందించిన చేయూతకు కృతజ్ఞతలు తెలుపుతూ దాతలు దాతృత్వానికి సరియైన ఫలితము సాధిస్తామన్నారు.

నాగర్ కర్నూల్ పద్మనాయక వెలమ సంఘం, దాని అనుబంధ సంస్థ ధరిణి ట్రస్ట్ సమిష్టిగా మూడు లక్షల ముప్పది వేల రూపాయలను ఇంటర్ మరియు డిగ్రీ చదివే 67 మందికి ఉపకార వేతనాల రూపేణా అందజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భవిష్యత్తులో బాగా రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సంఘం కార్యదర్శి శ్రీ వేనేపల్లి సంజీవ రావు ఆకాంక్షించారు.

శ్రీ సురభి రంగారావు ట్రస్ట్ ఆధ్వర్యంలో 18 మంది విద్యార్థినీ విద్యార్థులను దత్తత తీసుకొని వారందరికీ కలిపి నాలుగు లక్షల పన్నెండు వేలు వితరణ గావించారు. దత్తత తీసుకొన్న అభ్యర్థులు పురోగతి సాధిస్తూ చదివినంత కాలము





వారికి సహాయ సహకారాలు అందిస్తామని, వారు స్థిరపడిన తర్వాత ముందు తరాల వారికి ఇలానే సహాయపడుతారని ఆశిస్తున్నామని ట్రస్ట్ ఛైర్మెన్, సభ్యులు శ్రీ సురభి వెంకటేశ్వర్ రావు, శ్రీ సురభి రవీందర్ రావు మరియు శ్రీ రంగినేని మహిపతి రావులు అన్నారు.

ఈ కార్యక్రమంలో పద్మనాయక వెలమ సంఘం కార్యవర్గ సభ్యులు, ధరణి ట్రస్టు సభ్యులు, శ్రీ సురభి రంగారావు మెమోరియల్ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు, లబ్ధి దారులైన విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అఖిల భారత వెలమ సంఘంలోని సభ్యులు కూడా పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

శ్రీ బి. బాబురావు అందరికీ కృతజ్ఞతలు తెలిపి వందన సమర్పణతో సమావేశం ముగించారు. •


# దేశంపట్ల ప్రేమాభిమానాలు కనబర్చాలి



ప్రపంచ దేశాలకు మన నాగరికతను తెలియజేసే విధంగా మనం మెలుగాలని రిటైర్ట్ జస్టిస్ శ్రీ బి. శివ శంకర్ రావు అన్నారు. సద్గురు శ్రీ శివానందమూర్తి ఆశీస్సులతో సనాతన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ టివోలీ గార్డెన్స్‌లో శ్రీ రామనవమి ప్రతిభా పురస్కారాల ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వారు వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన ఆరుగురు ప్రముఖులకు పురస్కారాలను అందజేసి సన్మానించారు. పురస్కారాలు అందుకున్న వారిలో ప్రముఖ జర్నలిస్టు, విశ్లేషకుడు డాక్టర్ పికే ఎం. విరాజీతో పాటు స్వాతంత్ర్య సమరయోధులు, ఉన్నత విద్యా సంస్థ మాజీ సంచాలకులు డాక్టర్ వెల్చాల కొండల్ రావు ఉన్నారు. వీరితో పాటు దేశవిదేశాల్లో వందకుపైగా పౌరాణిక, నాటక ప్రదర్శనలిచ్చిన ప్రఖ్యాత రంగస్థల నటులు ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ గౌరవాధ్యక్షులు శ్రీ గుమ్మడి గోపాలకృష్ణ, సుప్రసిద్ధ ఆశుకవి, శతావధాని తెలుగు సాహిత్యదిగ్గజం డాక్టర్ జి. దత్తాత్రేయశర్మకాగా ప్రముఖ విద్యావేత్త, స్వర్ణ పథక గ్రహీత డాక్టర్ కిలాంబి జ్యోతిర్మయితో పాటు తన విభిన్న రచనల ద్వారా సమాజంపై ఎంతో ప్రభావం చూపిన విశిష్ట రచయిత, సాహితీవేత్త, డాక్టర్ బీవీ. పూర్ణచందర్‌ను జస్టిస్ శ్రీ శివశంకర్‌రావు శ్రీ సీతారామ పట్టాభిషేక జ్ఞాపిక, శాలువా, ప్రశంసా పత్రం, నగదుతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి, సంప్రదాయాల్లో ఆధ్యాత్మిక చింతనకు ప్రాధాన్యత ఉందని, ఖండాంతరాలు దాటినా దేశం పట్ల గౌరవం ఉండాలన్నారు. యువత మాతృభూమి పై ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని వారు పిలుపునిచ్చారు. •

### హార్వర్డ్ అంతర్జాతీయ సదస్సులో ...

# వెలమ తేజం డా॥ జగదీశ్వర్ రావు



**విద్యావేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి, సౌమ్యులు, మృధుభాషి, పరిశోధకులు ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డా॥ వీరనేని జగదీశ్వర్ రావు అమెరికాలోని ప్రతిష్టాత్మక హార్వర్డ్ ఎంఐటి విశ్వవిద్యాలయంలో అకాడమిక్ డిసిప్లెన్స్ అనే అంశంపై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొని, ప్రాచీన కాలం నుండి నేటి వరకు విద్యావిధానంలో వస్తున్న మార్పులు చేర్పులు అనే అంశంపై పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. ఈ లెర్నింగ్ కంటెంట్‌లపై గత పదేళ్ళుగా వీరు పరిశోధనలు చేస్తున్నారు. మే 28 నుండి జూన్ 1వ తేది వరకు జరిగిన అంతర్జాతీయ సదస్సులో మెరిసిన వెలమ తేజం శ్రీ వీరనేని జగదీశ్వర్ రావు కేరీర్‌పై ప్రత్యేక కథనం.. మీ కోసం...**

పోరాటాల పురిటిగడ్డ, సహజ వనరుల రత్నగర్భ, ఎన్నో చారిత్రాత్మక విశేషాలను తన గర్భంలో దాచుకొన్న నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం షేర్ బావిగూడ గ్రామంలో 1965 ఫిబ్రవరి 24న శ్రీ వీరనేని పిచ్చేశ్వర్ రావు, స్వర్గీయ సుశీలమ్మ దంపతులకు జన్మించిన శ్రీ వీరనేని జగదీశ్వర్ రావు 2009 జనవరి 17 నుండి ఎడ్యుకేషనల్ మల్టి మీడియా రీసెర్చ్ సెంటర్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

1989లో ఎం.ఏ. సోషియాలాజీలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రులయ్యారు. 1990లో తెలంగాణ ప్రాంతంలో బంజార తెగలో సామాజిక ఆర్థిక మార్పులు అనే అంశంపై ఎం.ఫిల్ చేశారు. 1993లో పూణెలోని ఫిలిమ్ టివి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియాలో ఫిలిమ్ అప్రిసియేషన్‌పై సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేశారు. ముంబాయిలోని టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ నుండి 1994 - 95లో రీసెర్చ్ మెథడాలజీ నందు సర్టిఫికెట్ కోర్సు చేశారు. 1997లో ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ఇళ్ళ నిర్మాణ పథకం, సోషలాజికల్ రాంఫికేషన్స్ అనే అంశంపై పిహెచ్‌డి చేశారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఇ.ఎం.ఆర్.సిలో పరిశోధకులుగా 29 ఏళ్ళ అనుభవముంది. 1989-1991 వరకు వీరు రీసెర్చ్ ఆఫీసర్‌గా ఉస్మానియా విశ్వవిద్యాయంలోని రీజినల్ సెంటర్ ఫర్ అర్బన్ ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్‌లో పనిచేశారు. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజిలో 1991 నుండి 1992 వరకు ప్రాజెక్టు అసోసియేట్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. సోషియాలాజీలో అండర్ గ్రాడ్యుయేషన్, పిజి కోర్సులను బోధించే అనుభవం ఉంది. ఏడుగురు పిహెచ్‌డి విద్యార్థులకు రీసెర్చ్ గైడెన్స్ ఇస్తు పర్యవేక్షిస్తున్నారు.

అమెరికా,చైనా, సింగపూర్, హాంకాంగ్, మకావ్, థాయ్‌లాండ్ దేశాలలో పర్యటించారు. దూరవిద్యా విధానానికి సంబంధించి పిజి స్థాయిలో కోర్సు రైటర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. తెలంగాణ ఉద్యమ సందర్భంగా న్యాయం కోసం తెలంగాణ నిరీక్షణ అనే ఇతివృత్తంగా డాక్యుమెంటరీ ఫిలిమ్‌ను ఆంగ్ల, తెలుగు భాషలలో రూపొందించారు. శ్రీ వీరనేని జగదీశ్వర్ రావు ఇస్రోలో డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటి ఎక్స్‌టర్నల్ ఎక్స్‌పర్ట్ మెంబర్‌గా పని చేశారు. మహా



## హార్వర్డ్ విశ్వవిద్యాయంలో డా॥ వీరనేని జగదీశ్వర్ రావు ప్రసంగం



ప్రాచీనకాలంలో భారతదేశంలో విద్యనేది కేవలం గురువు శిష్యుడి మధ్య మాత్రమే ఉండేది. అప్పటి విద్య ఎక్కువగా మతపరమైన నైతిక విషయాలపై మాత్రమే సాగేది. అది కూడా మాట్లాడటమేతప్ప రాయడమనేది ఉండేది కాదు. అలా కొన్ని శతాబ్దాల తర్వాత భారతదేశంలో రాతకు ప్రాధాన్యత ఏర్పడింది. రాతకు ప్రాధాన్యత వచ్చిన తర్వాత కూడా మధ్యయుగం మొత్తం విద్య మతపరమైన నైతిక విషయాలకే పరిమితం అయింది. ఇక వలస పరిపాలకులు భారత దేశంలోకి ప్రవేశించాక స్థానిక భాషలను నిర్లక్ష్యంచేసి వారి పరిపాలనకు అనుగుణంగా ఉండేలా ఆంగ్ల భాషను ప్రోత్సహించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నిర్మాణాత్మక విద్యావ్యవస్థ ఏర్పడింది. ఆ వ్యవస్థ ప్రాంతీయ, ఆంగ్ల భాషలను సమతూకం చేసింది. అయితే స్వాతంత్ర్యం సాధించి 70 ఏళ్ళు దాటినప్పటికి, ఇప్పటికి భారతదేశంలోని అనేక ప్రాంతాలకు విద్య చేరటం లేదు. ఆల్ ఇండియా సర్వే ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రకారం ఉన్నత విద్యలో భారతదేశ స్థూలనమోదు నిష్పత్తి 25.8 శాతంగానే ఉంది. విద్య అనేది మనిషికి ఆయుధం వంటిది. కేవలం విద్యమాత్రమే మనిషిని విజయపథంలో నడిపిస్తుంది. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా విద్య చేరాలంటే ఆన్‌లైన్ విద్యా విధానంపై దృష్టి సారించాలి. స్థూల నమోదు నిష్పత్తి పెరగటానికి ఆన్‌లైన్ విద్య ఉత్తమ మార్గం. పేదరికంతో పోరాడాలంటే అక్షరాస్యత అనేది అత్యవసరం. అక్షరాస్యత లేకుండా భారతదేశం పేదరికంతో పోరాడలేదు. ప్రభుత్వం ఈ దిశగా అడుగులు వేస్తే మంచి ఫలితాలుంటాయి. టెక్నాలజీ ఆధారిత విద్యా వ్యవస్థ ఆన్‌లైన్ విద్యావ్యవస్థను గ్రామీణ ప్రాంతాలకు సైతం తీసుకెళ్ళడం ద్వారా భవిష్యత్‌లో మెరుగైన సమాజాన్ని చూడవచ్చు. ప్రస్తుతం డిజిటల్ కమ్యూనికేషన్ ప్రపంచాన్ని శాసిస్తుంది. విద్యావేత్తలకు అభ్యాసకులకు ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ సరికొత్త డిజిటల్ ప్రపంచాన్ని అందిస్తున్నందున భారతదేశంలోను దీన్ని మరింత అభివృద్ధి చేయడానికి ముందడుగు వేయాలి.



రాష్ట్రంలోని నాందేడ్ స్వామి రామానంద తీర్థ మరట్వాడ విశ్వవిద్యాలయ సెలక్షన్ కమిటి ఎక్స్‌టర్నల్ ఎక్స్‌ఫర్ట్ మెంబర్‌గా ఉన్నారు.

వీరు వ్రాసిన అనేక వ్యాసాలు ప్రతిష్టాత్మక దిన పత్రికలు ది హిందు, ఏ.పి. టైమ్స్, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతిలలో ప్రచురితమయ్యాయి. హైదరాబాద్ నుండి వెలువడుతున్న ది ప్లెడ్జ్ దిన పత్రికకు గౌరవ ప్రత్యేక ప్రతినిధిగా సేవలందించారు. జాతీయ స్థాయి వార పత్రిక సందేశ్‌కు రిపోర్టర్‌గా సేవలందించారు. న్యూ ఢిల్లీ నుండి వెలువడె ప్రొఫెషనల్ టైమ్స్ జాతీయ మాస పత్రికకు గౌరవ సభ్యులుగా సేవలందించారు.

2014లో జరిగిన ఎన్నికలలో ప్రీపోల్ సర్వే రిపోర్టు తయారు చేశారు. మల్కాజిగిరి, సికింద్రాబాద్ లోక్‌సభ స్థానాలకు జరిగిన ఎన్నికల నివేదికలను రూపొందించారు. 2014 ఎన్నికలకు సంబంధించిన ఎగ్జిట్‌పోల్ సర్వే కూడా నిర్వహించారు. వీరి కలం నుండి 17 పబ్లికేషన్స్ వచ్చాయి. 21 పరిశోధనా పత్రాలను సమర్పించటమే కాకుండా, జాతీయ స్థాయిలో నిర్వహించిన 18 సెమినార్లు, వర్కుషాపు, కాన్ఫరెన్స్‌లలో పాల్గొన్నారు. 12 అంతర్జాతీయ సమావేశాలలో పాల్గొన్న శ్రీ వీరనేని జగదీశ్వర్ రావు ఎన్ఎంఇ – ఇసిటి ప్రాజెక్టు సభ్యులుగా 2012 నుండి 2015 వరకు ఉన్నారు.

మంచి పోరాటపటిమ, వాక్చాతుర్యం, రాజకీయ చతురత కలిగిన వీరు తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. తెలంగాణకు జరిగిన అన్యాయాలపై గళమెత్తారు. 1987–1989 మధ్య కాలంలో వీరు ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం అధ్యక్షులుగా

విద్యార్థి సమస్యలపై విలక్షణ పోరాటం చేశారు. నల్గొండ కళాశాల విద్యార్థి సంఘ అధ్యక్షులుగా కూడా ఉన్నారు. విద్యార్థి దశ నుండి రాజకీయ, సామాజిక చైతన్యాన్ని కనబరిచిన శ్రీ వీరనేని జగదీశ్వర్ రావు 1990లో జలసాధన సమితి పేరిట ఫ్లోరైడ్ సమస్యలపై తనదైన శైలిలో ఉద్యమం చేయడం విశేషం. ఉన్నత విద్యారంగంలో దేశం ఎంతో పురోభివృద్ధి సాధించాల్సి ఉందని చెప్పారు. హార్వర్డ్ విశ్వవిద్యాయంలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో 50 దేశాల నుండి వివిధ రంగాలలో నిష్ణాతులైన 1018 మంది పరిశోధనా పత్రాలను సమర్పించారని శ్రీ జగదీశ్వర్ రావు వెలమ వైజయంతికి తెలిపారు.

**ప్రొ.జగదీశ్వర్ రావు రాజకీయ నేపథ్యం:** 1982-83 ఏబివిపి నల్గొండ టౌన్ యూనిట్ కార్యదర్శిగా ఉన్నారు. 1983 -85 వరకు నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి కార్యదర్శిగా పని చేశారు. 1986 - 87 వరకు యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ సోషల్ సైన్సెస్ మేనేజ్‌మెంట్‌కు లిటరరీ సెక్రటరీగా పని చేశారు. 1987-89లో ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘ అధ్యక్షులుగా ఉన్నారు. 1989-90 వరకు ఆల్ ఇండియా ఎలెక్టెడ్ రిప్రజెంటెటీవ్ అసోసియేషన్ న్యూఢిల్లీకి ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. 1990-92లో ఆంధ్రప్రదేశ్ రీసెర్చ్ స్కాలర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యులుగా ఉన్నారు. 1992లో ఏర్పాటు చేసిన జలసాధన సమితి సలహాదారునిగా వ్యవహరించి నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు నాగార్జునసాగర్ నీటిని ఇవ్వాలని పోరాటం చేసి ప్రజలలో చైతన్యం కల్గించారు. 1995-99 వరకు ఆంధ్రప్రదేశ్ తెలుగు యువత ప్రత్యేక ఆహ్వానితులుగా ఉన్నారు. 2000-2002 వరకు మానవ హక్కుల సంఘం కార్యదర్శిగా సేవలందించారు. 2002-2004 వరకు వనవాసి కళ్యాణ్ ఆశ్రమ ప్రచార కార్యదర్శిగా సేవలందించారు. 2004-2014వరకు ఉస్మానియ విశ్వవిద్యాలయ ఫోరం ఫర్ తెలంగాణకు కో-కన్వీనర్‌గా ఉన్నారు. 2007-2010 వరకు ఉస్మానియా ఫ్యాకల్టీ క్లబ్ గౌరవ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2008-2011 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎడ్యుకేషనల్ మల్టీ మీడియా రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్‌గా ఉన్నారు.

**ఘన సన్మానం:** హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రతిష్టను ఇనుమడింపచేసి ప్రాచీనకాలం నుండి నేటి వరకు విద్యావిధానంలో వస్తున్న మార్పులపై పరిశోధనలు చేస్తున్న ప్రొఫెసర్ జగదీశ్వర్ రావును విశ్వవిద్యాలయ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఏఐఎస్ఎఫ్ కాంపెల్లి శ్రీనివాస్, పిడిఎస్‌యు రంజిత్, గడ్డం శ్యామ్, నిరుద్యోగ ఫ్రంట్ చనగని దయాకర్, ఎస్ఎఫ్ఐ గణేశ్, టిఎస్‌యు కృష్ణ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు వీరి సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు.

వీరికి సహధర్మచారిణి శ్రీమతి లావణ్యతో పాటు ఒక కుమార్తె చందన, కుమారుడు తేజవర్ధన్ రావులున్నారు. వీరి సహధర్మచారిణి శ్రీమతి లావణ్య ఇబ్రహీంపట్నంలోని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఉన్నత విద్యావంతురాలైన శ్రీమతి లావణ్య డాక్టరేట్ ఇన్ ఎడ్యుకేషన్ చేశారు. వీరి కుమార్తె చందన అమెరికాలోని నార్త్ కరోలినా స్టేట్ యూనివర్సిటీ క్యాలిలో ఎం.ఎస్ చేస్తున్నారు. కుమారుడు శ్రీ తేజవర్ధన్ రావు సివిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. •

JD Rao
9989781888

(FREE SERVICE ONLY)

GAAYATHREE
Velama Marriage Bureau

'Iam not a Creator just Introducer'

# 10-3, Plot No. 14, East Maredpally, Mahendra Hills, Sec-bad.
E-mail: gaayathreemarriagebureau@gmail.com

### అదిలాబాద్ జిల్లా భారతీయ వెలమ సంఘం ఆధ్వర్యంలో ...

# కార్యవర్గాల పదవీ ప్రమాణ స్వీకారం, సర్వసభ్య సమావేశం



వెలమ బంధువులంతా అన్ని రంగాలలో రాణించాలని శాసన మండలి సభ్యులు, ఐవా అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు పిలుపునిచ్చారు. 2019 జూన్ 5వ తేదీన ఆదిలాబాద్ జిల్లా సెంట్రల్ కమిటీ, ప్రాంతీయ కమిటీల సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో శ్రీ భానుప్రసాద్ రావు మాట్లాడుతు వెలమ సామాజిక వర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేని కృషి చేస్తానన్నారు. వెలమలంటే ధనికులనే భావన తగదన్నారు. మన సామాజిక వర్గంలోని దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న వారెందరో ఉన్నారన్నారు. వీరిని ఆర్థికంగా ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను వెలమ బంధువులకు అందేలా చూస్తానని శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు తెలిపారు. ఆదిలాబాద్ కేంద్రంగా ఉన్న సంఘాల పటిష్టతకు అవసరమైన నిధులు సమకూర్చుతామన్నారు.

'ఐవా' ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్‌రావు మాట్లాడుతు ఆదిలాబాద్ సెంట్రల్ కమిటి, కిన్వట్, పాంద్ర, కవడ ప్రాంతీయ కమిటీలను పటిష్టం చేయడానికి ఐవా సంపూర్ణ సహకార మందిస్తుందన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో వెలమ బంధువులు పురోగతి సాధించేందుకు తనవంతు సహకారముంటుందన్నారు. గ్రామాలలో ప్రతిభ ఉండి పేదరికం వల్ల చదువును కొనసాగించలేని వెలమ సామాజిక వర్గానికి చెందిన పేద విద్యార్థులకు చేయూత నందించాలనే సదుద్దేశంతో ఐవా ప్రతిష్టాత్మకంగా "అడాప్ట్ ఏ స్టూడెంట్" పథకాన్ని అమలు చేస్తున్నది. కావున అలాంటి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని శ్రీ శ్రీకాంత్ రావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ ఛైర్మెన్ శ్రీ రంగినేని మనీషా మాట్లాడుతు పేద వెలమ బంధువులకు ఎలాంటి






సహకారం అందివ్వటానికైనా సిద్ధమన్నారు.

అంతకుముందు ఎన్నికల అధికారులు 2019-21 కాలానికి ఎన్నికైన సెంట్రల్ కమిటి, ప్రాంతీయ కమిటీల సభ్యులచేత పదవీప్రమాణ స్వీకారం చేయించారు. ఆదిలాబాద్ సెంట్రల్ కమిటి అధ్యక్షులుగా శ్రీ ఎన్. వెంకట రావు, కార్యదర్శిగా శ్రీ టి. ప్రకాశ్‌రావు, కోశాధికారిగా శ్రీ సిహెచ్ మహేశ్, కార్యవర్గ సభ్యులుగా శ్రీ ఎన్ గిరీష్, శ్రీ టి. కిరణ్ రావు, శ్రీ ఇ. నర్సింగ రావుల చేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రాంతీయ కమిటీలలో భాగంగా ఆదిలాబాద్ ప్రాంతీయ కమిటి అధ్యక్షులు శ్రీ టి.జగ్గన్న, కార్యదర్శి శ్రీ ఎం మనోహర్, పాండ్ర కావడ ప్రాంతీయ కమిటి అధ్యక్షులుగా శ్రీ బి.రమేష్, కార్యదర్శిగా శ్రీ ఎస్. జయంత్, కిన్వట్ ప్రాంతీయ కమిటీ అధ్యక్షులుగా శ్రీ డి.సంతోష్, కార్యదర్శిగా శ్రీ ఎం. కునాలలచేత ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా సెంట్రల్ కమిటి అధ్యక్షులు శ్రీ నెమ్మనివార్ వెంకటరావు మాట్లాడుతు సంఘం ఆధ్వర్యంలో త్వరలోనే సామూహిక వివాహాలు, హాస్టల్ నిర్మాణం లాంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. ముఖ్య అతిథి శాసన మండలి సభ్యులు, ఐవా అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐవా ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, సెంట్రల్ కమిటి కార్యదర్శి శ్రీ ప్రకాశ్, కోశాధికారి శ్రీ మహేశ్,ఆదిలాబాద్ కమిటి అధ్యక్షులు శ్రీ జగ్గన్న, కార్యదర్శి శ్రీ మనోహర్ తదితరులు పాల్గొన్నారు. •

AIVA వారు నిర్మించిన
పాలెపు ఆండాళమ్మ - రాజేశ్వర్ రావు
వెలమ చౌల్ట్రీ, వేములవాడలో



A/C మరియు
NON A/C రూముల
వసతి సౌకర్యం
అందుబాటులో ఉంది.



సంప్రదించాల్సిన నెం: 9949464262, 9948638373, 9989121234
అఖిల భారత వెలమ సంఘం
హిమాయత్‌నగర్, హైదరాబాద్, ఫోన్ నెం : 040-27637694

## హఫీజ్‌పేటలో శ్రీదేవి పిండివంటల ...

# రిటేల్ ఔట్‌లెట్ ప్రారంభం



మియాపూర్ మంజీరా పైపులైను రోడ్డు వినాయక నగర్ హఫీజ్‌పేటలో శ్రీదేవి తెలంగాణ పిండి వంటకాల రిటేల్ అవుట్‌లెట్‌ను శేరిలింగంపల్లి శాసన సభ్యులు శ్రీ అరికెపూడి గాంధీ, మాజీ మంత్రివర్యులు శ్రీ జూపల్లి క్రిష్ణారావు, స్థానిక కార్పోరేటర్ శ్రీమతి పూజిత అతిథులుగా హాజరై ప్రారంభించారు. జంట నగరాలకు సుపరిచితమైన శ్రీదేవి తెలంగాణ పిండి వంటకాలకు మంచి ఆదరణ లభిస్తుందని సంస్థ వ్యవస్థాపకురాలు శ్రీమతి వంగపల్లి సావిత్రమ్మ వెలమ వైజయంతికి తెలిపారు. రుచి, శుచికి పెట్టింది పేరైన తమ రిటేల్ ఔట్‌లెట్‌ల పట్ల జంటనగరాల ప్రజలు చూపిస్తున్న మక్కువకు కృతజ్ఞతాభివందనాలు తెలియ జేస్తున్నానన్నారు.

తెలంగాణ పిండి వంటకాలతో పాటు నోరూరించే పచ్చళ్ళ పట్ల కూడా ప్రజలు మక్కువ చూపుతున్నారన్నారు. శ్రీమతి వంగపల్లి సావిత్రమ్మ కుమారుడు శ్రీ వంగపల్లి రమేశ్ రావు వీరి సహధర్మ చారిణి రేణుకలు నగరంలోని రిటేల్ ఔట్‌లెట్‌లను పర్యవేక్షిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కార్పోరేటర్ శ్రీ జూపల్లి సత్యనారాయణ రావు, ఐవా ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, ఐవా మాజీ కార్యవర్గ సభ్యులు శ్రీ వాల హరీష్‌రావు, శ్రీ శ్రీనివాస రావు, శ్రీ శ్రీనివాస్ యాదవ్‌లతో పాటు పెద్దసంఖ్యలో వెలమ బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.●



### దానిమ్మ



దానిమ్మను మన రోజువారి ఆహారంలో భాగంగా చేసుకుంటే వృద్ధాప్యాన్ని దరిచేరకుండా చేసే గుణాలు ఇందులో పుష్కలంగా ఉన్నట్లు తాజా పరిశోధనలో తేలింది. వయసు పెరుగుతున్న కొద్దీ శరీరంలోని కణ జాలం బలహీన పడుతుంది. జీవకణంలో కీలకమైనది మైటోకాండ్రియా. కణంలో శ్వాస నిశ్వాస ప్రక్రియ నిర్వహించడం, శక్తిని ప్రోది చేయడం దీని పని. రాను రాను ఈ వ్యవస్థ సత్తువ కొల్పోతుంది. ఫలితంగా జీవకణం గతంలో ఉన్నంత ఉత్తేజంగా ఉండలేదు. ఈ కారణంగానే యవ్వనంలో దేహదారుఢ్యంతో ఉన్న కండల వీరులు కూడా వృద్ధాప్యంలో కండలు కరిగి బలహీనంగా కనిపిస్తుంటారు. మైటోకాండ్రియాలు బలహీనపడటం వల్లే వణకు రోగం కూడా వస్తుందట. అయితే దానిమ్మ పండ్లలో ఉండే 'యురోలిథిన్ ఏ' అనే పదార్థం జీవకణాల్లోని శక్తి కేంద్రాల పనితీరును ద్విగుణీకృతం చేస్తున్నట్లు తేలింది. స్విట్జర్లాండ్‌లోని 'ఇకొలె పాలిటెక్నిక్ ఫెడరల్ డెలౌసనె' – ఈపిఎఫ్ఎల్ సంస్థ ఎలుకలపై ప్రయోగాత్మకంగా పరీక్షించి మరీ సత్ఫలితాలు రాబట్టారు.

– అంతర్జాలం నుండి...



## అందం-ఆరోగ్యం కొరకు మహిళలకు ...

# పోషక ఆహారం..!

*మహిళలు తమ ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా ఇళ్ళు, పిల్లలు, సంసారం అనే బాధ్యతల్లో పడి వేళకు సరైన పోషకాహారం తీసుకోకపోవడం వలన వారిలో అనేక ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. ఇంటికి వెన్నుముకగా వ్యవహరించే 'ఆమె' ఆరోగ్యాన్ని కూడా కాపాడడం మనందరి బాధ్యత. మహిళలలో ఎక్కువ వచ్చే కాల్షియం లోపం వల్ల చాలా సమస్యలను ఎదురుకొంటుంటారు. అలాగే సమయపాలన లేకుండా ఆహారం తీసుకోవడం వలన జీర్ణ సంబంధమైన సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. ఇక్కడ మహిళామణులు ఒక విషయం గుర్తుంచుకోవాలి. మనం ఆరోగ్యంగా ఉంటేనే ఇళ్ళు, కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని...*

స్త్రీలు పోషకాహారంలో అవసరాలను బట్టి వారి జీవన దశలను బట్టి మార్పు ఉంటుంది. బాల్యం, కౌమారం, గర్భిణి,బాలింతలు, మొనోపాజ్, మధ్య దశలో శరీరంలో జరిగే హార్మోన్స్‌లో మార్పు వల్ల కూడా వీరికి రకరకాల పోషక పదార్థాలు మేళవింపులో అవసరం ఉంటుంది. స్త్రీలు మధుమేహం, రక్తహీనత, ఆస్టియోపోరోసిస్ లాంటి సమస్యలకు ఎక్కువగా గురవుతుంటారు.

స్త్రీల యొక్క ఆరోగ్యానికి పోషకాహారం చాలా మేలైన ఆహారం తీసుకోవడం వల్ల ముందుముందు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా ఆనందంగా జీవితాన్ని గడుపవచ్చు. స్త్రీకి ఆరోగ్యం చాలా అవసరం. అందులో పోషకాహారం వారి జీవన శైలికి, శరీర ధారుద్యానికి చాలా అవసరం. కాబట్టి పోషకాలు, ఆయా దశలకు అనుగుణంగా పోషకాహారంలో మార్పులు, జాగ్రత్తలు అవసరం.

16 సంవత్సరాల వయసులో చలాకీగా ఉండాలి. చురుకుదనానికి చిరునామా కావాలి. ఆపై 30 సంవత్సరాల వరకూ చదువు,ఉద్యోగం, పెళ్లీ, పిల్లలూ ఒక్కొక్కటిగా బాధ్యతలు పెరిగిపోతాయి. అన్ని పనులు తనే చేయడం తప్పనిసరి. కానీ 25 సంవత్సరాలలోపు మహిళలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారని అధ్యాయనాలు చెబుతున్న వేళ అన్ని పనులూ సక్రమంగా చేసుకుంటూ, ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలంటే సరైన పోషకాహారం తీసుకోవాలి. ఆహార నియమాలను పాటించాలి.

మరీ లావుగా ఉండకూడదు. మరీ బక్క పలుచగా ఉన్న బాగుండదు. వయసుకు తగ్గ బరువూ, ఎత్తుకు తగ్గ శరీరాకృతీ ఉండాలి. అప్పుడే అందం, ఆకర్షణ, ఆరోగ్యం. కానీ మన దేశంలో అమ్మాయిలకు ఇలా ఉండటం సాధ్యంకావడం లేదని తాజా అధ్యయనం తెలిపింది. భారత్‌లో అమ్మయిలను ఇప్పుడో కొత్త సమస్య వేధిస్తోంది. అయితే మరీ లావయిపోతున్నారు. లేదంటే మరీ పీలగా తయారవుతున్నారు. మధ్యస్థంగా ఉండే అమ్మాయిల సంఖ్య గత కొన్నేళ్లలో భారీగా పడిపోయింది. అని హార్వర్డ్ టోరాటో విశ్వవిద్యాలయాల సర్వే వెల్లడించింది.




**Dr. Janaki Srinath Puskuri**
Asst. Professor
Prof. Jayasankar Agricultural University
Ph: 040 - 66637910 / 66637920

డైటింగ్ వల్ల కంటే సరైన పోషకాహారం తీసుకోని కారణంగానే అమ్మాయిలు తక్కువ బరువుంటున్నారనీ, 25 సంవత్సరాల లోపు వారిలో ఈ సమస్య మరీ ఎక్కువనీ తెలిపారు అధ్యయన కర్తలు.

ఇంటర్ పూర్తయి 18 సంవత్సరాలు వచ్చేసరికి అమ్మాయిలల్లో శారీరక మార్పులన్నీ జరిగిపోతాయి. హార్మోన్స్ పనితీరు చురుగ్గా మారుతుంది. చదువు, ఇంటి పనులు, సినిమాలకు, స్నేహాలకు సమయం కేటాయించడాలు... క్షణం తీరిక ఉండదు. పరీక్షలూ, పోటీ పడటాలూ, స్నేహితులతో పోల్చుకోవడాలు, భవిష్యత్ ఆలోచనలతో ఒత్తిడికి గురయ్యే ఈ వయసులో శరీరానికి

తగినన్ని కెలరీలు అందాలి. అందుకు సరైన పోషకాహారం తీసుకోవడం చాలా అవసరం. మేలు చేసే కార్బోహైడ్రేట్లూ, కొవ్వులు, ప్రోటీన్లు అందేలా చూసుకోవాలి. జంక్‌ఫుడ్‌కి జయహో అనకుండా గోధుమలు, ఓట్స్, హోల్‌వీట్ బ్రెడ్, చిక్కుడు జాతి గింజలు, కొవ్వు తక్కువ ఉండే పాల ఉత్పత్తులు, కోడిగుడ్లు, చేపలు ఎక్కువగా తీసుకోవాలి. పండ్లు ఎంత ఎక్కువగా తింటే అంత శక్తి. అలాగే రోజు తినే ఆహారంలో తృణధాన్యాలు, పప్పుదినుసులు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. టీవి, ఇంటర్‌నెట్‌లు, ఛాటింగ్‌లో టీనేజర్ తెలియకుండానే చాలా సేపు కూర్చోబెట్టేస్తాయి.




పెళ్లి చేసుకొని మరిన్ని బాధ్యతలు చేపట్టే వయస్సులో ఆహార నియమాన్ని నిర్లక్ష్యం చేస్తే ఆ ప్రభావం భవిష్యత్తులో అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. పోషకాహార లోపంతో ఎదురయ్యే ప్రధాన సమస్య రక్తహీనత. హార్మోన్స్ అసమతుల్యతవల్ల అవాంఛిత రోమాలు, శరీరాకృతి అసహజంగా మారిపోవడం, నడుము భాగంలో అధిక కొవ్వు, మొటిమలు వంటి సమస్యలు చుట్టుముడతాయి. ఏవో మందులు వాడాము. కొంతకాలం పోయాక అవే తగ్గుతాయి అని లైట్ తీసుకుంటే ఇవన్నీ పెళ్లయ్యాక ప్రభావం చూపిస్తాయి. గర్భం ధరించడంలో ఇబ్బందులూ.. నవమాసాల వేళ అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు ఎదురవుతాయి. బిడ్డ తక్కువ బరువుతో పుట్టడంతోపాటు ఎదుగుదల సరిగా ఉండదు. ఆ తరువాత ఒంట్లో కొవ్వు పేరుకుపోయీ, ఎముకల సాంద్రత తగ్గి, కండరాలు శక్తికోల్పోయి అనారోగ్యాలు బాధపెడతాయి. ముందే మేలుకుని ఆయా వయసులలో చేసే పనికి తగిన పోషకాహారం తీసుకుంటే ఆరోగ్యభాగ్యం సొంతమవుతుంది.

చురుగ్గా ఉండే కాలేజ్ వయసులో ప్రధానంగా అందాల్సిన పోషకాలంటే ఇనుము, ఫోలిక్ యాసిడ్, బి కాంప్లెక్స్, సి విటమిన్. 18 సంవత్సరాల అమ్మాయికి రోజు తీసుకునే ఆహారంలో 270 గ్రాముల గింజధాన్యాలు లేదా తృణధాన్యాలు, 250 గ్రాముల కూరగాయలు, 100 గ్రాముల పండ్లు, పాలు, పెరుగు, పన్నీర్‌లాంటి పాల పదార్థాలు తీసుకోవాలి. పాలలో 20 గ్రాముల చెక్కర కలిపి తీసుకుంటే సరిపోతుంది.

రెండు పదులు దాటి ఇంటి పనులు, ఉద్యోగ బాధ్యతల్లో మునిగిపోయిన చాలా మందికి కలిగే సందేహం రోజుకు ఎన్ని కెలరీలు తీసుకోవాలి అని. జీవన విధానం, శరీర బరువును బట్టి దీనిని నిర్ణయించుకోవాలి. 40 కిలోల బరువు ఉంటే 1500 కెలరీలు సరిపోతాయి. చురుగ్గా ఉన్నవారు, గర్భిణీలు 2300 కెలరీలు తీసుకోవాలి. గర్భిణిగా ఉండగా తీసుకోవాల్సిన అదనపు కెలరీలు సరైన పోషకాల నుంచి ఎంచుకోవాలి. ముఖ్యంగా ఫోలిక్‌యాసిడ్ అధికంగా ఉండే చిలగడదుంపలూ, క్యాబేజ్, పాలకూర, ఆలుగడ్డ, సోయా, బాదం, గుడ్లు, పాలు నుంచి స్వీకరించాలి. ఇక సాధారణంగా 60 కిలోల బరువుండి తక్కువ పని చేసేవాళ్లకు 2000 కేలరీలు, మరీ చురుగ్గా ఉన్న వారు 3000 దాకా కెలరీలు తీసుకోవచ్చు.70 కిలోల బరువుండి ఏ మాత్రం పనిచేయకపోతే 2200 కేలరీలు సరిపోతాయి. బరువు తగ్గాలనుకుంటే శరీరాకృతి, బిఎమ్ఐ దృష్టిలో పెట్టుకోవడం తప్పనిసరి. ఏమీ తినకుండా ఉపవాసాలు ఉండటం మాత్రం సరికాదు.

**ఎముకల పుష్టికి:** పాలు, పాల ఉత్పత్తులు, రాగులు, చేపలు ఎక్కువగా తీసుకోవాలి. వాటిల్లో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది.

**రక్తహీనత రాకుండా:** జిఎల్‌వి (ఆకుకూరలు), గుడ్లు, మాంసం తీసుకోవాలి. ఇనుము శరీరానికి అందాలంటే విటమిన్ సి కూడా తీసుకోవాలి. నిమ్మజాతి పండ్లతో పాటు టోమాటో, కీర లాంటివీ సి విటమిన్‌ని అందిస్తాయి. లేదా 1గ్లాస్ నిమ్మరసం తాగితే మంచిది.

**స్థూలకాయం:** ప్రాసెస్ చేయని పదార్థాలు, పండ్లు, తృణధాన్యాలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి. వాటి వల్ల శరీరానికి పీచుతోపాటు అనవసరమైన కొవ్వు పెరగకుండా ఉంటుంది.

**యాభైలో ఉల్లాసానికి హలో..!** పరుగులు పెట్టే వయసుకు పగ్గాలు వేయడం సాధ్యంకాని పని. అలాగని ఉదాసీనంగా ఉండిపోతే నిలువునా నిరాశలో మునిగిపోతాం. ఇల్లు, పిల్లలు, కుటుంబ బాధ్యతలతో కరిగిన కాలాన్ని వెనక్కి తీసుకోలేకపోయినా

క్రమం తప్పని వ్యాయామం, చక్కని పోషకాహారం, ఆశావాహ దృక్పథంతో ఐదు పదుల వయసులోనూ ముప్పైలో ఉన్నంత హుషారుగా జీవించవచ్చు.

చదువు, ఉద్యోగం, సంపాదన వీటికి ప్రాధాన్యం పెరిగిపోతుంది. అందుకోసం కేటాయించే సమయమూ అధికమవుతుంది. మరి వ్యక్తిగత ఆసక్తులు, ఆరోగ్యానికి వెచ్చించే సమయం విషయానికొస్తే... ఐదు పదుల వయస్సులో బాధ్యతల నుంచి కాస్త ఉపశమనం దొరికాక అప్పుడు వాటి గురించిన ఆలోచనలు ఊపందుకుంటాయి. మెరుపు కోల్పోతున్న చర్మం.., ముసురుకొంటున్న అనారోగ్యాలు.., వెన్నంటుతున్న అసంతృప్తి గురించి అప్పుడు యోచనలు తీవ్రమవుతాయి. కానీ ఇది సరైన విధానం కాదంటున్నారు నిపుణులు.

సాధారణంగా నలభయ్యేళ్లు పూర్తయిన మహిళలకు ఎదురయ్యే సమస్యలంటే బరువు పెరగడం, శరీరాకృతిలో మార్పులు, చర్మంలో జీవం కోల్పోయి ముడుతలు పడటం, ముఖంమీద మచ్చలు మనసులో అసంతృప్తిని కలిగిస్తాయి. మోనోపాజ్ స్టేజ్ ఈ సమస్యలకు ఓ కారణమైతే జీవక్రియలు మందగించడం హార్మోన్స్ విడుదల తగ్గడం మరో కారణం.

ఈ సమస్యలను జయించాలంటే ఆహారపరంగా కొన్ని జాగ్రత్తలు తప్పని సరిగా తీసుకోవాలి. సాధారణంగా మనం తీసుకునే ఆహారంలో 30% ప్రోటీన్స్, 40% కార్బోహైడ్రేట్స్, 30% కొవ్వు ఉంటుంది. బరువు తగ్గి ఇంతకుముందు శరీరాకృతి రావాలనుకునే వారు కార్బోహైడ్రేట్స్, కొవ్వులకు దూరంగా ఉంటూ ప్రోటీన్స్‌కు చేరువకావాలి. వీటితోపాటు వ్యాయామం చేసే వారికి చక్కని ఫలితం ఉంటుంది. ఈ వయసులో కాల్షియం, ఫైబర్, ఐరన్, ప్రోటీన్, ఏ.,సి.,డి., విటమిన్లు అన్ని సహజ సిద్ధమైన ఆహారం నుంచి అందేట్టు జాగ్రత్తపడటం తప్పని సరి. క్యాలరీస్ తక్కువగా తీసుకోవాలి. ముఖ్యంగా చెక్కెర, ఉప్పు, కొవ్వుల వంటి వాటి జోలికి వెళ్లక పోవడమే మంచిది.

### వ్యాయామంతో మేలెంతో...

వయసు పెరుగుతున్నా ఎటువంటి అనారోగ్యాలు దరిచేరకుండా ఉండాలంటే... పోషకాహారం, క్రమం తప్పని వ్యాయమమే పరిష్కారం అంటున్నారు నిపుణులు. వారంలో 5రోజులు క్రమం తప్పకుండా అరగంటను నడకకు కేటాయించడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయని అధ్యయనాలు తెలుపుతున్నాయి. నిత్యం వ్యాయామం చేయడంవల్ల శ్వాస సంబంధిత ఇబ్బందులు ఉండవు. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. రోజంతా హుషారుగా ఉండగలుగుతారు. ఎముకలు బలంగా ఉండి కండరాలు చురుగ్గా ఉంటాయి. నిత్యం వ్యాయామం చేసేవారిలో ఎముకలు చిట్లడం తగ్గుతుందని అధ్యాయనాలలో తేలింది. 40% వరకు అల్జీమర్స్ వంటి మతిమరుపు సమస్యలు తగ్గుతాయని తేలింది.

అన్నింటికంటే మానసికంగా మార్పును ఆహ్వానించేందుకు సంసిద్ధంగా ఉండాలి. ఆశావహ దృక్పథం కొత్త రక్తాన్ని ఎక్కిస్తుంది. కొత్త ఆలోచనలతో యవ్వనంగా ఉండేట్టు చేస్తుంది. •



# ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ సంఘం కార్యక్రమాలు




**స్వర్గీయ జలగం వెంగళరావు జయంతి:**

ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్ కార్యాలయం జలగం వెంగళరావు భవన్ నందు 4 మే 2019 న ఉదయం 9 గంటలకు మన ప్రియతమ నాయకులు, స్ఫూర్తిప్రధాత, మనందరి ఆరాధ్య దైవం స్వర్గీయ జలగం వెంగళ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా పనిచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారతదేశంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చారని, వారు మన జిల్లా వాసులు కావడం మన అదృష్టమని ఆ స్ఫూర్తితోనే సంఘ భవనానికి వారి పేరు పెట్టడం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి కార్యవర్గ సభ్యులందరు, కుల పెద్దలు అందరూ హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

**స్వర్గీయ జలగం శిరీష జన్మదిన వేడుకలు:**

2 జూన్ 2019న ఉదయం 9 గంటలకు స్వర్గీయ జలగం శిరీష 89వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వర్గీయ జలగం శిరీష చిత్రపటానికి అధ్యక్షులు, మహిళా కమిటీ సభ్యులు, మిగిలిన వారంతా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ జూన్ 2వ తేదిన శిరీష జన్మదిన వేడుకలు జరుపుకొనుట మన అదృష్టమని, కెప్టెన్ రామారావు వారి సతీమణి జ్ఞాపకార్థం ఉపకార వేతనాలు, ల్యాప్‌టాప్‌లు అందిస్తున్నారని వారి కృషిని కొనియాడుట జరిగినది.

**స్వర్గీయ జలగం వెంగళ రావు వర్ధంతి:**

12 జూన్ 2019న స్వర్గీయ వెంగళ రావు 20వ వర్ధంతిని ఘనంగా నిర్వహించుట జరిగినది. ఈ కార్యక్రమానికి ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీ రామడుగు సీతారామారావు, శ్రీమతి గోన శ్రీలతలు మరియు మాజీ అధ్యక్షులు శ్రీ పులిగుండ్ల సురేష్ బాబు తదితరులు హాజరైనారు.

జిల్లా అసోసియేషన్ అధ్యక్షుని ఆధ్వర్యంలో హాజరైన పెద్దలంతా స్వర్గీయ వెంగళ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, వారి సేవలను కొనియాడుట జరిగినది.

ఈ వర్ధంతిని పురస్కరించుకొని ఐవా ఆధ్వర్యంలో 2018-19వ విద్యా సంవత్సరానికి సంబంధించిన ఉపకార వేతనాలు పంపిణీ చేయడం జరిగినది. 2018-19 సంవత్సరానికి మొత్తం 17 మంది పేద విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 8వేల చొప్పున మొత్తం 1 లక్షా 36 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేయుట జరిగింది. విద్యార్థులంతా వాటిని సద్వినియోగ పర్చుకొని చక్కగా చదువుకొని భావి జీవితంలో మీరు తిరిగి సంఘ పురోభివృద్ధికి, అర్హులైన పేద పిల్లలకు సహాయమందించాలని కోరారు. సంఘ పరంగా మన సామాజిక వర్గానికి చెందిన ప్రతి ఒక్కరు సభ్యత్వం స్వీకరించాలని, సంఘానికి, కళ్యాణ మండపం నిర్మాణానికి పెద్దలంతా ఇతోధికంగా సహాయమందించాలని కోరారు.






ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ స్వర్గీయ వెంగళ రావు గారు తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని అంచెలంచెలుగా ఎదిగి ఖమ్మం జిల్లా పరిషత్ ఛైర్మెన్‌గా, రాష్ట్రమంత్రిగా, ముఖ్యమంత్రి మరియు కేంద్రమంత్రిగా పనిచేసి మంచి పరిపాలనదక్షునిగా, పురోగామిగా ఎనలేని సేవలందించి మన సామాజిక వర్గానికి మంచి గుర్తింపు తెచ్చిపెట్టారు. వారు మన జిల్లాకు చెందినవారు కావటం మన అదృష్టమని తెలిపారు.

ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీ రామడుగు సీతారామారావు మాట్లాడుతూ స్వర్గీయ వెంగళ రావు ముఖ్యమంత్రిగా ఉండి మన జిల్లాను ఎంతో అభివృద్ధి చేశారని, ఈనాడు పెద్దలెవరిని పలుకరించినా సాగర్ నీళ్ళు జిల్లాకు తెచ్చిన వ్యక్తిగా గుర్తు చేసుకుంటారని వారి సేవలు శ్లాఘనియమని తెలిపారు. ఉపకార వేతనాలు పొందిన విద్యార్థులంతా చక్కగా చదువుకొని, మంచిగా స్థిరపడి మీరు మరికొంత మందికి సాయం చేసినపుడే సార్ధకత చేకూరుతుందని, మీలో ఎవరైనా గ్రూప్1 సర్వీసులకు కోచింగ్‌కు వెళ్ళినట్లయితే సంఘం మీకు సహాయ సహకారాలు అందిస్తుందని ఆ దిశగా మీరంతా కృషి చేయాలని తెలిపారు.

జిల్లా సంఘ మాజీ అధ్యక్షులు శ్రీ పులిగుండ్ల సురేష్ బాబు మాట్లాడుతూ స్వర్గీయ జలగం వెంగళ రావు సేవలను కొనియాడారు. అదే విధంగా గౌరవనీయులు, పెద్దలు కెప్టెన్ రామారావు గారు ప్రతి ఏటా అర్హులైన పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తూ వారి అభివృద్ధికి సహాయమందిస్తున్నారని, స్కాలర్ షిప్స్ పొందిన విద్యార్థులంతా వారి అభివృద్ధినికి మాకు మరియు కెప్టెన్ గారికి తప్పనిసరిగా తెలుపాలని కోరారు.

ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీమతి గోన శ్రీలత మాట్లాడుతూ స్కాలర్‌షిప్స్ పొందిన విద్యార్థులంతా చక్కగా చదువుకొని, వృద్ధిలోకి రావాలని స్వర్గీయ వెంగళ రావు గారిని, కెప్టెన్ రామారావు గారిని ఆదర్శంగా తీసుకొని కష్టపడి వెలుగులోకి రావాలని,అదేవిధంగా సంఘ పురోభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.

ఇంకా ఈ కార్యక్రమంలో ఉపకార వేతనాలు పొందిన విద్యార్థినీ విద్యార్థులతో పాటు శ్రీ శెట్టిపల్లి శ్రీనివాస రావు, శ్రీ చెలికాని హనుమంత రావులు స్వర్గీయ వెంగళ రావు జిల్లాకు చేసిన సేవలను కొనియాడుతూ నివాళులు అర్పించారు.

## స్వర్గీయ జలగం శిరీష వర్ధంతి:

సంఘ కార్యాలయ భవనంలో జలగం శిరీష హాలు నందు 21 జూన్ 2019న గౌరవనీయులు కెప్టెన్ జలగం రామారావు సతీమణి స్వర్గీయ జలగం శిరీషగారి 25వ వర్ధంతిని ఘనంగా నిర్వహించుట జరిగినది.

శ్రీ చెలికాని హనుమంతరావు స్వాగతోపన్యాసంలో భాగంగా సభాధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు, మహిళా కమిటి కన్వీనర్, ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీమతి గోన శ్రీలత మాజీ అధ్యక్షులు శ్రీ పులిగుండ్ల సురేష్‌బాబు, శ్రీ వెంకట రామ్మోహన్ రావు, శ్రీ శెట్టిపల్లి శ్రీనివాస రావులను వేదిక మీదకు ఆహ్వానించారు.

ముందుగా వేదికపైనున్న పెద్దలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అంతా కలిసి స్వర్గీయ జలగం శిరీష చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. సభాధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు ప్రసంగిస్తూ కెప్టెన్ రామారావు శ్రీమతియైన జలగం శిరీష జయంతి, వర్ధంతి కార్యక్రమాలను పురష్కరించుకొని గత కొన్ని సంవత్సరాలుగా ఉపకార వేతనాలు అందిస్తున్నారని మీరంతా బాగా చదివి ఉన్నత స్థితికి వచ్చి సమాజంలో మీతోటి వారికి సహాయపడినప్పుడే స్వర్గీయ శిరీషకు నిజమైన నివాళి అని తెలిపారు.

మాజీ అధ్యక్షులు శ్రీ పులిగుండ్ల సురేష్‌బాబు మాట్లాడుతూ కెప్టెన్ రామారావు, శిరీష గార్లు మన సామాజిక వర్గంలో ఆర్థికంగా వెనుకబడిన పిల్లల విద్యకై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కృషి చేశారన్నారు. ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీమతి గోన శ్రీలత వందనసమర్పనతో కార్యక్రమం ముగిసింది.

– చెలికాని హనుమంత రావు

శ్రీరస్తు ‧ శుభమస్తు ‧ అవిఘ్నమస్తు

# అఖిల భారత వెలమ సంఘం

3-6-432, హిమాయత్‌నగర్, హైదరాబాద్ -500 029, ఫోన్.నెం. 040-27637694, 27611950



## పద్మనాయక వెలమ



## వివాహ పరిచయ వేదిక

**తేది : 11 - ఆగస్టు - 2019**

**సమయం : ఉ॥11.00 గం॥ నుండి సా॥ 4.00 గం॥ వరకు**

**వేదిక : చెలికాని అచ్యుత రావు హాల్, హిమాయత్ నగర్**

ఈ అవకాశాన్ని మన వెలమ బంధువులందరూ వినియోగించుకొని మా సంకల్పాన్ని విజయవంతం చేస్తారని ఆశిస్తూ...!

ఈ వేదికలో పాల్గొనడానికి ఆసక్తిగల యువతీ యువకులు, తల్లిదండ్రులు
రిజిస్ట్రేషన్ తదితర వివరాల కొరకు ఈ క్రింది ప్రతినిధులను సంప్రదించవచ్చు.

### మ్యారేజ్ అసిస్టేన్స్ సెల్

శ్రీ టి. పోతన్‌రావు (ఛైర్మెన్)
ఫోన్ నం: 8790071441

శ్రీమతి పి. పద్మ (కో-ఆర్డినేటర్)
ఫోన్ నం: 9347532678

శ్రీ జె. సత్యనారాయణ రావు (వైస్ -ఛైర్మెన్)
ఫోన్ నం: 9391035655

శ్రీమతి కె. వీణ (కన్వీనర్)
ఫోన్ నం: 9440666433

శ్రీమతి పి. శాంతపు రావు (సభ్యులు)
ఫోన్ నం: 9440390220

శ్రీ బి. జగపతి రావు (సభ్యులు)
ఫోన్ నం: 9963728725

శ్రీమతి కె. రమాదేవి (సభ్యులు)
ఫోన్ నం: 9652053477

శ్రీమతి ఆర్. హరిప్రియ (సభ్యులు)
ఫోన్ నం: 9849151144

శ్రీమతి ఎం. ప్రేమలత (సభ్యులు)
ఫోన్ నం: 9491657945

శ్రీమతి డి. అరుణ (సభ్యులు)
ఫోన్ నం: 9966352543

శ్రీ వై. ప్రతాప్ రావు (సభ్యులు)
ఫోన్ నం: 9246378166

సదా సంఘ సేవలో ...

టి. భానుప్రసాద్ రావు, ఎమ్మెల్సీ
అధ్యక్షులు, ఐవా

పి. శ్రీకాంత్ రావు
ప్రధాన కార్యదర్శి, ఐవా

టి. బాపురావు
కోశాధికారి, ఐవా

జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండల
జెడ్‌పిటిసి సభ్యులుగా ఎన్నికైన
**శ్రీ కాసుగంటి రాజేందర్ రావు** గారికి
మా హృదయ పూర్వక శుభాభినందలు.
మీరు మున్ముందు ఇంకా ఎన్నో
ఉన్నతమైన పదవులను చేపట్టాలని
ఆశిస్తూ..



**శ్రీ కాసుగంటి రాజేందర్ రావు గారు**
జెడ్‌పిటిసి - పెగడపల్లి, జగిత్యాల జిల్లా

సదా మీ ఉన్నతిని కాంక్షించే...

# Telangana Spice kitchen

TSK

**KEEPING TRADITION ALIVE**

# 8/2/292/82/49/A, Park View Enclave, Jubilee Hills,
Hyderabad. Ph : 9069169999, 8374155509




**RNI NO. APTEL/2002/8960** **BOOK-POST** **PRINTED MATTER**

**If Undelivered Please Return to:**
**VELAMA VAIJAYANTHI**
**ALL INDIA VELAMA ASSOCIATION**
3-6-432, Himayath Nagar,
Hyderabad - 500 029.
Ph: 2763 7694